02-01Pg1exHMNWJQEF 1GNT_02-01Pg1exHMNWJQEF.qxd 01/Jan/26 11:54 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-1-2026 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 332 పేజీలు: 12 వెల: 6.50

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
కపిల్ చిట్స్
KAPIL GROUP
46 Years
Visit Us:
www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

## ఎపి 'సన్‌రైజ్ స్టేట్'

### పర్యాటకంగా ఆకర్షణీయం

**అరకులోయ కాఫీతోటలు, గిరిజన సంస్కృతికి ఎంతో ఆదరణ**

**ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు**



**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పర్యాటక ఆకర్షణీయ ప్రాంతమని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఇక్కడ సహజ సౌందర్యాలతో ఆకర్షణీయంగా, మనోహరంగా ఉంటాయని పేర్కొన్నారు. సూర్యోదయ రాష్ట్రంగా ఎపి ప్రకృతి అందాలను పంచుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2026 నూతన సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికారు. జనవరి 1వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రఖ్యాత అరకు లోయలో ఉదయించిన తొలి సూర్యోదయం వీడియోను ఆయన సామాజిక మాధ్యమం "ఎక్స్"(ట్వీటరు) వేదికగా పంచుకున్నారు. ఈ అద్భుతమైన దృశ్యాలతో పాటు, రాష్ట్రాన్ని సన్‌రైజ్ స్టేట్‌గా అభివర్ణిస్తూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పొగమంచు కప్పిన కొండల నడుమ నుంచి బంగారు వర్ణంలో ఉదయిస్తున్న సూర్యుడి దృశ్యాలు ఈ వీడియోలో కనువిందు చేశాయి. పోస్ట్ చేసిన కొద్ది సమయంలోనే ఈ వీడియోకు వేలాది వ్యూస్ రావడంతో పాటు, నెటిజన్ల నుంచి సానుకూల స్పందన వెల్లువెత్తింది. రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అద్భుత కానుకగా పలువురు కామెంట్లు చేశారు. తూర్పు కనుమలలో నెలకొని ఉన్న అరకు లోయ కాఫీ తోటలు, గిరిజన సంస్కృతి, ఉత్కంఠభరితమైన ప్రకృతి దృశ్యాలకు ప్రసిద్ధి. దేశంలోనే తొలి సూర్యోదయం పడే రాష్ట్రాల్లో ఒకటి కావడంతో పాటు, >>2

# ఆ ఐదు భూములకు విముక్తి

**22 ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూములు నిషేధిత జాబితానుంచి తొలగింపు**

**మరో 4 రకాల భూములపై త్వరలో నిర్ణయం**

**రెండు నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపైనా నిర్ణయానికి అవకాశం**

**ఫేక్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు చేస్తాం**

**మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్**



**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు రెవెన్యూ శాఖ కొత్త సంవత్సర కానుకనిచ్చింది. 22ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించింది. ఈమేరకు రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త సంవత్సరంలో తొలి ఫైలుపై సంతకం చేశారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులకు, భూయజమానులకు ఉపశమనం కల్గించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశంతో గురువారం ఐదు రకాల భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. మరో నాలుగు రకాల భూములపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశంలో చర్చించి వెనువెంటనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

మాజీ, ప్రస్తుత సైనికోద్యోగులకు మరియు స్వాతంత్ర్య సమర యోధులకు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 18.06.1954 కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రయివేట్ పట్టా భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అదే విధంగా కొంత భూమి కోసం ఆ సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచితే ఆ కొంత భూమిని సబ్ డివిజన్‌చేసి దాన్ని మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచి మిగిలిన భూమినంతా కూడా నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అయితే షరతులగల పట్టా భూములు, సర్వీసు ఇనామ్ భూములు, గతంలో నిషేధిత జాబితా నుండి తొలగించినప్పటికీ రీసర్వే సమయంలో మరలా 22ఎలో చేర్చిన చుక్కల భూములు, గతంలో 22ఎ జాబితా నుండి తొలగించని చుక్కల భూములపై వెనువెంటనే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాన్ని నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అయితే ఐదు రకాల భూములకు సంబంధించి దాదాపు ఎనిమిది రకాల పత్రాల్లో ఏ ఒక్క పత్రమున్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలని అన్నారు. భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ లేదా 10(1) రిజిస్టర్,అడంగల్స్, ఎస్ఎఫ్ఎ లాంటి పాత రెవెన్యూ రికార్డులు లేదా ఎసైన్మెంట్ రిజిస్టర్లు లేదా డీఆర్ రికార్డ్ ఆఫ్ హోల్డింగ్స్ లేదా రిజిస్ట్రేషన్ పత్రాలు లేదా 8ఎ రిజిస్టర్లు లేదా డికెటీ పట్టాల్లో ఏదైనా ఒకటిఉన్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలన్నారు. అధికంగాపత్రాలు కావాలంటూ భూయజమానులను తిప్పుకోవద్దని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఫ్రీ హోల్డ్ భూములపైనా ఇప్పటికే జీవోఎం చాలాసార్లు చర్చించిందని, రెండు నెలల్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**ఈ యేడాది భూ నామ సంవత్సరం**

గత ప్రభుత్వం, వైఎస్సార్సీ నేతలు పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని, వాటిన్నింటిపైనా గత ఏడాదిన్నర కాలం నుండి సమగ్రంగా విచారణ చేయిస్తాన్నామని చెప్పారు. ఈ >>2

## ప్రభుత్వ బడులకు ఇక మహర్దశ

**రాష్ట్రంలో 935 స్కూళ్లకు ప్రధాని పథకం అమలు**

**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూ ఇయర్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. కనీస వసతులు లేని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు 2020 జాతీయ విద్యా విధానం ద్వారా సకల సౌకర్యాలు కల్పించడంతో పాటుగా నాణ్యమైన విద్యను సైతం అందించేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని వర్చువల్‌గా జరిగిన సమావేశంలో ఎపి ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కి తెలియచేసింది.

ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద రాష్ట్రంలోని 935 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసినట్లు కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయా స్కూళ్ల భవనాలు మౌలిక వసతులు, డిజిటల్ సౌకర్యాలు, అత్యాధునిక ల్యాబ్స్‌తో పాటు సా మ్ర్ట్ తరగతి గదులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది.



## బాలబాలికలు అనారోగ్యానికి గురికావడంపై న్యాయస్థానం సీరియస్

**నెలకు ఎన్ని హెల్త్ క్యాంప్‌లు? ఎన్నిసార్లు వైద్యపరీక్షలు?**

**అన్ని వివరాలతో నివేదిక ఇవ్వండి: హెల్త్ సెక్రటరీ, కమిషనర్‌కు హైకోర్టు ఉత్తర్వులు**

# సంక్షేమ హాస్టళ్లలో బాలల మరణాలా?

**2016 నుంచి 45 మంది మరణించడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం**

**విజయవాడ, జనవరి1,ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పరిధిలోని వసతి గృహాల్లోని బాలబాలికలు అనారోగ్యానికి గురవటంపై దాఖలైన పిటీషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. 2016 నుంచి నేటి వరకు 45 మరణాలు సంభవించడం ఆందోళనకు గురిచేస్తోందని వ్యాఖ్యానించింది. నెలకు హెల్త్ క్యాంపులు ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు, వైద్యపరీక్షలు ఎన్నిసార్లు చేస్తున్నారో పూర్తి వివరాలు అందించాలని న్యాయస్థానం వైద్యారోగ్య శాఖను ఆదేశించింది. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లింపులో అనుసరిస్తున్న విధానమేమిటి, ఇప్పటి వరకు ఎందరికి పరిహారం చెల్లించారు వివరాలతో నివేది ఇవ్వాలని స్పష్టం చేసింది. నెలకు ఎన్నిసార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారో వివరాలతో పాటు హెల్త్ క్యాంపుల ఏర్పాటుకు సంబంధించిన కార్యాచరణను కోర్టు ముందుంచాలని వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌ను ఆదేశించింది. విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. గిరిజన సంక్షేమ హాస్టల్స్ లో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని, నిరంతర పర్యవేక్షణ కోసం ఎఎన్ఎం,హెల్త్ వాలంటీర్లను నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఉత్తరాంధ్ర కమిటీ ఆఫ్ గిరిజన సంక్షేమ సంఘం ప్రతినిధి పి.రంజిత్‌కుమార్ హైకోర్టులో పిల్ వేశారు.

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పరిధిలోని వసతి గృహాల్లోని బాలబాలికలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని, నిరంతర పర్యవేక్షణ కోసం ఎఎన్ఎం (ఆగ్జలరీ నర్స్ మిడ్‌వైఫ్స్), హెల్త్ వాలంటీర్లను నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఉత్తరాంధ్ర కమిటీ ఆఫ్ గిరిజన సంక్షేమ సంఘం ప్రతినిధి పి.రంజిత్‌కుమార్ హైకోర్టులో పిల్ వేశారు. మృతుల కుటుంబాలకు రూ.20లక్షల పరిహారం చెల్లించేలా ఆదేశించాలని కోరారు. పిటిషనర్ తరఫు న్యాయవాది శ్రీకాంత్ వాదనలు వినిపించారు. 2016 నుంచి ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో 45 మరణాలు చోటు చేసుకున్నాయన్నారు. అనారోగ్యానికి గురైన >>2

## అంతర్గత భద్రతపై పూర్తిస్థాయి నిఘా

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అంతర్గత భద్రతపై పోలీస్‌శాఖ పూర్తి స్థాయిలో నిఘాను పెట్టింది. రాష్ట్రంలో ఉగ్రవాద సంస్థలకు సహకరిస్తున్న వారెవరు? వారికి ఏ రకమైన సహకారం వీరందిస్తున్నారు? స్థానికంగా ఉన్న వీరికి ఆయా సంస్థలకు ఎలా సంబంధాలు ఏర్పడ్డాయి? వంటి అంశాలపై ఇతర రాష్ట్రాల నిఘా వర్గాలతో కలిసి ఇటీవల రాష్ట్రంలో సంయుక్త ఆపరేషన్లు నిర్వహించాయి. ఇటువంటి కేసులకు సంబంధించి విజయనగరం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి కుట్రలో భాగస్వామ్యమయ్యారనే ఆధారాలతో సిరాజ్ రహిమాన్, సయ్యద్ సమీర్ అనే ఇద్దరు పాకిస్తాన్‌కు చెందిన ఎహెచ్ఐఎం గ్రూప్‌తో సంబంధాలున్నట్లు గుర్తించిన తెలంగాణ, ఆంధ్రా పోలీసులు జాయింట్ ఆపరేషన్ ద్వారా వారిని అరెస్టు చేశారు. దీంతో ప్రశాంతంగా ఉండే విజయనగరం జిల్లా ఒక్కసారిగా కంగుతింది. అన్నమయ్య జిల్లాలో అల్ ఉమా ఉగ్రవాదులతో సంబంధాలుండటంతో పాటు 1998 కోయంబత్తూరు సీరియల్ బాంబ్ బ్లాస్ట్‌లో సంబంధాలుండి 1999లో నకిలీ డాక్యుమెంట్లతో స్థానికంగా ఉన్నవారిని >>2

## వాట్సప్ గవర్నెన్స్‌లోకి ద్రవిడ వర్సిటీ

**ఇక పరీక్షల ఫలితాలు 'మనమిత్ర' యాప్‌లో**

**కుప్పం, జనవరి 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ (మనమిత్ర)లో కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం భాగస్వామ్యమైంది. వర్సిటీలో ఇక నిర్వహించే అన్ని పరీక్షల ఫలితాలను విద్యార్థులకు వాట్సప్ ద్వారా అందుబాటులో తీసుకువచ్చారు. ఈ పోస్టర్‌ను ప్రభుత్వ విప్, కడప పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఉపకులపతి ఆచార్య ఎం.దొరసా ్వమి, రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్ కుమార్, అకడమిక్ డీన్ ఆచార్య కేశవమూర్తి, పరీక్షల నియంత్రణాధికారి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ సిఎం >>2

# గ్రామీణ ప్రగతి పరుగులు

**పల్లెపండుగ 2.0తో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలు**

**ఐదు జిల్లాల పరిధిలో అమరజీవి జలధారలు**

**వన్యప్రాణి సంరక్షణకు హనుమాన్: డి.సిఎం పవన్**



**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నామని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. ప్రతి అడుగులో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ.. గ్రామీణాంధ్రప్రదేశ్ ప్రగతిని ముందుకు తీసుకుని వెళ్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ లక్ష్యాలను అనుగుణంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను అభివృద్ధి పథంలో నిలపుతున్నామన్నారు. ఈ మేరకు డిసిఎం పవన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సమాచార పత్రాన్ని అనుసరించి పవన్ కల్యాణ్ 2025లో తన పరిధిలోని ప్రతి శాఖపై, వాటిలోని విభాగాలపై నిరంతర పర్యవేక్షణచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపటారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు ఉప ముఖ్యమంత్రి సృష్టించారు ఫిబ్రవరి 2025 నాటికి ఆ గ్రామ సభల లక్ష్యాలు పల్లెపండగ 1.0 ద్వారా పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 4,300 కిలోమీటర్ల రోడ్లు, 22,500 మినీ గోకులాల, 15 వేలకు పైగా నీటి తొట్టెలు, లక్షకు పైగా ఫారం పాండ్స్ నిర్మించారు.

**పట్టాలెక్కిన అడవి తల్లి బాట**

పోరాట యాత్రలో గిరిజన గ్రామాల్లో పర్యటించి వారి కష్టాలు తెలుసుకున్న పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. డోలీ మోతల రహిత గిరిజన గ్రామాలు లక్ష్యంగా అడవి తల్లిబాట కార్యక్రమాన్ని ఏప్రిల్ 2025లోపట్టాలెక్కించారు. పిఎం జన్మన్, ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 625 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ రూ.1,005 కోట్లతో 1,069 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అరకు నియోజకవర్గం, పెదపాడు గ్రామం ఈబృహత్తర కార్యక్రమానికి వేదికగా నిలిచింది. అడవి తల్లి బాటతో గిరిశిఖర గ్రామాలకు రోడ్లు వచ్చాయి..

**రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలతో పల్లెపండగ 2.0**

పల్లెపండగ 1.0 విజయం తాలూకు స్ఫూర్తితో అక్టోబర్ 26వ తేదీన పల్లెపండగ 2.0కి శ్రీకారం చుట్టారు. పల్లెపండగ 2.0కి రెట్టింపు నిధులతోరెట్టింపఅభివృద్ధి లక్ష్యంగా >>2



## మాజీ మంత్రి జోగి ఖాతాల్లోకి భారీగా నగదు మళ్లింపు!

**నకిలీ మద్యం కేసులో సిట్ నిర్ధారణ**

**తాజాగా మూడో ఛార్జిషీటు కోర్టుకు సమర్పించిన సిట్**

**ప్రధాన నిందితుడు అద్దేపల్లి నుంచి విడతలవారీగా జోగి ఖాతాలకు నిధులు**

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ కేసులో సిట్ మరో అనుబంధ చార్జిషీట్‌ను విజయవాడ న్యాయస్థానంలో దాఖలు చేసింది. ఈ చార్జిసీట్‌లో స్కామ్‌లో అత్యధిక భాగం నిధులు మాజీ మంత్రి జోగి రమేష్ దక్కినట్లు స్పష్టం చేసింది. నకిలీ మద్యం కేసులో మొత్తం 25 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో 23 మంది అరెస్టయ్యారు. తాజాగా వేసిన చార్జిషీట్‌తో కలిపితే మొత్తం 24 మందిపై అభియోగాలు మోపారు. ఈ ముఠాకు సీసాలు, మూతలు సరఫరా చేసిన మనోజ్‌ను అరెస్టు చేయకపోయినా అతని పాత్రపై అభియోగపత్రం వేశారు. జోగి రమేష్‌కు ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలలో నకిలీ మద్యం తయారీ కేసుల్లో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు నుంచి విడతల వారీగా రూ.1.18 కోట్లు ముట్టిందని సిట్ తేల్చింది. అందులో రూ.45.06 లక్షలను జోగి రమేష్ ఆదేశాల మేరకు ఆయన సోదరుడు జోగి రాముకు నేరుగా అందజేయగా, మరో రూ.72.90 లక్షలను స్వర్ణ డెవలపర్స్ (జోగి రమేష్ సొంత సంస్థ) బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు గుర్తించింది.

సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు స్వర్ణ డెవలపర్స్ ఖాతా నుంచి జోగి రమేష్ వ్యక్తిగత ఖాతాలోకి భారీ మొత్తాల్లో మళ్లింపులు జరిగినట్లు నిర్ధారించింది. స్వర్ణ డెవలపర్స్ ఖాతాలో డబ్బులు జమైన ప్రతి సందర్భంలోనూ అంతకు కొద్ది రోజుల ముందే ఏఎన్ఆర్ బార్ బ్యాంక్ ఖాతా నుంచి, అద్దేపల్లి జగన్‌మోహన రావు >>2

## రేషన్ షాపుల్లో గోధుమ పిండి పంపిణి

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా ఇవాల్టి నుండి రేషన్ కార్డుదారులకు గోధుమ పిండి పంపిణీ చేస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లోని కార్డుదారులకు కిలో రూ.20కు గోధుమ పిండిని అందిస్తున్నామని ఎపి పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ ఎండి ఢిల్లీ రావు తెలిపారు.

ఇప్పటి వరకు దాదాపు 1800 టన్నుల గోధుమలను కేంద్రం ప్రభుత్వం నుంచి మన రాష్ట్రం తీసుకోలేదన్నారు. దీనిపై కేంద్రంతో మాట్లాడి గోధుమలు తీసుకొని, వాటిని మిల్లుల ద్వారా కాకుండా పాత పద్దతిలో (తిరగలి ద్వారా)పిండి పట్టించి కార్డు దారులకు ఇస్తున్నామని చెప్పారు. దీని వల్ల గోధుమ పిండిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో గోధుమ పిండి పంపిణీ విజయవంతమైతే తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు.

## తొలిరోజే పెను విషాదం.. విషంతో పిల్లలను చంపి తండ్రి తనువు చాలించి..



మృతిచెందిన కుటుంబం (ఫైల్)

**భార్య అనారోగ్యంతో ముందే మృతి**

**కుటుంబంలోని నలుగురు ఒకేసారి మరణంతో విలపించిన తుడుములదిన్నె**

**నంద్యాల, జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండల పరిధిలోని తుడుములదిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన సురేంద్ర.. మహేశ్వరి అనే దంపతులకు ముగ్గురి సంతానం.. మహేశ్వరి గత ఆరునెలలక్రితం అనారోగ్యంతో బాధపడుతూ.. >>2

## వందేభారత్ స్లీపర్‌లు వచ్చేస్తున్నాయ్..

**18 లేదా 19న గౌహతి-కోల్‌కతా మధ్య తొలి రైలు**



**న్యూఢిల్లీ, జనవరి 1:** రైలు ప్రయాణికులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు త్వరలో పట్టాలెక్కుతున్నాయి. తొలి రైలు గువాహతి-కోల్‌కతా మధ్య అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురు >>2

## జర్మనీలో అగ్నిప్రమాదం 2లో

**భవనంపై నుంచి దూకి తెలంగాణ విద్యార్థి మృతి**

## భారీ అగ్నిప్రమాదం

**40 మందికిపైగా మృతి**

## రష్యాపై డ్రోన్ దాడి

**24 మంది మృతి, 50 మందికి పైగా గాయాలు** 9లో

02-01pg2exHMNWJQE 2_02-01pg2exHMNWJQE.qxd 01/Jan/26 11:58 PM Page 1





గురువారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో 'స్కిల్ ది నేషన్ ఛాలెంజ్'ను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# ఎపి 'సన్‌రైజ్ స్టేట్'

>> ఆర్థిక పునరుజ్జీవం, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను 'సన్‌రైజ్ స్టేట్'గా ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి పోస్ట్ ఈ బ్రాండింగ్‌ను మరోసారి బలోపేతం చేసింది. దేశవ్యాప్తంగా అయోధ్య, గువాహటి వంటి ప్రాంతాల నుంచి కూడా తొలి సూర్యోదయం వీడియోలు షేర్ అయిన నేపథ్యంలో, సిఎం పోస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక రాష్ట్ర ప్రజలందరికీ సిఎం చంద్రబాబు గురువారం మరో పర్యాయం "ఎక్స్" వేదికగానే 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వ పాలన మరిచిపోలేని విజయాలను అందించిందని అలానే ఎన్నో మైలురాళ్లను చేరుకుందని తెలిపారు. ఏ రంగంలో చూసినా 2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదని నాటి విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపని అభివర్ణించారు. ఎన్నో సంక్షోభాలను, సమస్యలను, సవాళ్లను అధిగమించి గొప్ప పురోగతి సాధించిన సంవత్సరంగా 2025 గుర్తుండిపోతుందని సిఎం చంద్రబాబు అన్నారు. ఇదే స్ఫూర్తితో ఇంగ్లీషు క్యాలెండర్ ప్రకారం ప్రారంభమయ్యే 2026 నూతన సంవత్సరం అందరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాది ప్రజలకు రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఎపి లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ యేడాది మరెన్నో అడుగులు పడాలని కోరుకుంటూ అందరికీ హ్యాపీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పారు.



న్యూఇయర్ సందర్భంగా గురువారం గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ దంపతులు

# లోక్‌భవన్‌లో న్యూ ఇయర్ వేడుకలు

## పాల్గొన్న గవర్నర్ దంపతులు

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్,సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సిఎస్) విజయానంద్ దంపతులు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ దంపతులు గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్‌భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు అధికారులు. అనాధికారులు, స్వచ్ఛంధ సంఘాల వారు నూతన సంవత్సరం సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్,సమీరా నజీర్ దంపతులను అభినందించారు.

# జోగి ఖాతాల్లోకి భారీగా నగదు మళ్లింపు!

>> వ్యక్తిగత ఖాతా నుంచి డబ్బులు విత్‌డ్రా అయ్యాయి. 2022 జూన్ 20, 28, సెప్టెంబరు 1, 2024 మార్చి 5వ తేదీల్లో ఏఎన్ఆర్ బార్ బ్యాంక్ ఖాతా నుంచి అద్దేపల్లి జనార్ధనరావు రూ.42.20 లక్షలు విత్‌డ్రా చేశారు. 2022 సెప్టెంబరు 5, 13, 15, 21, 2024 మే 28 తేదీల్లో స్వర్ణ డెవలపర్స్ ఖాతాలో రూ.46 లక్షలు జమయ్యాయి. 2022 ఫిబ్రవరి 9, జూన్ 20, జులై 21, 2023 మార్చి 14, 21 తేదీల్లో అద్దేపల్లి జగన్‌మోహన్‌రావు రూ.24 లక్షలు విత్‌డ్రా చేశారు. 2022 మార్చి 9, సెప్టెంబరు 21, 23 తేదీల్లో స్వర్ణ డెవలపర్స్ ఖాతాలో రూ.26.90 లక్షలు జమయ్యాయి. మాజీ సీఎం జగన్ హయాంలో జోగి రమేష్ నేతృత్వంలో, ఆయన అండదండలతో అద్దేపల్లి జనార్ధనరావు ఇబ్రహీంపట్నం పాత ఏఎన్ఆర్ బార్ ప్రాంగణంలో నకిలీ మద్యం తయారీ కేంద్రాన్ని నడిపించారని, హైదరాబాద్ నుంచి ఏపీలోకి సుంకం చెల్లించని మద్యం తీసుకొచ్చి ఇక్కడ బార్‌లలో విక్రయించేవారని గుర్తించింది. అందుకు ప్రతిఫలంగానే ఎప్పటికప్పుడు జోగి రమేష్‌కు సొమ్ములు ముట్టజెప్పేవారని వెల్లడించింది. ఆయా బ్యాంకు లావాదేవీల వివరాలు, మనీ ట్రయల్, కాల్ డేటా రికార్డులు, టవర్ లొకేషన్లు, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో సిట్ ఈ గుట్టు రట్టు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసులో సిట్ అధికారులు చార్జిషీట్‌ను దాఖలు చేశారు. జోగి రమేష్ (ఏ18), ఆయన సోదరుడు జోగి రాము (ఏ19) సహా మొత్తం 13 మందిపై అభియోగాలు మోపారు.

రూ.18.68 కోట్ల అనుమానాస్పద లావాదేవీలు వెలగపూడి ఎస్‌బీఐ బ్రాంచ్‌లో జోగి రమేష్ బ్యాంక్ ఖాతాలో 2019 ఆగస్టు 21 నుంచి 2025 అక్టోబరు వరకూ మొత్తం 33 లావాదేవీల ద్వారా రూ.18.68 కోట్లు జమయ్యాయి. ఇవన్నీ అనుమానాస్పద లావాదేవీలే. స్వర్ణ డెవలపర్స్ ఖాతాలోకి చెక్‌లు, ఆర్టీజీఎస్, నెఫ్ట్ ద్వారా 2021 నవంబరు నుంచి 2025 నవంబరు మధ్య రూ.5.61 కోట్లు జమయ్యాయి.

ఇవీ అసాధారణంగానే ఉన్నాయి. ఇండస్‌ఇండ్ బ్యాంకులోని రమేష్‌కు సంబంధించిన మరో ఖాతాలో రూ.3.81 కోట్లు జమయ్యాయి. స్వర్ణ డెవలపర్స్ ఖాతా నుంచి పోరంకిలోని కరూర్ వైశ్య బ్యాంక్ బ్రాంచ్‌లో జోగి రమేష్ పేరిట ఉన్న ఖాతాలోకి 2024 మే 1 నుంచి మే 9 మధ్య రూ.25 లక్షలు జమయ్యాయి. ఇదే ఖాతాలోకి మరో రూ.15 లక్షలు జోగి రమేష్ బాబాయ్ వెంకటేశ్వరరావు ఖాతా నుంచి జమయ్యాయి. ఎన్నికలకు ముందు ఈ డబ్బంతా వెళ్లింది. జోగి రమేష్ బాబాయ్ పేరిట పటమట బ్రాంచ్‌లో ఉన్న మరో బ్యాంక్ ఖాతాలోకి స్వర్ణ డెవలపర్స్ ఖాతానుంచి రూ.52.60 లక్షలు జమయ్యాయి. జోగి రమేష్, జోగి రాము జనార్ధనరావు, అద్దేపల్లి జగన్‌మోహన్‌రావుతో వాట్సప్ కాల్, ఇతర రహస్య మార్గాల ద్వారా మాట్లాడుకునేవారు. జనార్ధనరావు (ఏ1) 2023 నవంబరు 28 నుంచి 2025 నవంబరు 1 మధ్య జోగి రాముతో 18సార్లు కాంటాక్ట్‌లో ఉన్నట్లు కాల్ డేటా, టవర్ లొకేషన్ డేటా అనాలిసిస్‌లో తేలింది.

# ద్రవిడ వర్సిటీ

>> చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సేవలు దగ్గరచేయాలనే లక్ష్యంతో మనమిత్ర యాప్ అందుబాటులో తెచ్చారన్నారు. ఇందులో ద్రవిడ వర్సిటీ భాగస్వామ్యం కావడం మంచి పరిణామమన్నారు. ఉపకులపతి ఆచార్య ఎం. దొరసామి మాట్లాడుతూ విద్యార్థులు 9552300009నెంబరుకు వాట్సప్‌లో సందేశం పంపిన అనంతరం ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంపిక చేసుకున్నాక ద్రవిడ వర్సిటీ పరీక్ష ఫలితాలు అనే సేవలను ఎంపిక చేసుకుంటే తక్షణం ఫలితాలు పొందవచ్చన్నారు. రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ విధానంలో విద్యార్థులకు సులభంగా సమయాన్ని ఆదా చేయవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 37వ రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభం..

**విజయవాడ.జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్‌జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టి భాగస్వామ్యం అవసరమని.. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 37వ రహదారి భద్రతా మాసోత్సవాలు జరగనున్నాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 37వ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం కలెక్టరేట్‌లో రవాణా శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన ఇతివృత్తంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో ఈ మాసోత్సవాల సందర్భంగా వివిధ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ రకాల పోటీలు, ర్యాలీలు, సమావేశాలు వంటివి నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్లలో బాలల మరణాలా?

>> పిల్లలకు సహకారం అందించేందుకు ప్రతి వసతి గృహంలో ఎఎన్ఎం, హెల్త్ వాలంటీర్‌ను నియమించేలా ఆదేశించాలని కోరారు. ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జిపి) ఎస్.ప్రణతి వాదనలు వినిపించారు. 2025లో రెండు మరణాలు సంభవించాయన్నారు. 2016 నుంచి ఇప్పటి వరకు 45 మంది పిల్లలు మృతి చెందినట్లు పిటిషనర్ చెబుతున్నారని అందుకు కారణాలేమిటనే విషయాన్ని పరిశీలించాల్సి ఉందన్నారు. సమీప గ్రామాల్లోని ఎఎన్ఎంలు 15 రోజులకోసారి హాస్టళ్లకెళ్లి విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షిస్తుంటారన్నారు.వాదోపవాదాల క్రమంలో గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల వసతి గృహాల్లో ఉంటున్న బాలబాలికల అనారోగ్య కారణాలతో కన్నుమూయడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ఇలాంటి విషయాలను తేలిగ్గా తీసుకోవడానికి వీల్లేదని ఘాటుగా వ్యాఖ్యానించింది. 2016 నుంచి నేటి వరకు 45 మరణాలు సంభవించడం ఆందోళనకు గురిచేస్తోందని వ్యాఖ్యానించింది. జ్వరం, కడుపునొప్పి, బ్లడ్ ఇన్‌ఫెక్షన్, కాలేయ సంబంధిత వ్యాధులతో పిల్లలు మృతి చెందారంటే వైద్యం అదించడంలో అధికారులు దారుణంగా విఫలమైనట్లేనని వ్యాఖ్యానించింది. వసతి గృహాల్లో ఉంటున్న బాలబాలికలను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో బాలబాలికల మరణాలు, అందుకు కారణాలు, తదితర వివరాలతో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# అంతర్గత భద్రతపై పూర్తిస్థాయి నిఘా

>> అరెస్టు చేశారు. జెఇఎం కమాండర్ తెల్‌హ సోదరుడు మజూజ్ అజహర్‌తో కుట్రలు చేశాడనే కారణంతో నూర్ మహమ్మద్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఏడాది తీవ్రవాదులతో సంబంధాలున్న వ్యక్తులు అరెస్టు కావడం, మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్ నేపథ్యంలో పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. అటవీ ప్రాంతాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టిన నేపథ్యంలోనే మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో నవంబరు 18, 19 తేదీల్లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, టెక్ శంకర్ ఎన్‌కౌంటర్ కావడం, వివిధ కేడర్లలో పనిచేస్తున్న 50 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. వీటితో పాటు గతంలో లొంగిపోయిన సీనియర్ కేడర్‌ను మళ్లీ అటువైపు మళ్లకుండా న్యూట్రలైజ్ చేయడంపై ఆ శాఖ ఫోకస్ పెట్టింది.రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడటం, కులాలు, మతాల మధ్య ఉద్రిక్తతలను పెంచే వారిపట్ల పోలీస్ శాఖ నిఘా పెట్టింది. పేకాట క్లబ్‌లు, అసాంఘిక శక్తుల కదలికలపై సిసి కెమెరాలు, డ్రోన్ల ద్వారా వారి కదలికలను పసిగట్టే పనిలో నిమగ్నమైంది ఇందులో భాగంగా అనేక జిల్లాల్లోని మారుమూల గ్రామాల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై నిఘా పెట్టినట్లు పోలీసు అధికార యంత్రాంగం చెబుతుంది. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి, నార్కోటిక్స్, డ్రగ్స్ రాష్ట్రం గుండా రవాణా జరుగుతుండటంతో ఈగల్‌తో పాటు పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. ఈగల్ టీమ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగును నిర్మూలించామని చెబుతున్నప్పటికీ నేటికీ రైళ్లు, బస్సులు, ద్విచక్ర వాహనాల ద్వారా రవాణా సాగుతూనే ఉంది. యాంటీ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈ ఏడాది 1,727 కేసులు నమోదు చేసి, 9,478 మందిని అరెస్టు చేసింది. ఇందుకు సంబంధించి 1,525 వాహనాలను సీజ్ చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఇటీవల కాలంలో పైలెట్ ప్రాజెక్టుగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల గ్రామాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు 12 రాష్ట్రాలకు చెందిన 343 మందికి పైగా ఉన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఒకరిద్దరు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తులను ఫాలో అయిన సిబ్బందికి ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్ సరఫరాదారులతో లింకులు ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్రంలో మారుమూల గ్రామాలను వారు ఎందుకు ఎంచుకున్నారు? ఆయా గ్రామాల్లో ఏ వ్యాపారం జరుగుతుందనే అంశంపై నిఘా వర్గాలు ఆరా తీసే పనిలో నిమగమైనట్లు కీలక సమాచారం.

# ఆ ఐదు భూములకు విముక్తి

>> యేడాదిలో అప్పుడు భూ అక్రమాలకు పాల్పడిన వారందరు ఫలితం అనుభవిస్తారని అన్నారు. గత ఏడాది నకిలీ మద్య నామ సంవత్సరంగా సాగిందని, నకిలీ మద్యం కేసులో ఉన్న వ్యక్తులంతా జైలు కెళ్లారని, ఈ యేడాది భూ అక్రమార్కుల వంతు అని అన్నారు. అదే విధంగా రెవెన్యూ వ్యవస్థ పూర్తి స్థాయిలో ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, ఈ ఏడాది మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ ఉద్యోగుల పని విధానాన్ని మెరుగుపరిచేందుకు సర్ ప్రైజ్ విజిట్స్ చేస్తామని చెప్పారు. అయితే క్షేత్ర స్థాయి సిబ్బంది కొరత కొంత మేరకు ఉందని, వార్డు సచివాలయాలు, గ్రామ సచివాలయాల్లోని అదనపు ఉద్యోగులను రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు ఒక కమిటీ నియమించినట్లు చెప్పారు. శుక్రవారం నుండి తొమ్మిదో తేదీ వరకు 21 లక్షల 80 వేల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. తొమ్మిదో తేదీన ఏదోకచోట పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. రిజిస్ట్రేషన్ల శాఖలోనూ చాలా మార్పులు తెస్తున్నామని చెప్పారు. నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రద్దు చేసే అధికారం కలెక్టర్లకు ఇస్తున్నట్లు చెప్పారు. డబుల్ రిజిస్ట్రేషన్ను ఏమాత్రం ఉపేక్షించేది లేదన్నారు. అందుకే ఈ ఏడాది భూ నామా సంవత్సరంగా తాను బావిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ ఫిర్యాదులకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిష్కారం చూపిస్తామని, అయితే చాలా అంశాలు రెవెన్యూ పరిధిలో లేనివి వస్తున్నాయని చెప్పారు. ఏఐ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వివాదాలను జీరో స్థాయికి తీసుకొచ్చేలా పాలన చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# వందేభారత్ స్లీపర్‌లు వచ్చేస్తున్నాయ్..

>> వారం ప్రకటించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జెండా ఊపి ప్రారంభించనున్నట్లు తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైలు టెస్ట్ డ్రైవ్ పూర్తైంది. త్వరలో ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. తొలి రైలు గౌహతికోల్‌కతా మధ్య అందుబాటులోకి వస్తుంది. ఈ మార్గంలో వందే భారత్ స్లీపర్ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు. వందే భారత్ స్లీపర్‌ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మెరుగైన భద్రత, రాత్రిపూట సుదూర ప్రయాణాలకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు. జనవరి 18,19 తేదీల్లో ప్రారంభోత్సవం ఉండొచ్చని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

వందేభారత్ స్లీపర్ 182 భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 2019లో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ స్లీపర్ వర్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లు మరికొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఈ రైలుకు ట్రయల్ రన్స్ పూర్తయ్యాయి. రైలు వేగాన్ని పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాజస్థాన్ కోటానాగ్దా సెక్షన్ల మధ్య ట్రయల్స్ నిర్వహించారు.

ఈ ట్రయల్స్ విజయవంతమైనట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 182 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. ఈ హైస్పీడ్‌లో వాటర్ టెస్ట్‌కూడా నిర్వహించారు. వందే భారత్ స్లీపర్ రైలుకు చాలా ప్రత్యేకతలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులకు ఈ రైలులో సౌకర్యాలుంటాయి.

ఈ రైలు గంటకు 160 నుంచి 200 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు.ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి. వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు.

దాంతో ప్రయాణికులకు సరికొత్త ఫీలింగ్ ఉంటుంది. రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలతోపాటు టాయిలెట్‌లో ఎలాంటి బటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు.

ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది. ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకోవచ్చు. సేఫ్టీ కవచ్ సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. కొత్త వందే భారత్‌ఎక్స్‌ప్రెస్ స్లీపర్ రైళ్లలో కోచ్‌ల సంఖ్య దాదాపు 1620 మధ్య ఉంటుంది.

## వారం - వర్జ్యం

02-01-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి సా.6.55, పూర్వాషాఢ కార్తె
మృగశిర రా.8.05,
వర్జ్యం : రా.3.35-తె.5.00
దు.ఉ.8.51-ఉ.9.36,
2) మ.12.34-మ.1.19
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** భాగస్వామ్య పెట్టుబడులతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం చెప్పదగినది. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం.

**వృషభం:** మీ మాట దురుసుతనం వల్ల మిత్రులు సైతం శత్రువులుగా మారే ప్రమాదం ఉంది. జాగ్రత్త వహించండి.

**మిథునం:** దైవానుగ్రహం వలన మీ ఊహా వాస్తవికతకు దూరం అవుతుంది. బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు.

**కర్కాటకం :** ముఖ్యమైన పత్రాలకు జత చేయవలసిన వాటిని మర్చిపోయే అవకాశం ఉంది. జాగ్రతలు పాటించండి.

**సింహం:** హితులు, శ్రేయోభిలాషులు, పెద్దలను కలుసుకుని చర్చలు సాగిస్తారు. సాంకేతిక విద్యావకాశాలు లాభిస్తాయి.

**కన్య:** సంతాన విద్యా విషయంలో కొంత అశాంతికి లోను అవుతారు. ఉద్యోగ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**తుల :** ముఖ్యమైన విషయ వ్యవహారములను వాయిదా వేయడం మంచిది. ఎదుటి వారి విషయాలలో జోక్యం వద్దు.

**వృశ్చికం:** గృహ సంబంధమైన విషయాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన మీ వారిలో రానివ్వకుండా జాగ్రత్తలు వహించండి.

**ధనుస్సు:** ఉన్నతాధికారులతో మాట్లాడేటప్పుడు సహనాన్ని, ఓర్పు వహించడం చెప్పదగిన సూచన. వస్త్ర లాభం.

**మకరం:** సన్నిహిత వర్గం నుండి ఆర్థిక సహాయ సహకారాలు నామమాత్రంగా అందుకుంటారు. ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**మీనం :** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. పురాతన వస్తు సేకరణ చేస్తారు. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తండ్రి తనువు చాలించి..

>> ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.. దీంతో భర్త సురేంద్రకు ముగ్గురు పిల్లలను పోషించుకోలేక.. తలకు మించిన భారం కావడంతో.. వారిలాలన..పాలన చూసుకోవాల్సిన వయసులో.. గోరుముద్దలకు బదులుగా.. కాలకూట విషయాన్ని.. కూల్ డ్రింకులో కలిపి తాపించిప సంఘటన తుడుములదిన్నె గ్రామంలో కలకలం రేపింది.. గ్రామంలో అందరూ నూతన సంవత్సరం జరుపుకుంటున్న సంతోషంలో ఉన్న తరుణంలో.. ఈ విషాద ఘటన తెలుసుకుని చెల్లించి పోయారు. కూల్ డ్రింక్ లో విషయాన్ని.. తన పిల్లలైనా కావ్యశ్రీ,(7) జ్ఞానేశ్వరి (4) సూర్యగగన్ (1) ఇచ్చి తాను కూడా ఆ విషయాన్ని తాగి తనువు చాలించారు. నూతన సంవత్సరం రోజున ఒకే కుటుంబములో నలుగురు ఆత్మహత్య చేసుకోవడం.. జిల్లాలో పెద్ద చర్చనీయాంశము అయింది విషయం తెలిసిన వెంటనే ఉయ్యాలవాడ యస్ఐ రామిరెడ్డి సంఘటన స్థలమునక చేరుకుని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేశారు.

# జర్మనీలో అగ్నిప్రమాదం

## భవనంపై నుంచి దూకి తెలంగాణ విద్యార్థి మృతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** బంగారు భవిష్యత్తు కోసం ఖండాంతరాలు దాటి వెళ్లిన ఓ తెలుగు విద్యార్థి విధిఆడిన వింత నాటకానికి బలైపోయాడు.... జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల సంపత్‌రెడ్డి -కరుణ దంపతుల కుమారుడు హృతిక్‌రెడ్డి ఎమ్మెస్సీ ఉన్నత చదువుల నిమిత్తం జర్మనీకి వెళ్లారు. అక్కడ ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటూ చదువు కొనసాగిస్తున్నారు. బుధవారం రాత్రి హృతిక్‌రెడ్డి ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో భయాందోళనకు గురైన హృతిక్ రెడ్డి మంటల నుంచి తప్పించుకునే క్రమంలో ప్రాణాలు కాపాడుకోవడానికి భవనంపైనుంచి కిందికి దూకిన సమయంలో ఆయన తలకు తీవ్ర గాయాలుఅయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించేప్రయత్నం చేసినప్పటికీ మార్గమధ్యలోనే హృతిక్‌రెడ్డిపరిస్థితి విషమించి కన్నుమూశారు.

**మల్కాపూర్‌లో విషాద ఛాయలు:**

నూతన సంవత్సరారంభంలో కుమారుడి నుంచి శుభాకాంక్షలు వస్తాయని ఆశించిన తల్లిదండ్రులకు అతను ఇక లేడన్న వార్త పిడుగుపాటులా తగిలింది. హృతిక్‌రెడ్డి మరణవార్త మల్కాపూర్ గ్రామంలో విషాద ఛాయలు నింపింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు విదేశీ గడ్డపై ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. తమ కుమారుడి భౌతిక కాయాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం, విదేశీ వ్యవహారాల శాఖను కోరుతున్నారు.

ఈ అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై జర్మనీ పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు అందాల్సి ఉంది. ఇటీవల అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థినులు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఉన్నత చదువుల కోసం కాలిఫోర్నియా వెళ్లిన మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురవడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మేఘన గార్ల మీసేవ నిర్వాహకుడు నాగేశ్వరరావు కుమార్తె కాగా... భావన ముల్కనూరు ఉప సర్పంచ్ కోటేశ్వరరావు కుమార్తె. మెరుగైన భవిష్యత్తు కోసం విదేశాలకు వెళ్లిన తమ బిడ్డలు శవాలై వస్తున్నారన్న వార్తతో ఆ కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.

# గ్రామీణ ప్రగతి పరుగులు

>> రాజోలు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని ద్వారా రూ. 6,700 కోట్ల నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 53,382 అభివృద్ధి పనులను చేపట్టానున్నారు. అందులో 8,000 కి.మీ. రోడ్లు, మరో 25 వేల మినీ గోకులాలు, 58 కి.మీ. మేర మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నారు. పల్లెపండగ 2.0 కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి సాస్కీ(రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సాయం) పథకం నుంచి రూ. 2 వేల కోట్లు నిధులు సమకూరాయి. మిగిలిన మొత్తం నాబార్డుతో పాటు మరికొన్ని సంస్థల నుంచి సమీకరించనున్నారు.

**అమరజీవి జలధారలకు జీవం**

గత ప్రభుత్వం నిరక్ష్యం చేసిన జల జీవన్ మిషన్‌ను కేంద్ర ప్రభుత్వ సాయంతో జీవంపోశారు, ప్రధాని నరేంద్రమోడీ స్ఫూర్తి సిఎంన చంద్రబాబు సహకారంతో ఆ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాల్లో మెగా వాటర్ గ్రిడ్ పథకాలను ముందుకు తీసుకువెళ్తున్నారు. చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు రూ. 7,910 కోట్లతో పనులు చేపట్టారు. అందులో జులై నెలలో మార్కాపురం వేదికగా ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలోని 18 మండలాల పరిధిలో 578 గ్రామాలకు తాగునీరు అందించే రూ. 1,290 కోట్ల ప్రాజెక్టుకు పవన్ శంకుస్థాపన చేశారు. డిసెంబర్ నెలలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టుల పనులను పెరవలిలో ప్రారంభించారు. మొత్తం ఐదు జిల్లాల్లో ప్రారంభించిన ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. తద్వారా వచ్చే 30 యేళ్లలో కోటీ 21 లక్షల మంది దాహార్తి తీర్చాలని లక్ష్యంగాపెట్టుకున్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి పొట్టి శ్రీరాములు గారి పేరిట అమరజీవి జలధారగా నామకరణం చేశారు.

**ఏనుగుల బెడద నివారణకు ఎఐ సాంకేతికత**

చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అడవి ఏనుగుల బెడదను అరికట్టేందుకు కర్ణాటక నుంచి రాష్ట్రానికి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన పవన్ కల్యాణ్ మానవ వన్యప్రాణి సంరక్షణను అరికట్టే క్రమంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఓ వైపు కుంకీలకు క్యాంపులో మన రాష్ట్ర పరిస్థితులకి తగిన విధంగా శిక్షణ ఇప్పిస్తూ.. మరోవైపు ఏఐ సాంకేతికతతో కూడిన అధునాతన వ్యవస్థను అటవీశాఖకు పరిచయం చేశారు. అటు కుంకీలు కూడా ఈ ఏడాదిలో చేపట్టిన ఆపరేషన్లు విజయవంతం అయ్యాయి.

**వన్యప్రాణి సంరక్షణలో కీలక అడుగు హనుమాన్**

ఈ యేడాది ద్వితియార్ధంలో పలమనేరులోని కుంకీ ఏనుగుల క్యాంపుని సందర్శించిన సందర్భంలో మానవ, వన్యప్రాణి సంఘర్షణను నిలువరించడంతో పాటు గాయపడిన అటవీ జంతువుల సంరక్షణ, చికిత్స అందించడం, వాటి ప్రాణాలకు రక్షణ కల్పించడం లక్ష్యంగా ఆంగ్ల సంయుక్త అక్షరాలతో హనుమాన్ రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టును మార్చ్ 3వ తేదీ ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం రోజున పట్టాలు ఎక్కించనున్నారు.

సాంకేతికతను వినియో గించుకుంటూ రెస్క్యూ టీమ్స్, అటవీ ప్రాంత సమీప గ్రామాల్లో నివశించే జన సమూహాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లనున్నారు. స్పందన, పరిహారం, పునరావాసం అనే అంశాల ఆధారంగా హనుమాన్ ముందుకు వెళ్తుంది. అటవీ అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సంక్షేమ నిధికి రూ. 5 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. అటవీ సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. జూన్ నులలో రాజమహేంద్రవరంలోని దివాన్ చెరువు వద్ద ఫారెస్ట్ అకాడమీ నూతన కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బొమ్మూరులో సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభించి విద్యార్థులు, యువతకు నూతన ఆవిష్కరణలకు అవకాశం కల్పించారు.

# తెలంగాణ లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.జనవరి 1:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గవర్నర్‌కు ఆయన సిఎం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం,జ్ఞాపికను అందజేశారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ కాసేపు చర్చించినట్లు తెలుస్తోంది.

# తిరుమల సమాచారం

## తెలుగు రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందాలి

### - తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి



**తిరుమల,జనవరి 1(ప్రభాతవార్తప్రతినిధి):** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రెండు తెలుగురాష్ట్రాలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలన్నారు. నూతన సంవత్సరంలో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని తెలంగాణా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. గురువారం ఉదయం వివిఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలిసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని ,వైకుంఠద్వారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సరం క్యాలండర్లను బహుకరించారు. అలాగే తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు కూడా వైకుంఠద్వారంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఐసిసిసి కేంద్రాన్ని పరిశీలించి,భక్తుల కదలికలు, ఏఐ అమలు పరిశీలించారు.

## 15నుండి శ్రీవారికి సుప్రభాతసేవ పునరుద్ధరణ



**తిరుమల,జనవరి 1(ప్రభాతవార్తప్రతినిధి):** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున 2.30గంటలకు దేవదేవుని నిద్రనుండి మేల్కొల్పేందుకు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే సుప్రభాతసేవ తిరిగి ఈనెల 15వతేదీ గురువారం నుండి పునఃప్రారంభకానుంది.ధనుర్మాసం ఘడియలు 14వతేదీతో అర్ధరాత్రితో ముగియనున్నాయి. ఈ నేపధ్యంలో 15వతేదీ కనుమపర్వదినంనుండి ఏడుకొండలస్వామికి "కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యాప్రవర్తతే"అనే నామం వినిపించనుంది. ప్రతి ఏడాది డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభంతో వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ రద్దయి ఆ స్థానంలో గోదాదేవి తిరుప్పావై పాశురాలు పారాయణం జరుగుతుంది. జనవరి 14వ తేదీతో ధనుర్మాసం ముగిస్తే యధాప్రకారం ఏడాదంతా సుప్రభాతసేవతోనే స్వామివారిని మేల్కొలుపుతారు. ఈ సేవను గృహస్థభక్తులను అనుమతిస్తారు.

## శ్రీవారి ఆశీస్సులందుకున్నాం: న్యాయమూర్తులు



**తిరుమల,జనవరి 1(ప్రభాతవార్తప్రతినిధి):** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం మూడవరోజు వైకుంఠద్వారంలో పలువురు న్యాయమూర్తులు దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్‌చందూర్కర్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వెంకటజ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ గోపాలకృష్ణరావు, జస్టిస్ శరత్‌చంద్ర చందూర్కర్‌లు నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభాన ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 13.52కోట్ల లడ్డూలు విక్రయం

### - రికార్డు స్థాయిలో డిసెంబర్ 27న 5.13లక్షలు విక్రయాలు



**తిరుమల,జనవరి 1(ప్రభాతవార్తప్రతినిధి):** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూలను భక్తులు ఈ ఏడాది 13.52కోట్ల లడ్డూలు కొనుగోలుచేశారు. లడ్డూల నాణ్యత రుచి పెరగడంతో భక్తులు సంతృప్తికరంగా స్వామివారి ప్రసాదాలను కొనుగోలుచేయడానికి సుముఖత చూపారు. గత డిసెంబర్ 27వతేదీ రికార్డుస్థాయిలో 5.13లక్షలు లడ్డూలు టిటిడి భక్తులకు విక్రయించడం జరిగింది. గత ఏడాది 12.15కోట్ల లడ్డూలు విక్రయించగా 2025లో 13.52కోట్ల లడ్డూలు విక్రయించింది. 2024తో పోల్చితే 1.37కోట్ల లడ్డూలు అదనంగా విక్రయాలు జరిగాయి. గత దశాబ్దకాలంలో లడ్డూలు డిసెంబర్‌లోనే అధికంగా విక్రయించడం విశేషం. రెండు షిఫ్టుల్లో 24గంటలూ కార్మికులు శ్రమిస్తూ నాణ్యత,రుచికరంగా తయారుచేయడమే ఈ విక్రయాలు నిదర్శనం, లడ్డూల నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వెలిబుచ్చారు.

## నూతన సంవత్సరం సందడి

### - గోవిందనామస్మరణలతో మారుమోగిన తిరుమల



**తిరుమల,జనవరి 1(ప్రభాతవార్తప్రతినిధి):** పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలకడంతోబాటు ఇష్టదైవం దర్శనానికి వచ్చిన ఆశేషసంఖ్యలో భక్తులు ఆలయం ముందే సంబరాలు చేసుకున్నారు. అర్ధరాత్రి 12గంటలు దాటిన తరువాత సామాన్యభక్తులు ఆలయం ముందుకు చేరి అక్కడ గోవిందనామస్మరణలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం కొత్త సాంప్రదాయంగా కనిపించింది. ఎక్కడెక్కడి నుండో వచ్చిన భక్తులు నూతన సంవత్సరం ఆరంభ సమయానికి ఆలయం ముందుకు చేరుకున్నారు. అందరూ గోవిందా అంటూ ఉత్సాహంగా అఖిలాండం వద్ద కర్పూర హారతులు వెలిగించి, ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ లడ్డూలను, మిఠాయిలను పంచుకున్నారు. ఇష్టదైవం చెంత నూతన సంవత్సరం స్వాగతం ఆనందంగా ఉందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రూ.78లక్షలు విలువైన మందులు విరాళం



**తిరుమల,జనవరి 1(ప్రభాతవార్తప్రతినిధి):** దాతల నుండి టిటిడి వైద్యశాలల్లోఅవసరమైన ఔషధాలను విరాళంగా అందించారు. నూతన సంవత్సరాన గురువారం ఉదయం హైదరాబాదుకు చెందిన త్రిశూల్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ అధినేతలు వక్రధర్, శివరంజని 78లక్షలు రూపాయలు విలువైన ఔషధాలను బోర్డు సభ్యుడు సదాశివరావుతో కలసి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. స్విమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్ పాల్గొన్నారు.

## తిరుమలేశుని సన్నిధిలో ప్రముఖులు



**తిరుమల,జనవరి 1(ప్రభాతవార్తప్రతినిధి):** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,కాశ్మీర్ ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ మనోజ్‌సిన్హా తెలిపారు. 2026 నూతన ఆంగ్ల సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. నూతన సంవత్సర ఆరంభం వేళ గురువారం వేకువజామున అనుచరులతో కలసి ఆయన తిరుమలకు వచ్చారు. ఉదయం వివిఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. అలాగే తమిళనాడు మంత్రి ఆర్.గాంధీ, కృష్ణరాజు సతీమణి శ్యామలాదేవి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సర క్యాలండర్,డైరీలు అందజేశారు.

# తెలుగు భాష సంబరాలకు అంతా సిద్ధం




ప్రపంచ తెలుగు మహాసభల లోగో

**రేపటి నుంచి గుంటూరులో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు -52 దేశాలకు చెందిన ప్రతినిధులు, తెలుగు సంఘాల ప్రతినిధుల రాక - 4న విచ్చేయనున్న మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ - 5న హాజరుకానున్న సీఎం చంద్రబాబు**

**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్త ప్రతినిధి:**ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి మూడు నుంచి ఐదవ తేదీ వరకూ గుంటూరులో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్నట్టు పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్, మహాసభల సమన్వయకర్త రామచంద్రరాజు తెలిపారు. నగరంలోని స్థానిక భారతీయ విద్యా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తొలి రోజు ఉదయం తొమ్మిది గంటలకు అన్నమయ్య గళార్చనలతో మహాసభలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ సభకు స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పి.నరసింహా, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, జి.కిషన్‌రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు హాజరు అవుతారని తెలిపారు. మూడవ తేదీ సాయంత్రం ‘ఆంధ్ర శ్రీపూర్ణకుంభ పురస్కారాల సభ’కు ముఖ్య అతిథిగా ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, పలువురు న్యాయమూర్తులు, పార్లమెంటు సభ్యులు హాజరు కానున్నారు. నాల్గవ తేదీ ‘తెలుగు వెలుగుల సభ’కు మారిషస్ దేశ అధ్యక్షులు ధరమ్‌బీర్ గోకుల్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారని తెలిపారు. అదే రోజు సాయంకాలం తెలుగు వైభవ సభలో వివిధ రంగాలకు చెందిన కవులు, కళాకారులు, నృత్యకారులకు పురస్కారాలను ప్రదానోత్సవం చేయనున్నట్లు చెప్పారు. ఐదవ తేదీ ‘ఆంధ్ర మేవ జయతే’ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గోవా గవర్నర్ పి. అశోక్‌గజపతి రాజు హాజరు అవుతారని తెలిపారు. ఈ సభలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభల పోస్టల్ కవర్‌ను సిఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరిస్తారని చెప్పారు. ఐదవ తేదీ సాయంకాలం జరిగే ‘మన తెలుగు భాష, అమృత భాష సభ’లో మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పాల్గొననున్నారని చెప్పారు. తరువాత సమాపనోత్సవ సభ జరుగుతుందని, ఈ సభలో మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా కవితా గోష్టులు, సాహితీ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. గుంటూరు వేదికగా మూడు రోజుల భాషా సేవా సంబురం తెలుగువారి ఆత్మీయ పండుగకు గుంటూరు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జనవరి 3, 4, 5 తేదీల్లో మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 16వ నంబరు జాతీయ రహదారి పక్కనే ఉన్న సాయి బొమ్మిడాలనగర్‌లోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఇందుకు వేదికవుతోంది.

### అనురాగ సంగమం నామకరణం

ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమం నామకరణం చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ మహాసభల ముఖ్య సమన్వయకర్తగా పి. రామచంద్రరాజు వేదికల నిర్మాణం, రోడ్ల ఏర్పాటు వంటి తదితర పనులను పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ సభలు జరగనున్నాయి. అయితే ప్రధానంగా 10 ఎకరాల్లో పార్కింగ్, మరో 10 ఎకరాల్లో వేదికలు ఏర్పాటవుతున్నాయి. దాదాపు 5,000 మంది కూర్చునేలా నందమూరి తారకరామారావు ప్రధాన వేదికను నిర్మిస్తున్నారు. కవి సమ్మేళనాలకు జాషువా, కరుణశ్రీ వేదిక, అవధానాల ప్రదర్శనల కోసం కొప్పరపు కవుల వేదిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తూము నరసింహదాసు వేదిక, పాడనా తెలుగు పాట కోసం ఘంటసాల, ఎస్.పి.బాలు వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. వీవీఐపీల కోసం ప్రత్యేకంగా సభావేదికల వద్ద మూడు క్యాప్సూల్ హోమ్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఇంటిని తలపించేలా షవర్లు, బెడ్‌రూమ్, బాల్కనీ వంటి వసతులన్నీ ఉన్నాయి. అతిథుల కోసం గుంటూరు పరిసరాల్లో 3,000 గదులను నిర్వాహకులు ఇప్పటికే సిద్ధం చేశారు. మొత్తం మూడు రోజుల పాటు దాదాపు 25,000 మంది యువతీ యువకులతో తెలుగు భాషపై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## వడ్డీకాసులవానికి రికార్డుస్థాయిలో హుండీ ఆదాయం

### - రూ.1,300కోట్లు పైమాటే

**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత సంపన్నవంతమైన దేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం కూడా రికార్డు సృష్టిస్తోంది. ప్రతినెలా 110-120 కోట్ల రూపాయలు మధ్య హుండీ ఆదాయంతో 2025జనవరి నెలనుండి 2025 డిసెంబర్‌నెల వరకు వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి అత్యధిక సంపన్నవంతమైన దేవుడుగా విరాజిల్లుతున్నాడు. శ్రీవారి భక్తులు తమ కానుకలుగా హుండీకి సమర్పించిన ఆదాయమే 1,300కోట్ల రూపాయలు పైమాటగానే నమోదైంది. సగటున ఒక్కోనెలలో హుండీ ఆదాయం 125 కోట్లురూపాయలు కూడా నమోదైంది. ఒక్కోరోజు ఐదుకోట్ల రూపాయలు కూడా హుండీకి ఆదాయం వచ్చింది. ఈ ఏడాది డిసెంబర్‌లో 125కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. 2021వ సంవత్సరంనుండి ప్రతినెలా వందకోట్ల రూపాయలుపైగానే కానుకల రూపంలో హుండీకి చేరుతుండటం ప్రత్యేకత. సామాన్యుడి నుండి సంపన్నులు వరకు దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవం కలియుగవైకుంఠవాసుడు ఆ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా ప్రతిరోజూ 70వేలమంది వరకు దర్శించుకొంటున్నారు. ప్రతి నెలలో సరాసరి 22లక్షలమంది వరకు భక్తులు దర్శనాలు చేసుకుంటున్నట్లు గణాంకాలు తెలుస్తున్నాయి. భక్తుల సంఖ్యకు రెట్టింపుగా,స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. డిసెంబర్ నెలకు సంబంధించి 21.07లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా హుండీ కానుకలు 125.06కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. ఇక వెంకన్న లడ్డూ ప్రసాదాలు కూడా నెలవారీగా కోటివరకు లడ్డూలు విక్రయించగా ఏడాదిలో 13.52కోట్లు లడ్డూలు విక్రయించారు. భక్తుల కానుకల ద్వారానే హుండీకి గణనీయమైన ఆదాయం చేకూరడం విశేషం.

## మూడవరోజు ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం



**తిరుమల,జనవరి 1ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనంలో భాగంగా మూడవరోజు గురూవారం ,జనవరి 1న భక్తుల సంఖ్య కొనసాగుతోంది. ఎంతో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ముందుగానే ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేసింది. ఈ టోకెన్లు పొందిన తెలుగురాష్ట్రాల భక్తులేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ,ఒడిశ్శాకు చెందిన భక్తులు తిరుమలకు చేరుకుని మహాలఘులో ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. వైకుంఠద్వారంలో తొలిరోజు ఏకాదశిన 30న మంగళవారం 67,053 ముంది భక్తులు, రెండవరోజు ద్వాదశిన 70,256మంది. మూడవరోజు గురువారం సాయంత్రం వరకు 37వేలమంది భక్తులకు మహాలఘులో వెంకన్నను దర్శించుకునేలా చూశారు.

## అర్ధరాత్రి నుండి సాధారణ సర్వదర్శనం

**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకు ప్రశాంతంగా దర్శనం కల్పించేలా టిటిడి అధికారులు తొలిమూడురోజులు సఫలీకృతులయ్యారు. కాగా ఎటువంటి టోకెన్, టిక్కెట్ లేకపోయినా శుక్రవారం ఉదయంనుండి సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనం చేయించేలా ముందుగానే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ,విజిలెన్స్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. వైకుంఠమ్ 2లోనికి ఆక్టోపస్ భవనం వద్ద క్యూలైన్లనుండి భక్తులను అనుమతించేలా పూర్తిగా క్యూలైన్లు మార్చారు. భక్తులు ఈ వారంరోజులు ఔటర్‌రింగురోడ్డుకు చేరుకుంటే ఆయా ప్రాంతాలకు ఉచితంగా భక్తులను చేరవేస్తారు.భక్తులను ఎక్కడ నుండి అనుమతించాలి అనే విషయంపై క్యూలైన్లను గురువారం తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, ఆర్టీసి అధికారులు తనిఖీ చేశారు.

### 25న మినీబ్రహ్మోత్సవం - ఒకేరోజు ఏడువాహనాలపై మలయప్ప దర్శనం

**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రంలో ఈనెల 25వ తేదీ ఆదివారం రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. మాఘమాసంలో సప్తమితిధి అత్యంత విశిష్టమైనది. ఆ రోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉదయం సూర్యప్రభవాహనం నుండి రాత్రి చంద్రప్రభవాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. దీనికి మినీబ్రహ్మోత్సవం అని కూడా పేరు. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులతో కలసి పలు వాహనాలపై విహరిస్తారు. 25వతేదీ ఆదివారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేషవాహనం, చిన్నశేషవాహనం, గరుడవాహనం, చక్రస్నానం, సర్వభూపాలవాహనం , అశ్వవాహనం, చంద్రప్రభ వాహనంతో ముగుస్తాయి. ఈ వేడుకలకు తిరుమలను సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు మొదలుకానున్నాయి. రథసప్తమి వేడుకలను అంగరంగవైభవంగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది.

## గురువుతో దెబ్బలు కొట్టించుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి



గురువుతో దెబ్బలు కొట్టించుకుంటున్న రఘువీరారెడ్డి

**అనంతపురం, జనవరి 1, (ప్రభాతవార్త బ్యూరో)** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామం సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి స్వగ్రామం. నూతన సంవత్సర వేడుకలు వేడుకల్లో భాగంగా తమకు పదవ తరగతిలో పాఠాలు చెప్పిన గురువు హనుమంత రాయప్పకు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, ఇతర మిత్రబృందం కాళ్లు కడిగి నమస్కారం చేసుకున్నారు. ఘనంగా గురువు హనుమంతరాయప్ప దంపతులను సత్కరించారు. తాము చదువుకున్న సమయంలో టీచర్ దెబ్బలను గుర్తు చేసుకుంటూ గురువు హనుమంతరాయప్పతో బెత్తంతో మాజీమంత్రి రఘువీరారెడ్డి, ఇతర మిత్రులు కొట్టించుకున్న సంఘటన ఆసక్తికరంగా మారింది. నూతన సంవత్సరం సందర్భంగా జరిగిన సంఘటనను గ్రామస్తులు ఆనందంతో ఆస్వాదించారు.

BAJAJ FINANCE

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు మరియు షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/-ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్‌ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత(లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీపై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-02-26) అనకపల్లి - భార్గవి ప్లాజా; PCZ7GOL14156163, 14172399, 14176173, 14171625, 14174683, 14181167, 14207847, 14205206. అనంతపుర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PNB9GOL14201361, 14196051. అనంతపుర్ - సుభాష్ రోడ్; PJU7SGL14205918, 14227733, 14218689, 14227906, 14230496, 14249245, 14246320. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PGH2SGL14945301, 14937082. భీమవరం - ప్రకాష్ చౌక్; P556GOL15001376, 14992277. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PEL5GOL15043416. చిలకలూరిపేట్ - ఎన్ఆర్‌టీ సెంటర్; PEJ6SGL15072223, 15067820. చిరాల - సంత బజార్; PBX6GOL15064217, 15070679, 15068383, 15070461, 15071506, 15069428. చిత్తూర్ - డి ఐ రోడ్; PJ34GOL15073198, 15065435, 15064251. (11-02-26) గుడివాడ - బిఎఎల్; PCW9SGL15152474, 15147029. గూడూర్; PI52SGL15157844. గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; P79FGOL15146767, 15147320, 15142038, 15158197, 15142032, 15154044, 15155685. గుంటూర్ - కొత్తపేట; PB91SGL15142491. గుంటూర్ - వినుకొండ; P5E4GOL15142940. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PCT2GOL15169556, 15175299, 15177518, 15167951. జంగారెడ్డిగూడెమ్ - ఏలూరు మైన్ రోడ్; PC25GOL15251137, 15248648, 15244396. కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్; PCP6GOL15274353, 15270738, 15279928, 15265105, 15265981. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PEJ1SGL15266700, 15271909. (12-02-26): కాసీబుగ్గ - కేటీ రోడ్; P78KGOL15268495. కర్నూల్ - గాంధీ నగర్; PAE8PFI15329158, 15331855. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P03WGOL15330494, 15330426, 15325389, 15324116, 15328590. నందిగామ - మైన్ రోడ్; P32GGOL15372601, 15372620, 15375536, 15370221. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PGP2GOL15377405, 15376573, 15379231, 15378922. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; P33JGOL15382016, 15383033, 15372808, 15371396, 15375312. నర్సీపట్నం - మైన్ రోడ్; PXB6GOL15377711, 15383172. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P78KGOL15404091, 15403375, 15408974. నెల్లూర్ - నవాబ్‌పేట్; PBY6SGL15418055, 15410492. (13-02-26) నెల్లూర్ - వేదయపాలెం; P20IGOL15402708, 15403656. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P78KGOL15412274. పీలేరు - కడప రోడ్; PGC8SGL15428188, 15430049. పొన్నూర్ - బస్ స్టాండ్; P86QSGL15439323, 15426631, 15429333, 15438664. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PTB9PFI15430531, 15436553, 15429514, 15437668, 15439989. రాజమండ్రి - దేవీ చౌక్; PB91SGL15429247. రాయచోటి - బంగ్లో రోడ్; PC25GOL15464358, 15458728, 15456666, 15458420, 15452905, 15460761, 15453773. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; P76QGOL15507108, 15499829, 15500980, 15506159. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PCW1SGL15497329, 15505957, 15509418. (16-02-26) శృంగవరపు - కోట; PNT7GOL15510885, 15499254, 15498531. సూళ్లూర్‌పేట - పొందు రంగ స్ట్రీట్; PMB4SGL15503676, 15499244, 15499133. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P79QGOL15528444. తణుకు - వెలుపురు రోడ్; PCY1GOL15524197. తెనాలి - గాంధీ చౌక్; PG91GOL15529241. తిరుపతి - బైరాగి పట్టెడ; PEI4SGL15523745, 15530358. తిరుపతి - బీజీఎల్; PAT9PFI15526039, 15518152, 15520084, 15529369, 15523437. తిరుపతి - కొర్లగుంట; PLJ3SGL15531024. (17-02-26) తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNX4GOL15524353, 15528181. తుని - సినిమా రోడ్; PGJ2GOL15526726, 15528505, 15523972, 15525690. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PG61GOL15553363, 15559128, 15548874. విజయవాడ - భవానిపురం; PBW4SGL15558425, 15560271, 15547063, 15549049. విజయవాడ - చిట్టీ నగర్; P66QGOL15548024, 15555127. విజయవాడ - ఏలూరు రోడ్; PF45GOL15560809, 15554689. విజయవాడ - గురునానక్ కాలోనీ; P19XSGL15554328, 15554562. విజయవాడ - ఇబ్రాహింపట్నం; P21DSGL15548199, 15554454, 15551793. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PU41SGL15556850, 15552664, 15556592, 15561525. (18-02-26) విజయవాడ - రామవరపాడు; PES9PRN15556485, 15548278. విజయవాడ - సత్యనారాయణపురం; PNW9GOL15553609, 15548490, 15547973, 15552725, 15554598, 15564218. వైజాగ్ - బీజీఎల్; PEQ3GOL15557655, 15559618, 15555760. వైజాగ్ - ద్వారకానగర్; P5S4GOL15547498, 15550268, 15552526, 15556114, 15554004. వైజాగ్ - గోపాలపట్నం; PSB5GOL15560747, 15554663, 15552135, 15550454, 15562285, 15553927, 15549233, 15552044, 15556483, 15556090, 15551022. వైజాగ్ - హెచ్‌బీ కాలోనీ; PJV3GOL15546340. వైజాగ్ - కంచర పాలెం; P5V2GOL15562436, 15558154, 15549213, 15547828. వైజాగ్ - కూర్మన్నపాలెం; P03WGOL15564321, 15562771, 15556643. వైజాగ్ - ఎంవీపీ కాలోనీ; PCR4SGL15560999. (19-02-26) వైజాగ్ - ఎన్ఏడీ జంక్షన్; PCY1GOL15557501, 15557328, 15551513, 15556576. వైజాగ్ - కొత్త గాజువాక; P10IGOL15555950, 15562331, 15553343. వైజాగ్ - పాత గాజువాక; PNB4GOL15559586, 15557674. వైజాగ్ - పెద్దవాల్తైర్; P30GGOL15547347, 15559492, 15549952, 15554927, 15549564. వైజాగ్ - పెందుర్తి; PCS3GOL15555128, 15549607, 15563298, 15550480. వైజాగ్ - రవీంద్ర నగర్; PCS3GOL15558653, 15551787, 15552715, 15559940, 15555283, 15554817, 15554873, 15563518, 15552550, 15558003. విజియనగరం - ఫోర్ట్ ఏ జీ రోడ్; PCS9GOL15561729, 15554621, 15558527, 15547256. విజియనగరం - ఎంజీ రోడ్; PSB5GOL15555091, 15553910.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ఐశ్వర్యానికి ఆభరణం మంచితనం, విద్యకు అలంకారం నీతి, ధనానికి అలంకారం దానం, అన్ని గుణాలకీ అలంకారం మంచి శీలం.

-అబ్రహం లింకన్

# ఆర్భాటాలే.. ఆచరణేది?


మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, ఆవశ్యత గురించి పాలకపెద్దలు పదేపదేచెప్తుంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత,ఆనందం మరెందులోనూ లభించదనేది తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడంతో విద్యారూపం అందించే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల కాలగర్భంలో కలిసిపోయాయి. కలిసిపోతున్నాయి. దాదాపు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి అంత ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతి, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ, పోర్చుగీసు, ఇంగ్లీషుతోసహా అనేక భాషల ప్రభావం తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు చేతల్లో ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమ, వాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇదంతా తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశగా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే. అందులో మరో వాదనకు తావులేదు. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలుగక తప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు చేస్తున్నది కాదు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారిందనే విషయం వాస్తవం కావొచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులు పెట్టొదని చెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానం పెంచుకోవడం తప్పుకాదు. అన్యభాషలను ద్వేషించమనిఅనడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లో మమ్మీ, డాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన దాదాపు అదృశ్యమైపోతుందనే చెప్పొచ్చు. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలు దాదాపు మూతపడ్డాయని చెప్పొచ్చు. ఇంగ్లీషులో చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత హిందీతో పోటీపడిన తెలుగు దేశంలోనే ప్రత్యేక స్థానమని చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలేలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి.ఐరోపాలో గ్రీక్, లాటిన్, భారత్‌లోసంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగేఉంది. కానీ ఎన్నోదేశాలు మాతృభాషలోనే విద్యాబోధన చేసుకుంటున్నాయి. ఆ తర్వాత అవసరాన్ని బట్టి ఆంగ్లభాషలోకి భావాలను అనువదించుకుంటూ తల్లిభాషనుకాపాడుకుంటున్నాయి.జపాన్, సింగపూర్, కాంబోడియా, వియత్నాం,థాయిలాండ్ మలేషియా, తదితర దేశాల్లో విద్యాబోధన పాఠశాలస్థాయిలో మాతృభాషలోనే జరుగుతున్నది. టాంజేనియా,జింబాబ్వే, తదితర ఆఫ్రికా దేశాలు పాఠశాల విద్యను మాతృభాషలోనే అందిస్తున్నాయి. ఇకరష్యా, ఫ్రాన్స్, చైనా, తదితర దేశాధ్యక్షులు,నేతలు ఆంగ్లభాషలో సరైనపరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తమ భావాలను స్పష్టంగా తెలుగులో చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటం నామోషీగా భావించే రోజులు దాపురించాయి. అధికారికంగా వెలువడే ఉత్తర ప్రత్యుత్తరాలు తొంభైశాతం వరకు ఆంగ్లంలోనే ఉంటున్నాయి. అలాని తెలుగుకు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ఎన్నోచట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు.కానీ దశాబ్దాలు దాటిపోయినా అవినేటికీ అమలుకు నోచుకోవడం లేదు.అధికార భాషా సంఘాలను ఏర్పాటు చేశారు. ఏదో నామమాత్రపు అధికారాలే తప్ప అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలు నేటి వరకు ఇవ్వలేదు. గతంలో పనిచేసిన అధికార సంఘం అధ్యక్షులు జిల్లాల్లో పర్యటించి ఏమేరకు తెలుగును అమలు చేస్తున్నారు? చేయకపోతే ఎందుకుచేయలేదంటూ సమీక్షలు, సమావేశాలుపెట్టి సంబంధిత అధికారులను ప్రశ్నించడమేకాదు లిఖితపూర్వకంగా నోటీసులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇప్పుడు ఇంగ్లీషుకు అగ్రపీఠం వేస్తున్నారు. ప్రాథమిక తరగతి నుంచేప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషును ప్రవేశపెడుతున్నారు. జీవిత సారాంశాన్ని వడబోసి రచించిన సుమతీ, వేమన,దాశరథి లాంటి శతకాలు కనుమరగైపోతున్నాయి. క్రమేణ తెలుగుకు ఆదరణ తగ్గిపోతుందని తెలుగుభాషాభిమానులు పడే ఆవేదనను అర్థం చేసుకునేవారే లేకుండాపోయారు. ఇదంతా ఒక ఎత్తైతే ఉభయ రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యం వల్ల సామాన్యులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. గతంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. చార్జ్‌షీట్‌ను పకడ్బందీగా తయారు చేసి దాఖలు చేయకపోవడం వల్ల కేసులు వీగిపోతున్నాయనే విషయం బయటపడింది. ఒక్క పోలీసు శాఖలోనే కాదు మిగిలిన ప్రభుత్వ విభాగాల్లో కూడా ఇంగ్లీషులోనే ఉత్తరప్రత్యుత్తరాలు జరపడం వల్ల సామాన్యులకు అర్థం చేసుకోవడం కష్టమైపోతున్నది. తెలుగుకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు ద్రోహం జరగడం ఏమాత్రం సమంజసం కాదు.

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.



సెనెకా

అణుకువ లేకపోతే అందం కూడా వికారంగా, అసహ్యంగా కనిపిస్తుంది.



వి.జాన్సన్

## ప్రజావాక్కు



### తవ్వకాలను ఆపివేయాలి

భారతదేశ పర్యావరణ సమతుల్యతలో ఆరావళి పర్వత శ్రేణుల పాత్ర అత్యంతకీలకం. ఈనేపథ్యంలో గౌరవనీయ అత్యున్నత న్యాయస్థానం ఇటీవల తీసుకున్న నిర్ణయం పర్యావరణ పరిరక్షణ దిశగా ఒకఆశాజనక ముందడుగుగా నిలిచింది. నవంబర్ ఇరవైనాటి పాత ఉత్తర్వులను నిలిపివేసి, ఈఅంశాన్ని స్వయంగా పునఃసమీక్షించాలని న్యాయస్థానం నిర్ణయించడం ఉత్తర భారత పర్యావరణ భద్రతకు ఎంతో అవసరమైన చర్య. ఆరావళి పర్వతాల నిర్వచనం, ఎత్తు ఆధారిత వర్గీకరణ, పర్యావరణ కొనసాగింపు వంటి అంశాలను శాస్త్రీయంగా పరిశీలించేందుకు ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయం. న్యాయస్థానం పునరాలోచనచేపట్టిన తరుణంలో, ఆరావళి ప్రాంతానికి సంబంధించిన ప్రకటనలు, సర్వేలు, గనుల తవ్వకాలను తుది తీర్పు వచ్చేవరకు నిలిపివేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సిఎన్జి స్టేషన్ల సంఖ్యను పెంచాలి

నేటి ఆధునిక కాలంలో సిఎన్జి (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) వాహ నాల సంఖ్య క్రమంగా పెరుగుతుంది. వివిధ కార్ల కంపెనీలు సిఎన్జివాహనాలను మార్కెట్లోకి విడుదల చేస్తున్నాయి. దీంతోపాటు అనేకమంది సిఎన్జి కార్ల కొనుగోలు మీద మక్కువ చూపిస్తున్నారు. పెట్రోల్ డీజిల్‌తో పోలిస్తే ధర తక్కువగా వుంది. మైలేజీ రావడం జరుగుతుంది. కార్ల సంఖ్యకు అనుగుణంగా సిఎన్జి స్టేషన్లసంఖ్య తక్కువగా ఉండడంతో కార్లవాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ఆయా పెట్రోల్‌కంపెనీ యాజమాన్యాలు స్పందించి కార్ల వాహన దారుల అవసరార్థం సిఎన్జి స్టేషన్ల సంఖ్య పెంచాలి.

- కె. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### రైతు సమస్యలను పట్టించుకోండి

వ్యవసాయరంగం భారత ఆర్థికవ్యవస్థకు ఆధారస్తంభంగా నిలుస్తోంది. ప్రధానంగా, 2013భూసేకరణ చట్టంప్రకారం, భూమి ని కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పటికీ పూర్తిస్థాయిలోఅందడం లేదు. అలాగే, నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని పునఃసమీక్షించి, రైతు ఉత్పత్తులకు అనుకూల మైనవిధంగా మార్చాలి. రైతుకు వాస్తవ లాభం చేకూరేలా చేయాలి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

### న్యాయం,అన్యాయం అంతా అన్వయంలోనే

ఢిల్లీ హైకోర్టు తనతీర్పులో ఒకచట్టంలోని సెక్షన్‌ని అన్వయించే విధానంవల్ల సహజ న్యాయాన్ని సందిగ్ధతలోకినెట్టింది. అయితే సుప్రీం కోర్టు దాన్ని సరిదిద్ది న్యాయ వ్యవస్థ పట్ల నమ్మకాన్ని నిలబెట్టింది. 2017లో ఉత్తరప్రదేశ్, ఉన్నావ్‌లో ఒక మైనర్ బాలికపై అప్పటి శాసన సభ్యుడు, సెంగార్ అత్యాచారం చేశాడు. అంతేగాక ఆ బాలిక తండ్రిని హత్య చేయించాడు. కుటుంబ సభ్యులపైదాడి, బెదిరింపులు కొనసాగాయి. అయినా ఆ బాలిక తట్టుకుని, ధైర్యంగా నిలబడి న్యాయ పోరాటం చేస్తూ వస్తోంది. సుప్రీం కోర్టు ఆ రాష్ట్రంలో అయితే ముద్దాయి ప్రభావితం చేస్తాడన్న ఉద్దేశ్యంతో కేసుని ఢిల్లీ పరిధిలోకి మార్చింది. బాలికపై అత్యాచారం, ఆమె తండ్రి హత్య. ఈ రెండు కేసుల్లో నేర నిరూపణ జరిగి ట్రయిల్ కోర్టు తీర్పు మేరకు జైలుశిక్షలో ఉన్నాడు. ముద్దాయి హై కోర్టు కి అప్పీల్ చేయగా ఆ కోర్టు యావజ్జీవ శిక్ష ను తగ్గిస్తూ, బెయిల్ మంజూరు చేసింది. అలా చెయ్యడానికి చెప్పిన ప్రాతిపదిక ఏమంటే క్రింది కోర్టు విధించిన సెక్షన్ ప్రకారం ఆయన పబ్లిక్ సర్వెంట్ అయి ఉండాలని. కానీ చట్టంలో ఎమ్మెల్యే ఆ కేటగిరి కిందికి వస్తున్నట్లు స్పష్టంగా లేదని. అక్కడ హీనమైన నేరం జరిగింది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### బంగ్లా పరిణామాలు

బంగ్లాలోపరిణామాలుదుఃఖంనుకలిగిస్తున్నాయి. మైత్రి బంధాలు వెల్లి విరియాల్సిన చోటఅపనమ్మకాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పుడు కలిదా జియా మరణంతో ఏ పరిణామాలు చోటు చేసుకుంటాయి అనేది కాలమే నిర్ణయిస్తుంది. కానీ షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం కల్పించడం మూలంగా భారత్ ఒక అపప్రదనుమూటకట్టుకోవాల్సి వస్తుంది. అసలు బంగ్లాకుఏ మాత్రం చారిత్రక స్పృహ ఉన్నా భారత్‌ను నిందించకూడదు.

-భారత అవినాష్, జనగామ

### సర్పంచుల బాధ్యతలు

గ్రామ ప్రజలకు సంబంధించిన భూమి వివరాలు. భూమి విస్తీర్ణం. సర్వే నెంబర్లు, రెవిన్యూరికార్డులు, ఇండ్లస్థలాలు, వ్యవసాయ భూములు, ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల కోసం ఏర్పాటు చేసిన కాలనీలు వాటి వివరాలు వంటి విషయాలను వివాదాలనుపరిష్కరించడానికి ప్రభుత్వంతప్పనిసరిగా గ్రామ సర్పంచ్‌కీ కొన్ని అధికారాలు, హక్కులు కల్పించాలి. గ్రామాలలో భూ వివాదాలు, అక్రమ నిర్మాణాలు, ఎక్కువగా అవుతున్నాయి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గ్రామ రాజకీయాల్లో బీసీల దూకుడు!

**నేటి రాజకీయాల్లో డేటా శక్తి, మీడియా శక్తి అత్యంత కీలకమైంది. బీసీల జనాభా, విద్యా శాతం, గ్రామస్థాయిలో ప్రాతినిధ్యంపై సమగ్ర డాక్యుమెంట్లు, ఇన్ఫోగ్రాఫిక్స్, చిన్న వీడియోలు ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. యువత బిసి ఉద్యమాన్ని డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లో ముందుకు తీసుకెళ్తున్నారు. డేటా సేకరణ, చట్టపరమైన ముసాయిదాలు ప్రజా ఉద్యమ పర్వం, జాతీయ మద్దతు విస్తరణ, అమలు, స్థిరీకరణ, స్థానిక సంస్థల్లో బీసీ ప్రాతినిధ్యం బలపరచడం. ఈ మూడు సంవత్సరాలు బీసీ సామాజిక పునర్నిర్మాణానికి కీలకంగా మారబోతున్నాయి. తెలంగాణలో బీసీల 42శాతం రిజర్వేషన్ డిమాండ్ రాజ్యాంగ హక్కుల పోరాటం మాత్రమే కాదు అది తరతరాలుగా అణగారిన వర్గాల సామాజిక స్వాభిమాన యాత్ర. గ్రామంలోని బిసి ఓటు గ్రామంలోని బిసి నాయకత్వం, గ్రామంలోని బిసి ఐక్యత ఈ మూడుశక్తులు కలిసినాయి. ఈ సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి రిజర్వేషన్ ఉద్యమం విజయవంతం అవుతుంది. బీసీల ప్రాతినిధ్యం పెరగడం అంటే సామాజిక న్యాయం బలపడటం.**

డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు

తెలంగాణలో ఇటీవల ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఒక స్పష్టమైన రాజకీయ సందేశాన్ని ఇచ్చాయి. ఇవి కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రమే కాదు సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత అంశాలపై ప్రజలు ఇచ్చిన తీర్పు. ముఖ్యంగా రాష్ట్రంలో జరుగుతున్న పోరాటం 42శాతం బీసీ రిజర్వేషన్ విధానం ఎంత ప్రభావవంతమో ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా చాటిచెప్పాయి. రిజర్వేషన్ అంటే అవకాశాల పరిమితి అన్న అపోహను ఈ ఎన్నికలు పూర్తిగా ఖండించాయి. బీసీలకు రిజర్వ్‌చేస్తామన్న పార్టీపరంగా చేసిన సీట్లు 42శాతమే అయినప్పటికీ, జనరల్ సీట్లలో బీసీ అభ్యర్థులు సుమారు 56శాతం సీట్లు గెలుచుకోవడం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన పరిణామం. ఇది బీసీలు ఇకపై కేవలం రిజర్వ్ సీట్లకే పరిమితం కాదన్న స్పష్టమైన సంకేతం. మొత్తం 12,707 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగగా, బీసీ రిజర్వేషన్ ద్వారా 2,275 సీట్లు, జనరల్ కేటగిరీ 5,190 సీట్లలో 2,738 సీట్లు బీసీ అభ్యర్థులే గెలుచుకున్నారు. మొత్తంగా 5,013 బీసీ సర్పంచులు ఎన్నికై, రాష్ట్రవ్యాప్తంగా 45.25 శాతం నమోదు చేశారు. జిల్లాలవారీగా చూస్తే బీసీల రాజకీయ బలం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. పెద్దపల్లి జిల్లాలో 63శాతంతో బీసీల విజయం అత్యధికంగా నమోదైంది. మొత్తం 18 జిల్లాల్లో బీసీల గెలుపు 50శాతం మించింది. ఇది గ్రామీణ రాజకీయాల్లో బీసీలు కేంద్ర శక్తిగా ఎదిగిన దానికి నిదర్శనం. ఈ ఫలితాలు ఓటర్ల తీర్పులో వచ్చిన మార్పును కూడా సూచిస్తున్నాయి. ఓటర్లు ఇక కేవలం కుల గుర్తింపులకే పరిమితం కావడం లేదు. పని తీరు, అనుభవం, ప్రజలతో అనుబంధం ఆధారంగా తీర్పు ఇస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య పరిపక్వతకు ఆరోగ్యకరమైన సూచన. రిజర్వేషన్‌వల్ల ప్రతిభ తగ్గుతుంది అన్న వాదనకు ఈ ఎన్నికలు గట్టి సమాధానం ఇచ్చాయి. రిజర్వేషన్ = అవకాశం, అవకాశం = అనుభవం, అనుభవం = పోటీ సామర్థ్యం ఈ సహజ క్రమమే బీసీలను జనరల్ రాజకీయ పోటీలో ముందుకు నడిపించింది. మొత్తంగా చెప్పాలంటే, తెలంగాణ పంచాయతీ ఎన్నికలు ఒక విషయాన్ని స్పష్టంగా నిరూపించాయి. బీసీ రిజర్వేషన్ సమాజాన్ని విభజించలేదు, రాజకీయాలను మరింత సమగ్రంగా మార్చింది. గ్రామ పాలనలో బీసీలు ఇక అనివార్య రాజకీయ శక్తిగా మారారని ఈ ఎన్నికలు చాటిచెప్పాయి. సామాజిక న్యాయం కోసం పునరుద్ధరింపస్తున్న బీసీ ఉద్యమం గ్రామాల నుండి రాష్ట్రానికి పునర్నిర్మిస్తున్న సామాజిక న్యాయ పోరాటం ఇది. తెలంగాణలో బీసీ వర్గాలు 42శాతం రిజర్వేషన్ల కోసం కొత్త స్థాయిలో ఉద్యమం మొదలుపెట్టాయి. జనాభా నిష్పత్తి, ఆర్థిక వెనుకబాటు, విద్యాలోపాలు, రాజకీయ ప్రాతినిధ్యం ఇవన్నీ




కలిసి ఈ డిమాండ్‌కు బలమైన ఆధారాలుగా నిలుస్తున్నాయి. ఈ డిమాండ్ ఇప్పుడు కేవలం రాజకీయ నినాదం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాఉద్యమం రూపం దాల్చుతోంది. బీసీ రిజర్వేషన్లకు శాశ్వత రక్షణ కల్పించాలంటే, తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లుని 9వ షెడ్యూల్‌లో చేర్చడం తప్పనిసరి. ఇది కోర్టుల జోక్యాన్ని తగ్గించి, రిజర్వేషన్లను శాశ్వతంగా నిలబెడుతుంది. ఈ దిశగా బీసీ కమిషన్ బలోపేతం, నిర్వహణ, డేటా ఆధారిత సమగ్ర నివేదికలు అవసరం. తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ఈ ఉద్యమానికి అపూర్వ అవకాశంగా కనిపిస్తున్నాయి. గ్రామ స్థాయి బిసి నాయకత్వం బలపడితే స్థానిక పాలనలో బీసీల నిర్ణయాధికారం పెరుగుతుంది, అనే దానికి ఊపు ఇచ్చింది. జిల్లా-మండల స్థాయిలో బిసి ప్రభావం పెరుగుతుంది, 42 శాతం రిజర్వేషన్ల ఉద్యమానికి నేలస్థాయి బలం ఏర్పడుతుంది అనే దానికి నిదర్శనం. గ్రామం మారితేనే రాష్ట్రం మారుతుంది" అనే మాట ఈ సందర్భంలో మరింత ప్రాముఖ్యం సంతరించుకుంది. 42శాతంబీసీ రిజర్వేషన్ల డిమాండ్‌ను అమలు చేయాలంటే తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినా, పార్లమెంటులో అన్ని పార్టీల మద్దతు కావాలి. జాతీయ స్థాయి బిసి సంఘాలలోడిమాండ్ ఒక పార్టీది కాదు. ఇది రాష్ట్ర ప్రజా డిమాండ్‌గా మారాలి. కులసంఘాల ఐక్యతే ఈ పోరాటానికి శక్తి, తొలిసారి బీసీలలో వందలాది కులాలు ఒకే వేదికపైకి వస్తున్నాయి. బీసీ జేఏసీ, విద్యార్థి సంఘాలు, ఉద్యోగి సంఘాలు, మహిళా సంఘాలు కలిసి రాష్ట్రవ్యాప్తంగా యాత్రలు, అవగాహన సదస్సులు, శాంతియుత ధర్నాలు నిర్వహిస్తున్నాయి. ప్రతి గ్రామం ఒక బీసీ హక్కుల కేంద్రంగా మారాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. నేటి రాజకీయాల్లో డేటా శక్తి, మీడియా శక్తి అత్యంత కీలకమైంది. బీసీల జనాభా, విద్యా శాతం, గ్రామస్థాయి ప్రాతినిధ్యంపై సమగ్ర డాక్యుమెంట్లు, ఇన్ఫోగ్రాఫిక్స్, చిన్న వీడియోలు ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. యువత బిసి ఉద్యమాన్ని డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లో ముందుకు తీసుకెళ్తున్నారు. డేటా సేకరణ, చట్టపరమైన ముసాయిదాలు ప్రజా ఉద్యమ పర్వం, జాతీయ మద్దతు విస్తరణ, అమలు, స్థిరీకరణ, స్థానిక సంస్థల్లో బీసీ ప్రాతినిధ్యం బలపరచడం. ఈ మూడు సంవత్సరాలు బీసీ సామాజిక పునర్నిర్మాణానికి కీలకంగా మారబోతున్నాయి. తెలంగాణలో బీసీల 42శాతం రిజర్వేషన్ డిమాండ్ రాజ్యాంగ హక్కుల పోరాటంమాత్రమే కాదు అది తరతరాలుగా అణగారిన వర్గాల సామాజిక స్వాభిమాన యాత్ర. గ్రామంలోని బిసి ఓటు గ్రామంలోని బిసి నాయకత్వం, గ్రామంలోని బిసి ఐక్యత ఈ మూడుశక్తులు కలిసినాయి. ఈ సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి రిజర్వేషన్ ఉద్యమం విజయవంతం అవుతుంది. బీసీల ప్రాతినిధ్యం పెరగడం అంటే సామాజిక న్యాయం బలపడటం. •

# ఎఐ వల్ల ఉద్యోగాలు కోల్పోతామా?

తిప్పర్తి శ్రీనివాస్

కృత్రిమ మేధస్సు ప్రపంచాన్ని వేగంగా మార్చేస్తున్న సాంకేతిక విప్లవంగా నిలుస్తోంది. ఒకప్పుడు సినిమాలు, కథల్లో మాత్రమే చూసిన యంత్ర మేధస్సు నేడు మన దైనందిన జీవితంలో భాగమైపోయింది. మొబైల్ ఫోన్‌లో వాయిస్ అసిస్టెంట్ నుంచి బ్యాంకింగ్, వైద్యం, విద్య, పరిశ్రమల వరకూ ఎఐ వినియోగం విస్తరిస్తోంది. అయితే ఈ వేగవంతమైన మార్పులతో పాటు సమాజంలో ఒక కీలకమైన ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఎఐ వల్ల ఉద్యోగాలు పోతాయా? లేక కొత్త ఉద్యోగాలు పుడతాయా? అనే సందేహం సామాన్యుల నుంచి నిపుణుల వరకూ అందరినీ ఆలోచింపజేస్తోంది. ఎఐ ప్రవేశంతో కొన్ని ఉద్యోగాలు ప్రమాదంలో పడటం అనివార్యమనే అభిప్రాయం విస్తృతంగా ఉంది. ముఖ్యంగా పునరావృతంగా జరిగే పనులు, నిర్దిష్ట విధానంలో చేయాల్సిన ఉద్యోగాలను ఎఐ సులభంగా భర్తీ చేయగలుగుతోంది. ఉదాహరణకు డేటాఎంట్రీ, కాల్ సెంటర్లలో సాధారణ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, ఫ్యాక్టరీల్లో యంత్రాల ఆపరేషన్, బ్యాంకుల్లో కొన్ని లావాదేవీలు వంటి పనులు ఇప్పటికే ఆటోమేషన్‌కు లోనవుతున్నాయి. ఒకప్పుడు వందల మంది చేసే పనిని ఇప్పుడు కొద్దిమంది పర్యవేక్షణతో యంత్రాలు చేస్తున్నాయి. దీనివల్ల ఉద్యోగాలు తగ్గుతున్నాయనే భావన సహజంగానే కలుగుతోంది. అయితే ఇది ఎఐ కథలో ఒకే ఒక వైపు మాత్రమే. చరిత్రను పరిశీలిస్తే ప్రతి సాంకేతిక విప్లవం ప్రారంభంలో ఇలాంటి భయాలను రేకెత్తించింది. పరిశ్రమల విప్లవ కాలంలో యంత్రాలు వచ్చినప్పుడు కూడా మనుషుల పనులు పోతాయి అనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కానీ కాలక్రమేణా కొత్త పరిశ్రమలు, కొత్త నైపుణ్యాలు, కొత్త ఉద్యోగాలు పుట్టుకొచ్చాయి. అదే విధంగా ఎఐ కూడా కొన్ని ఉద్యోగాలను తగ్గించినా, అంతకన్నా ఎక్కువగా కొత్త అవకాశాలను సృష్టించే సామర్థ్యం కలిగి ఉంది. ఎఐ వల్ల పుట్టుకొస్తున్న కొత్త ఉద్యోగాలను గమనిస్తే ఈ విషయం మరింత స్పష్టమవుతుంది. డేటా సైంటిస్టులు, మెషీన్ లెర్నింగ్ ఇంజినీర్లు, ఎఐ ట్రైనర్లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, క్లౌడ్ కంప్యూటింగ్ నిపుణులు వంటి ఉద్యోగాలు గత దశాబ్దం క్రితం పెద్దగా లేవు. నేడు ఇవి అత్యంత డిమాండ్ ఉన్న వృత్తులుగా మారాయి. అంతేకాదు, ఎఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడమే కాకుండా వాటిని పర్యవేక్షించడం, నైతికంగా ఉపయోగిస్తున్నామా లేదా అన్నదాన్ని చూసే ఎఐ ఎథిక్స్ నిపుణుల అవసరం కూడా పెరుగుతోంది. ఇక్కడ ఒక



ముఖ్యమైన అంశం మనం గమనించాలి. ఎఐ మనుషులను పూర్తిగా భర్తీ చేయడం కన్నా, మనుషులకు సహాయకుడిగా పనిచేసే అవకాశమే ఎక్కువ. వైద్య రంగాన్ని తీసుకుంటే, ఎఐ స్కాన్లు విశ్లేషించి వ్యాధులను త్వరగా గుర్తించడంలో సహాయపడుతోంది. కానీ తుది నిర్ణయం, రోగితో మానవీయంగా మాట్లాడి చికిత్స ఇవ్వడం మాత్రం డాక్టర్‌దే. విద్య రంగంలో ఎఐ ఆధారిత లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లు విద్యార్థుల స్థాయిని అంచనా వేసి వ్యక్తిగతంగా పాఠాలు సూచిస్తున్నాయి. అయినా ఉపాధ్యాయుడి పాత్ర పూర్తిగా తగ్గిపోలేదు. మార్పు చెందింది, కానీ అవసరం తగ్గలేదు. భారతదేశం వంటి యువ జనాభా ఎక్కువగా ఉన్న దేశానికి ఎఐ ఒక పెద్ద సవాల్‌తో పాటు గొప్ప అవకాశంగా కూడానిలుస్తోంది. సరైన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కానీ అదే సమయంలో కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. అందుకే ఇప్పుడు అవసరమైంది రిస్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్. అంటే ఉన్న ఉద్యోగాలకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం, మారుతున్న అవసరాలకు తగినట్లుగా మనల్ని మనం మార్చుకోవడం. ప్రభుత్వం, విద్యాసంస్థలు, పరిశ్రమలు ఈ విషయంలో కీలకపాత్ర పోషించాలి. పాఠశాలస్థాయి నుంచే డిజిటల్ లిటరసీ, కోడింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలు నేర్పించాలి. కళాశాలల్లో కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ స్కిల్స్‌పై దృష్టి పెట్టాలి. పరిశ్రమలు కూడా ఉద్యోగులకు నిరంతర శిక్షణ అందిస్తూ మార్పులకు సిద్ధం చేయాలి. అప్పుడే ఎఐ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించి, లాభాన్ని పెంచుకోవచ్చు. ఎఐతో మరో కీలకమైన చర్చ నైతికతకు సంబంధించినది. యంత్రాలు తీసుకునే నిర్ణయాల్లో మానవ విలువలు, సమానత్వం, న్యాయం ప్రతిబింబించాలా? ఉద్యోగ నియామకాలు, లోన్లు, భద్రత వంటి విషయాల్లో ఎఐ తప్పులు చేస్తే బాధ్యత ఎవరిది? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతకడం కూడా భవిష్యత్ ఉద్యోగాల్లో భాగం కానుంది. అంటే సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక బాధ్యత కలిగిన ఆలోచన అవసరం అవుతుంది. ఎఐ వల్ల ఉద్యోగాలు పూర్తిగా నశించిపోతాయనే భయం అతిశయోక్తి. కొన్ని సంప్రదాయ ఉద్యోగాలు తగ్గినా, కొత్త రంగాలు, కొత్త వృత్తులు తప్పకుండా పుడతాయి. మార్పును అడ్డుకోవడం సాధ్యం కాదు, కానీ దానికి సిద్ధమవడం మాత్రం మన చేతుల్లోనే ఉంది. భయంతో వెనక్కి తగ్గడం కాకుండా, జ్ఞానంతో ముందుకు సాగితే ఎఐ మన శత్రువు కాదు మన సహచరుడిగా మారుతుంది. రేపటి ఉద్యోగ ప్రపంచంలో విజయం సాధించేది యంత్రాలతో పోటీ పడే వారు కాదు, యంత్రాలతో కలిసి పనిచేసే వారు అనే నిజాన్ని గ్రహించినప్పుడే భవిష్యత్ భద్రమవుతుంది. •

# బస్సుల్లో సౌకర్యం కంటే భద్రతే ముఖ్యం!

జి.సత్యనారాయణరాజు

ఈ మధ్య తరచూ స్లీపర్ బస్సు ప్రమాదాల గురించి చదువుతున్నాం. ఈ ప్రయాణం సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, ఇటీవల పెరుగుతున్న ప్రమాదాల కారణంగా భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. స్లీపర్ బస్‌లు అగ్ని ప్రమాదాలకు గురికావడం, అందులోని ప్రయాణికులు మంటలకు ఆహుతై పదుల సంఖ్యలో చనిపోవడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరిగిన స్లీపర్ బస్ ప్రమాదంలో 20మందికి పైగా చనిపోవడం అందరినీ కలచివేసింది. కర్ణాటకలోని చిత్రదుర్గలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 20మందికి పైగా సజీవ దహనమయ్యారు. హైవేపై బస్సు వేగంగా వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న ఓ కంటైనర్ లారీ.. అకస్మాత్తుగా డివైడర్‌ను దాటుకొని వచ్చి బస్సును ఢీకొట్టింది. సరిగ్గా బస్సు డీజిల్ ట్యాంక్ వద్ద ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. స్లీపర్ బస్సులో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకునేలోపే, మంటల్లో కాలి బూడిదయ్యారు. స్లీపర్ బస్సులు సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ అగ్నిప్రమాదాలు, ప్రమాదాల సమయంలో భద్రతపై ఆందోళనలు ఉన్నాయి. ఎందుకంటే ఎగువ బెర్త్‌లలో ఉన్న వారు త్వరగా బయటపడటం కష్టం. కొన్నిబస్సులలోసరైన అత్యవసర నిష్క్రమణలు, వెంటిలేషన్ ఉండవు. చైనావంటి దేశాలు వీటిని నిషేధించాయి. కాబట్టి పేరున్న ఆపరేటర్లను ఎంచుకోవడం భద్రతా లక్షణాలను తనిఖీ చేయడం బస్సు రోడ్డుమీద వేగంగా వెళుతున్నప్పుడు రోడ్డుపై ఏవైనా వాహనాలు ఆగిఉంటే వాటిని ఢీకొనడం ద్వారా నిప్పు అంటుకున్నప్పుడు, మూసి ఉన్న బస్సులలో పొగ వేగంగా వ్యాపిస్తుంది. నిద్రలో ఉన్న ప్రయాణికులను మేల్కొలపడంకష్టం. ప్రమాదాలు జరిగినప్పుడు, పొడవైన బెర్త్‌లు ప్రయాణీకులకు సురక్షితం కాకపోవచ్చు, ఎందుకంటే ఇది గాయాలకు దారి తీయవచ్చు. అధిక లోడింగ్ వల్ల భద్రత మరింత తగ్గుతుంది. సరైన ఫ్యాక్టరీబిల్ట్ మోడళ్లు లేకపోవడం సమస్యగా మారుతోంది. చైనా, బంగ్లాదేశ్ వంటివి స్లీపర్ బస్సులను భద్రతా కారణాల వల్ల నిషేధించాయి. స్లీపర్ బస్సులు సౌకర్యవంతమైనవే కానీ భద్రతాపరంగా సరైనవి కావు. వాటి భద్రత చాలావరకు బస్సు నాణ్యత, ఆపరేటర్ నిబంధనలు అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తతపై ఆధారపడి ఉంటుంది. స్లీపర్ బస్సులలో సీట్లకు బదులుగా వాలు పడకలు అమర్చబడి ఉంటాయి. సాధారణ పరిస్థితులలో ప్రయాణానికి సురక్షితంగా ఉంటాయి. చాలా సందర్భాల్లో భద్రతా సమస్యలకు అవే కారణం అవుతాయి. ఒకవేళ స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురైతే బస్సులో ఉండే లాంగిట్యూడినల్ బెర్త్ డిజైన్, తలపై బలంగా తగిలి పెద్ద గాయాలకుకారణం అవుతుంది. వెన్నెముక సంబంధ గాయాలవుతాయి. రాత్రి పూట జర్నీ కారణంగా డ్రైవర్ అలసటకు గురయ్యే అవకాశం ఉంటుంది. తక్కువ లైటింగ్, వంకర రోడ్లు ప్రమాద అవకాశాలను పెంచుతాయి. డ్రైవర్లకు అలసట వస్తే కాసేపు



విశ్రాంతి తీసుకునే అవకాశం ఉండదు. ఎందుకంటే సరైన సమయానికి వారిని వారి గమ్యస్థానాలకు చేర్చాలి. స్లీపర్ బస్సులలో ప్రయాణించడం వల్ల పలురకాల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. విండోలు మూసివేయడం వల్ల వాంతులు, వికారం లాంటివి కలుగుతాయి. స్లీపర్ బస్సుల్లో ప్రయాణించేవారికి వెన్నెముక, మెడపై ఒత్తిడి కలుగుతుంది. ముఖ్యంగా సుదూర ప్రయాణంలో ఈ సమస్యలు తలెత్తుతాయి. స్లీపర్ బస్సులలో ప్రయాణం చేసే సమయంలో టాయిలెట్స్‌కు ఇబ్బంది ఉండటం వల్లన తక్కువగా నీళ్లు తాగుతారు. సేఫ్‌గా జర్నీచేయాలనుకునే ప్రయాణీకులు అనుభవం ట్రావెల్స్ బస్సులను ఎంచుకోవాలి. మొదట్లో కొద్దిపాటి స్లీపర్ బస్సులే నడిచేవి. క్రమంగా ఎక్కువ మంది ప్రైవేట్ ట్రావెల్ నిర్వాహకులు, సాధారణ సీటింగ్ బస్సులను స్లీపర్ బస్సులుగా మార్చి, ఎక్కువ టికెట్ ధరలు వసూలు చేయడం ప్రారంభించారు. ఇప్పుడు చాలా బస్సుల్లో 35 నుండి 40 వరకు బెర్తులు ఉండటంతో అటూ ఇటూ కదలడం కష్టంగా ఉంటోంది. మామూలుగా చిన్నాచితకా అగ్ని ప్రమాదానికిగురైన సమయాల్లో ప్రాణనష్టం తక్కువే ఉంటుంది. కానీ అగ్ని ప్రమాదం సంభవిస్తే ప్రయాణికులు తేరుకునేలోగానే అగ్నికీలలు వారిని ఎలా ముంచెత్తుతాయి. తాజాగా కర్ణాటకలో జరిగిన మరో బస్సు ప్రమాదంలో 13మంది మృతి చెందారు. సెప్టెంబర్ 14న రాజస్థాన్‌లో దగ్ధమైన ప్రైవేటుట్రావెల్స్ బస్సు. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వైపు వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సులో భారీగా మంటలు చెలరేగి 20మంది సజీవదహనమయ్యారు. సెప్టెంబర్ 23న పెళ్లి బృందం బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. వెంటనే అప్రమత్తమైన అందరూ కిందకు దిగిన తర్వాత బస్సు దగ్ధమైంది. సెప్టెంబర్ 26న హైద రాబాద్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలు వ్యాపించాయి. వెంటనే స్పందించడంతో ప్రాణ నష్టం సంభవించలేదు. అక్టోబర్ 24న కర్నూలులో ట్రావెల్స్ బస్సు ప్రమాదం. అర్ధరాత్రి బైక్‌ను బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో 19 మందిమృతి చెందారు. అక్టోబర్ 26న యూపీలో స్లీపర్ బస్సులో మంటలు చెలరేగాయి. అక్టోబర్ 29న మహారాష్ట్రలోని సమృద్ధి హైవేపై బస్సులో మంటలు వ్యాపించాయి. ఈఏడాది నవంబర్ 3న చేవెళ్ల బస్సు ప్రమాదంలో 19మంది దుర్మరణం పాలయ్యారు. డిసెంబర్ 12న మారేడుమిల్లి వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సులోయలో పడి తొమ్మిది మంది మరణించారు. దీంతో రాత్రిళ్ళు ఈ రూట్‌లో బస్ ప్రయాణాలను నిషేధించారు. డిసెంబర్ 16న యూపీలోని మథురవద్ద ఎక్స్‌ప్రెస్ హైవేపై పొగ మంచు కారణంగా బస్సులు ఢీకొనడంతో వాహనాల్లో మంటలు చెలరేగి 13 మంది మరణించారు. డిసెంబర్ 24న తమిళనాడులో ఓ బస్ రెండు కార్లను ఢీకొనడంతో తొమ్మిదిమంది మృత్యువాత పడ్డారు. డిసెంబర్ 25న కర్ణాటకలో బస్సు ప్రమాదంలో 13 మంది మృతి చెందారు. డిసెంబర్ 26న గుంటూరు జిల్లా నల్లపాడులో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మరణించారు. స్లీపర్ బస్సుల్లో ఎగువ బెర్త్‌కంటే సురక్షితమైనది ఏదీలేదు. బస్సులో ప్రయాణించేటప్పుడు మీ వస్తువులను భద్రంగా ఉంచుకోవాలి. ప్రయాణీకులు సౌకర్యంతో పాటు భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వాలు కఠినమైన తనిఖీలు నిర్వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. •

# గుంటూరు వార్త

# తులసి గ్రూప్ ఆధ్వర్యంలో యోగి భవన్లో ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు

**గుంటూరు,జనవరి 1,ప్రభాతవార్త:** 2026 నూతన ఆంగ్ల సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని తులసి గ్రూప్ యాజమాన్యం ఆధ్వర్యంలో అరండల్ పేట లోని ఖియోగి భవన్ఖి లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, ఉగ్గిరాల సీతారామయ్య



హాజరయ్యారు. తొలుత శ్రీ ప్రభు భరతమాత చిత్రపటానికి పూలమాల అర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రపభ్రు మాట్లాడుతూ రైతు సోదరులు , ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని నూతన సంవత్సరం అందరికీ సరికొత్త భవిష్యత్ ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే అందరు దేశాభివృద్ధికీ పాటుపడాలని సూచించారు. చేసే ప్రతి పనిలో దేశ సుభిక్షాన్ని, సౌభాగ్యాన్ని చూడాలని గుర్తు చేశారు. ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య గుంటూరు జిల్లా పరిసర ప్రాంతాల నుండి వచ్చిన తులసి ప్రభు అభిమానులందరికి యోగి భవన్ లో అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పలువురు నూతన సంవత్సర డైరీ, కేలండర్లు తులసి ప్రభు చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ మలిశెట్టి సుబ్బారావు, కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ, వాసు, గోరంట్ల కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, సూరి, దాసరి రవి, కంశెట్టి వెంకటేశ్వరరావు, కన్నా మార్కండేయులు, ఉగ్గిరాల అంకమ్మరావు, పసుపులేటి రమణయ్య, పసుపులేటి రమణయ్య, బొజ్జ ఆదినారాయణ, తోటకూర వీరబాబు, దళవాయి సుబ్రమణ్యం, చందు పూర్ణచంద్రరావు, చందు వెంకటేశ్వరరావు, వివేకానంద శ్రీనివాసరెడ్డి, స్టే రమేష్ పరకండ్ల, మామిడి రాము, అల్లం శివన్నారాయణ, జగ్గాపురం గ్రామస్తులు, కనకం నరసింహారావు, నాగదుర్గారావు, బర్మా ప్రసాద్, మిరియాల శ్రీనివాస్, తిరుమలశెట్టి రమేష్, చిమటా అశోక్, చిమటా చైతన్య, కె.కె.నాయుడు, తులసి గ్రూప్ సిబ్బంది, వివిధ పార్టీల నేతలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే,ఎంపిలను సత్కరించిన తెదేపా నాయకులు

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 1, ప్రభాతవార్త:** గుంటూరులోని మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు





వద్దకు గురువారం వెళ్ళిన భట్టి ప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఆనందబాబును సత్కరించారు. అలాగే బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణ ప్రసాద్ను కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,దొక్కు శ్రీనివాసరావు, వై. జయశీలరావు, కంచె వెంకటేశ్వరరావు,కంభం సుధీర్,అన్వర్ ఆలీ పఠాన్,బసవపున్నయ్య,కె.లోకానంద్,కె.పోతురాజు,సుభానీ,షంషుద్ధీన్ తదితరులు పాల్గొన్నారు. భట్టి ప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబాను పలువురు ప్రముఖులు సత్కరించారు.ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# స్నేహితులతో పందెం కట్టి పెన్ను మింగిన యువకుడు

## శస్త్రచికిత్స ద్వారా యువకుని ప్రాణాలను కాపాడిన జిజిహెచ్ వైద్యులు

**గుంటూరు,జనవరి 1,ప్రభాతవార్త:** గుంటూరు జిజిహెచ్ వైద్యులు అరుదైన ఘనత సాధించారు. మూడేళ్ల క్రితం స్నేహితులతో పందెం కట్టి పొరపాటున పెన్ను మింగిన 16 ఏళ్ల రవి మురళీకృష్ణ అనే యువకుడి ప్రాణాలను కాపాడారు. ఏడాదిగా కడుపునొప్పితో బాధపడుతున్న అతడిని పరీక్షించిన వైద్యులు, పేగుల్లో పెన్ను ఉన్నట్లు గుర్తించారు. శస్త్రచికిత్స అవసరం లేకుండానే, అత్యంత చాకచక్యంగా ఎండోస్కోపీ ద్వారా ఆ పెన్నును బయటకు తీశారు. ప్రస్తుతం యువకుడు క్షేమంగా ఉన్నాడు.

# ఎస్పీను మర్యాద పూర్వకంగా కలిసిన పోలీసు అధికారులు

**గుంటూరు క్రైమ్, జనవరి1,ప్రభాతవార్త:** నూతన సంవత్సరం-2026 సందర్భంగా గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా







ఎస్పీ వకుల్ జిందల్ ని జిల్లా పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ అధికారులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, జిల్లా పోలీస్ వ్యవస్థను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తూ ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న ఎస్పీ నాయకత్వం, సేవాభావం, పాలనా దక్షతను ప్రశంసించారు. నూతన సంవత్సరంలో కూడా గుంటూరు పోలీస్ శాఖ మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా, అంకితభావంతో విధులు నిర్వర్తించాలి అని ఎస్పీ సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజా సేవలో సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. అలాగే, తమ ఆదేశాలను నిబద్ధతతో అమలు చేస్తూ కృషి చేస్తున్న అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి (అడ్మిన్), ఏటీవీ రవికుమార్ (లి వీ), కే. సుప్రజ (క్రైమ్స్), ఏ. హనుమంతు (తిళి), పోలీస్ కార్యాలయ ఏట వెంకటేశ్వరరావు, తెనాలి, తుళ్లూరు, గుంటూరు ఈస్ట్, వెస్ట్, సౌత్, నార్త్, ట్రాఫిక్, దిదిళీ డిఎస్పీలు, ఎస్బి డిఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు (ళి), ఎస్సైలు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు (ళిళీ)లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 3నుండి కెఎల్యులో సౌత్ జోన్ ఆలిండియా అంతర్ యూనివర్సిటీల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**తాడేపల్లి,జనవరి 1,ప్రభాతవార్త :** కెఎల్యులో ఈనెల 3నుంచి 5వ తేది వరకు సౌత్ జోన్ ఆలిండియా అంతర్ యూనివర్సిటీల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు కెఎల్యు వైస్చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విశ్వవిద్యాలయ ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్ రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కఎల్యు క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్,ఐక్యూ ఏసి డిన్ డాక్టర్ రామకృష్ణలతో కలసి పోస్టర్ ను




విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,జట్టు భావనను పెంపొందిస్తున్నాయని తెలిపారు. ఈ టోర్నమెంట్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 128విశ్వవిద్యాలయాల నుంచి సుమారు 900మంది క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శాఫ్ డైరెక్టర్ ఏ.రవినాయుడు,గౌరవాతిధిగా పున్నయ్య చౌదరిలు పాల్గొంటారని తెలిపారు. కెఎల్యు క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సౌత్ జోన్ ఆలిండియా అంతర్ యూనివర్సిటీల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలతో పాటు అఖిల భారత స్థాయి పోటీలు జరగడం కెఎల్యు గర్వకారణమని తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు వస్తున్న క్రీడాకారులకు అన్ని వసతులతో కూడిన అంతర్జాతీయ ప్రమాణాల ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు విశ్వవిద్యాలయం తరపున వసతి,భోజనం,వైద్యసదుపాయాలు కల్పించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ పోటీల ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి మరింత పెరుగుతుందని,జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోనికి వస్తారని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.





గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, నగర కార్పొరేటర్లు... మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మేయర్, కార్పొరేషన్ ఉద్యోగులు.
(గుంటూరు కార్పొరేషన్,జనవరి1,ప్రభాతవార్త)








రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత శ్రేణి అధికారులను కలిసి పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు (గుంటూరు కార్పొరేషన్,జనవరి1,ప్రభాతవార్త)

# దినసరి ఉద్యోగుల ఏరివేతకు రంగం సిద్ధం..!

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి1, ప్రభాతవార్త:** ఏఎన్యులో దినసరి వేతన ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని విడతల వారీగా తొలగించేందుకు రంగం సిద్ధంచేస్తున్నట్లు వర్సిటీలో ఆందోళన నెలకొంది. దీంతో ఆందోళన బాటపట్టేందుకు వారు సిద్ధమౌతున్నారు. వర్సిటీలో ఎన్నో ఏళ్ళ నుంచి సుమారు 400మంది వరకు దినసరి వేతన ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరు ఉద్యోగాల్లో చేరే సమయంలో వారి విద్యార్హతల సర్టిఫికెట్లు వర్సిటీకి సమర్పించారు. వారు సమర్పించిన అర్హత సర్టిఫికెట్ల ఆధారంగా వయస్సు నిర్ధారణ సరిగా లేదని ఏఎన్యు పాలకులు భావించినట్లు తెలుస్తోంది. దీంతో వయస్సు ధృవీకరణ కోసం వారి విద్యార్హతల సర్టిఫికెట్లను సమర్పించాలని వర్సిటీ సెప్టెంబరులో ఆదేశాలు జారీచేసింది. అలాగే విద్యార్హతలు లేనివారు ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలని సూచించింది. దీంతో దినసరి వేతన ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు వారివారి సర్టిఫికెట్లను నాన్ టీచింగ్ ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్లో సమర్పించారు. సరైన ధృవపత్రాలు లేవని భావించిన వర్సిటీ సుమారు వంద మంది ఉద్యోగులకు మంగళగిరిలోని ఎయిమ్స్లో బోన్ టెస్ట్ చేయించింది. ఇందుకోసం ఒక ప్రొఫెసర్ను కోఆర్డినేటర్ నియమించి రూ.50వేలు కేటాయించింది. ఈ నిధులు ఉద్యోగుల రాకపోకలకు ఖర్చులకు వినియోగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బోన్ టెస్ట్ నివేదిక ఆధారంగా వారి వయస్సును నిర్ధారించి 60ఏళ్ల వయస్సు ఉంటే ఉద్యోగ విరమణ చేయించాలని వర్సిటీ భావిస్తున్నట్లు సమాచారం. దీనిపై దినసరి వేతన ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తంమౌతుంది. ఇదిలాఉండగా వర్సిటీల్లో రెగ్యులర్ అధ్యాపకులకు 65ఏళ్ళు, కాంట్రాక్ట్



అధ్యాపకులకు 60ఏళ్ళు, అతిధి అధ్యాపకులకు ఉన్నతాధికారుల ఆశీస్సులు ఉన్నతం వరకు (60ఏళ్ళు దాటినా ఆశీస్సులుంటే గౌరవ ప్రొఫెసర్ హోదా), నాన్ టీచింగ్లో అయితే రెగ్యులర్ కేటగిరిలో 62ఏళ్ళు, కాంట్రాక్ట్, దినసరి ఉద్యోగులు, టెక్నికల్ అసిస్టెంట్లు వంటి వివిధ రకాల కేటగిరిల్లో 60ఏళ్ళు వయస్సు దాటితే ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. ఏఎన్యులో ప్రభుత్వ నిబంధనలు కాకుండా ప్రత్యేక ఎజెండాతో ఉద్యోగ విరమణ అమలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.

# నగర కమిషనర్ పులి శ్రీనివాసులుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేషన్ విభాగాల అధిపతులు





**గుంటూరు కార్పొరేషన్,జనవరి1,ప్రభాతవార్త)** కమిషనర్ పులి శ్రీనివాసులు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ డి. రాంబాబు, ఆ విభాగం అధికారులు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ సుందర్ రామిరెడ్డి, ఆవిభాగం అధికారులు.

# రేషన్ షాపును ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు వెస్ట్, జనవరి 1,ప్రభాతవార్త:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అమరావతి రోడ్డులో ఉన్న 44వ డివిజన్ లో ఉన్న రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ సరుకుల నిల్వలు, పంపిణీ విధానం, కార్డు దారులకు అందుతున్న సేవలపై ఆమె సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం



ఏర్పడినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ప్రజలకు అందిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎక్కడా అక్రమాలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో రేషన్ సరుకుల పంపిణీ జరగాలన్నదే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. వైసీపీ పాలనలో ఈ రేషన్ దుకాణంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, అధికారుల తనిఖీల్లో అవకతవకలు నిర్ధారణ కావడంతో అప్పటి డీలర్ లైసెన్సును రద్దు చేసి, ఈ నెల నుంచి సుజాత గారికి షాప్ కేటాయించామని తెలిపారు. కొత్త డీలర్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ జరుగుతున్నాయని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. సుజాత తమ రేషన్ దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటి లాగిన్ వివరాలను అధికారులకు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అక్రమాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రతి రేషన్ దుకాణంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నదే తమ ఆలోచన అని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో ఉన్న మొత్తం 90 రేషన్ షాపుల్లోనూ ప్రజా పంపిణీ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నా మని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడించారు. ఇటీవల రేషన్ దుకాణాలు నెల మొదట్లోనే మూసేస్తున్నాయన్న ఫిర్యాదులు వినిపిస్తున్న నేపథ్యంలో, అలాంటి పరిస్థితులు ఎక్కడా రాకుండా ప్రజా పంపిణీ వ్యవస్థ సజావుగా నడవాలన్న దృఢ సంకల్పంతో తాము పనిచేస్తున్నామని చెప్పారు. వృద్ధులు, అసహాయులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించడం కూడా మంచి శుభ పరిణామమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ నెల నుంచి రేషన్ దుకాణాల్లో గోధుమ పిండి పంపిణీ ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బహిరంగ మార్కెట్లో కిలో రూ.70 ఉన్న గోధుమ పిండి, చౌక దుకాణాలలో కేవలం కిలో రూ.20కే అందుబాటులో ఉంటుందని చెప్పారు. అలాగే పంచదార కూడా బహిరంగ మార్కెట్లో రూ.50 ఉన్న పరిస్థితుల్లో, అర్ధ కిలో రూ.17కే ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందనడానికి నిదర్శనమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# కేంద్రమంత్రి పెమ్మసానికు,ఎమ్మెల్సీ ఆలపాటికు శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు

**కొల్లిపర,జనవరి 1 ప్రభాతవార్త:** గుంటూరు పార్లమెంట్ పరిధిలోని కొల్లిపర మండలాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ను కొల్లిపర



టీడీపీ నాయకులు కోరారు, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రి పెమ్మసానిని గుంటూరులో మర్యాద పూర్వంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిగా ఉన్న మీరు మా మండలానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధికి సహరించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో అన్ని రంగాలలో మా మండలం వివక్షకు గురైందన్నారు. మా మండలంలో రోడ్లు,, కాలువలు, సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. లింకు రోడ్లు లేక రైతు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను ఇంటికి చేర్చుకునేందుకు వ్యయ ప్రయాసలు పడాల్సి వస్తుందని చెప్పారు. రైతులు విన్నపాన్ని విన్న మంత్రి పెమ్మసాని ప్రాధాన్యతా క్రమంలో మీ సమస్యలన్నింటినీ పరిష్కస్తానని హామీఇచ్చారు. అదేవిధంగా మాజీమంత్రి..ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్,టీడీపీ జిల్లా పార్టీ అద్యక్షుడు పిల్లి మాణిక్యారావులను కూడా టీడీపీ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. కేంద్రమంత్రి పెమ్మసాని, మాజీమంత్రి ఆలపాటిని, పిల్లి మాణిక్యారావులను కలసిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు.. కొల్లిపర సొసైటి చైర్మన్ భీమవరపు చిన కోటిరెడ్డి,దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు మేదరమెట్ల శ్రీనివాసరావు,సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# ఐజీను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్, జనవరి1,ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలు 2026 లోకి అడుగిడిన సందర్భంగా గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఐజికి ఎస్పీ



పుష్పగుచ్ఛాన్నీ అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఐజీ, జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ జిల్లా పోలీస్ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ,జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తో పాటు అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి, ఏటీవీ రవికుమార్, ఏ. హనుమంతు, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్ పాల్గొన్నారు. అదేవిధంగా గుంటూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు ఐజీ ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు, మొక్కలను అందజేశారు.

# రెట్టింపు ఉత్సాహంలో అభివృద్ధి పనులు

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్


**గుంటూరు వెస్ట్, జనవరి 1,ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు అధికారులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ



చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ను వివిధ శాఖల అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తోందని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ఏటా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ ఏడాది కూడా నందివెలుగు ఆర్వోబీ నిర్మాణం, అన్ని ప్రాంతాలకు సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు, మొండిగేటు నిర్మాణం వంటి అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపారు. ఇప్పటికే రెండు జాబ్ మేళాల ద్వారా సుమారు రెండు వేల మందికి ప్రత్యక్ష్యంగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఇతర ఉపాధి అవకాశాల ద్వారా పరోక్షంగా వేల మందికి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గుంటూరు నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

# ప్రజలకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి మున్సిపాలిటీ జనవరి1(ప్రభాతవార్త):** పట్టణంలోని తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరం 2026 వేడుకల్లో పాల్గొని కేక్ కటింగ్ చేసి నియోజకవర్గ ప్రజలకు మరియు పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా పట్టణ తెలుగుయువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం,పలువురు పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు మహిళ కార్యకర్తలు,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి, పుష్పగుచ్ఛాలు అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెనాలి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పణిదపు దుర్గా ఆధ్వర్యంలో,బీసీ సంఘం నాయకులు ఎమ్మెల్సీ ఆలపాటి కి ప్రత్యేకంగా తయారుచేయించిన పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర



శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆనందోత్సవాలుతో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని అలాగే ప్రత్యేకంగా నియోజకవర్గ ప్రజలకు అలాగే యువత రైతులు ప్రతి ఒక్కరు ఈ సంవత్సరం అంతా అన్ని వర్గాలు క్షేమదాయకంగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దుస్,ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్ వర్ధన్, పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, పార్టీ సీనియర్ నాయకులు కేసన కోటేశ్వరరావు,రావి చిన్ని, ఎండి.ఫయాజుద్దీన్, కౌన్సిలర్ అన్నం పిన్నారావు,మహిళా నేతలు పరుచూరి రమ్య,వాసిరెడ్డి సులోచన,కొండా రమాదేవి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు లోటు లేకుండా నియోజకవర్గ అభివృద్ధి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 1, ప్రభాతవార్త: 2025లో కష్టాలు, సవాళ్లను అధిగమించి మరీ కూటమిప్రభుత్వం సూపర్ 6 ను సూపర్ హిట్ చేసిందని, ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు.. చెప్పనివాటిని కూడా అమలు చేసిన ఏకైక నాయకుడు దేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లు సుపరిపాలనే ధ్యేయంగా 2025లో ప్రజలకు ఎనలేని మేలు చేశారన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కూటమిశ్రేణులు, ప్రజలు, అభిమానుల సమక్షంలో తన నివాసం వద్ద కోలాహలంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.. అభిమానులు తీసుకొచ్చిన 360, 200కిలోల కేక్ ను కట్ చేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు వేలాదిగా వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన



ప్రత్తిపాటి. అందరితో ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా అభిమానులు భారీ గజమాలతో ప్రత్తిపాటి సన్మానించి, తమ అభిమానం చాటుకున్నారు. వేడుకలకు తరలి వచ్చిన అశేషాభిమానులు, ప్రజల్ని





ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. స్థానిక ఎన్నికల ఫలితాలతో రాష్ట్రంలో వైసీపీ అడ్రస్ గల్లంతు కావాలి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పినట్టు.. కూటమిప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో కొనసాగాలన్న ప్రత్తిపాటి... స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పుతో రాష్ట్రంలో వైసీపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. గత పాలకుల అవినీతి, విధ్వంసం.. వారు చేసిన పాపాలకు ప్రతిగా నియోజకవర్గ ప్రజలు శాశ్వతంగా కూటమి పార్టీలనే ఆదరించాలని, ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి అవాక్కయ్యేలా చిలకలూరిపేటలో చిరకాలం టీడీపీ జెండానే ఎగరాలని ప్రత్తిపాటి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరుశాతం నియోజకవర్గంలో ఏకపక్షంగా ఎన్నికలు జరగబోతున్నాయన్న ప్రత్తిపాటి.. మరలా వైసీపీ పాలనను ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించడానికి సిద్ధంగా లేరన్నారు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశామన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు, వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ప్రారంభించిన అభివృద్ధి పనులన్నింటినీ ఈ ప్రభుత్వంలోనే పూర్తిచేస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఓర్పు ..సహనం.. క్రమశిక్షణతో ఉంటే పదవులు వెతుక్కుంటూ వస్తాయి.. పదవులకోసం కూటమిశ్రేణుల ఆదుర్దా, ఆరాట పడాల్సిన పనిలేదని, పార్టీలకోసం క్రమశిక్షణతో పనిచేస్తూ, నిత్యం ప్రజల్లో ఉండేవారిని వెతుక్కుంటూ పదవులు వస్తాయన్నారు. ఓర్పు, సహనంతో ఉన్న వారికి ఎప్పటికీ అన్యాయం జరగదన్నారు. చంద్రబాబు నాయకత్వం 15 ఏళ్లు ఉంటే, ప్రతి కార్యకర్త జీవితానికి విస్తృత ప్రయోజనం కలుగుతుందన్నారు. కూటమిశ్రేణులు ప్రభుత్వ పనితీరు, చంద్రబాబు, లోకేశ్ ల కష్టం, పవన్ కల్యాణ్ ఆలోచనల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళితే, రాష్ట్రంలో మరేపార్టీ బతికి బట్టకట్టదన్నారు. 2026 ప్రజలకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని అందించడంతో పాటు.. రాష్ట్ర ఆదాయం పెరిగి, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి ఆకాంక్షించారు.

## 'పత్తిపాటి'ని కలిసిన పిన్నెల్లి మాణిక్యరావు

చిలకలూరిపేట, జనవరి 1, ప్రభాతవార్త: గుంటూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షునిగా నియమితులైన పిల్లి మాణిక్యారావు బుధవారం చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని ఆయన నివాసం



నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు, ఈ సందర్బంగా పిల్లి మాణిక్యారావును పుల్లారావు దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి, అధినేతకు అండగా నిలబడిన వ్యక్తి పిల్లి మాణిక్యారావుని, వారి కష్టానికి గుర్తింపుగా లిడ్ క్యాప్ చైర్మన్ గా, ఇప్పుడు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు గా పార్టీ ప్రకటించడం శుభపరిణామమని అన్నారు.

## డాక్టర్ కందిమళ్ల సాంబశివరావుకు పురస్కారం



చిలకలూరిపేట, జనవరి 1, ప్రభాతవార్త: ఆంధ్ర సారస్వత పరిషత్ గుంటూరులో జనవరి 3,4,5 తేదీలలో నిర్వహించనున్న మూడవ ప్రపంచ తెలుగు మహా సభలలో డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు కు ప్రతిష్ఠాత్మక తెలుగు వెలుగులు పూర్ణ కుంభ పురస్కారాన్ని ప్రకటించారు. నాటక రంగంలో చేసిన కృషికి ఈ పురస్కారంలభించింది జనవరి 3 వ తేదీన ఈ పురస్కార ప్రదానం జరుగుతుంది .. ఈ సభలలో తెలుగు నాటకంపై జరిగే సదస్సులో సాంఘిక నాటకరంగం అనే అంశంపై ప్రసంగించాలని ఆహ్వానించారు .

## పెన్షన్ల పంపిణీలో జిల్లాలోనే చిలకలూరిపేట మున్సిపాలిటీ ప్రథమ స్థానం


చిలకలూరిపేట, జనవరి 1, ప్రభాతవార్త: చిలకలూరిపేటపల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీలో చిలకలూరిపేట మున్సిపాలిటీ జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. డిసెంబర్ 2025 నెలకు సంబంధించి గురువారం సాయంత్రం 5 గంటల వరకు అందిన నివేదిక ప్రకారం, 94.44 శాతం పంపిణీని పూర్తి చేసి



చిలకలూరిపేట మున్సిపాలిటీ జిల్లాలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 10,935 పెన్షన్లకు గాను 10,327 పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసి ఈ ఘనత సాధించింది. ఈ సందర్భంగా చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 2026 పెన్షన్లను ఒక రోజు ముందుగానే, అంటే డిసెంబర్ 31వ తేదీనే అత్యంత సమర్థవంతంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సూపర్వైజర్ల నిరంతర పర్యవేక్షణ, సచివాలయ ఉద్యోగుల అంకితభావం మరియు చురుకైన పనితీరు వల్లే ఈ అద్భుతమైన ఫలితం సాధ్యమైందని ఆయన కొనియాడారు. జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు జిల్లా అధికారులు సైతం కమిషనర్ పి శ్రీహరి బాబు మరియు ఆయన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## సోషల్ మీడియా అబ్బుల్లాను అభినందించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట : పట్టణ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ అబ్దుల్లా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారి కి శాలువతో సత్కరించి



స్వీట్లు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అబ్దుల్లా కు ప్రత్తిపాటి పుల్లారావు శాలువాతో సత్కరించి పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నందుకు అభినందించారు.. ఈ సందర్భంగా అబ్దుల్లా మాట్లాడుతూ నాకు పట్టణ తెలుగు యువత కమిటీలో కార్యనిర్వాహక కార్యదర్శి గా అవకాశం కల్పించినందుకు ప్రత్తిపాటి పుల్లారావు కి, పఠాన్ సమద్ ఖాన్ కి మద్దు మాల రవి కి,మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా గారికి, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## బీసీల ఐక్యత వర్ధిల్లాలి...



చిలకలూరిపేట, జనవరి 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట టీబీసీల్లో కొత్త తేజం ముందుకు రావాలని ఉద్దేశంతో పల్నాడు జిల్లా చిలకలూరిపేట జ్యోతి చైతన్య సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నిడమానూరు వెంకట్ నీ నియమిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జ్యోతి చైతన్య సేవా సంఘం అధ్యక్షులు ఉప్పాల భాస్కరరావు గారు నేడు నియామక పత్రం ఇవ్వడం జరిగింది... జ్యోతి చైతన్య సేవా సంఘం ఉపాధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మారుబోయిన శ్రీనివాసరావు కోమరపల్లిపాడు సొసైటీ చైర్మన్ కొండవీటి ఆంజనేయులు కమిటీ సభ్యులు దామర్ల మనోహర్ దాసరి శ్రీనివాసరావు జాయింట్ సెక్రెటరీ షేక్ సింగయ్య టీబీసీ నాయకులు ఉండవల్లి కోటేశ్వరరావు దాసరి వెంకటేశ్వర్లు కొండవీటి గోపికృష్ణ నూతలపాటి వెంకట సుబ్బారావు మండటి ఫణి పాల్గొని జయప్రదం చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



## మాజీమంత్రి కాసు గృహంలో నూతన సంవత్సర వేడుకలు

నరసరావుపేట టౌన్,జనవరి 1 ప్రభాతవార్త : :మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి గృహంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి కాసు అభిమానులు, ఆత్మీయులు కాసు కృష్ణారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.11వ వార్డు నుండి మాజీ కౌన్సిలర్ వేలూరు సుబ్బారెడ్డి బైక్ ర్యాలీ గా కాసు గృహానికి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కాసు మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సుఖ సంతోషాలతో రైతులు అందరూ పాడి పంటలతో ఉండాలని కోరుకున్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు విందుని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కపలవాయి శివప్రసాద్, 157 కరిముల్లా, షేక్. ఫరీద్, పొట్టి ఆంజనేయులు, యన్నం రాధ కృష్ణ రెడ్డి, కొవూరి మోహన్, పదాల చక్రారెడ్డి, పల్లకి అంజనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారుల నూతన సంవత్సర వేడుకలు

నరసరావుపేట క్రైమ్,జనవరి 1 ప్రభాతవార్త : : స్థానిక ప్రకాష్ నగర్ లోని ఎమ్మెల్యే డాక్టర్



చదలవాడ అరవింద బాబు స్వగృహం వద్ద బుధవారం అర్ధరాత్రి నరసరావుపేట డిఎస్పి హనుమంతరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు కేక్ కట్ చేసి పోలీసు అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం మరింత మెరుగ్గా పోలీసు అధికారులు పనిచేసి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఫిరోజ్, సిహెచ్. ప్రభాకర్ రావు, ఏంవి. సుబ్బారావు, లోకనాథం, ఎస్ఐలు పాల్గొని ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపారు.

## నకరికల్లులో నూతన సంవత్సర సందడి

నకరికల్లు,జనవరి 1 ప్రభాతవార్త :: నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకుని నకరికల్లు మండలంలో గురువారం సందడి నెలకొంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య నాయకత్వంలో భారీగా వేడుకలను నిర్వహించారు.



కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పట్ల సంతోషం తెలియజేస్తూ భారీ కేకును కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్యను పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలోనూ ప్రగతిని సాధిస్తుందన్నారు. 2025 ఏడాది ప్రజలకు సంక్షేమ పాలనను అందించారని పేర్కొన్నారు. భగవంతుని దయతో, కూటమి ప్రభుత్వ పాలనతో నూతన సంవత్సరం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సుఖ సంతోషాలను అందించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కూటమ నియోజకవర్గ, మండల,గ్రామ,వార్డు స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంగోలు గిత్తల బలప్రదర్శనలో యజమానులకు బహుమతి ప్రదానం

నరసరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త :: నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో డిసెంబర్ 25 31 వరకు నిర్వహించిన అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దులు బల ప్రదర్శన కార్యక్రమం విజయవంతం అయ్యింది. సభా కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు కొల్లి



బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు రైతులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని తిలకించడానికి వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుండి దాదాపు 150 జతలు రావడం జరిగింది. ఏడు రోజులు జరిగిన పోటీలను తిలకించేందుకు వేలాదిమంది రైతులు ప్రజలు తరలివచ్చారు. పోటీలలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుగుప్తా, కపలవాయి విజయకుమార్, కొల్లి బ్రహ్మయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## పట్టణంలో వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు

నరసరావుపేట టౌన్, జనవరి 1 ప్రభాతవార్త :: పట్నంలోని పదో వార్డులో గురువారం సేవా కార్యక్రమాలు జరిగాయి. మాజీ వైయస్సార్సీపి మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ మాగులూరు రమణారెడ్డి నాయకత్వంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలను నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. నూతన సంవత్సరం ప్రారంభం రోజున ఈ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉందన్నారు. వృద్ధాశ్రమాలలో నూతన దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా వార్డుల్లో నిర్వహించే కార్యక్రమాలకు సహకరిస్తున్న వైయస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు జిల్లా



వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి ద్విచక్ర వాహన ర్యాలీతో పదో వార్డ్ నుండి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. సేవా కార్యక్రమాలలో పార్టీ నాయకులు దేవరపల్లి అంకిరెడ్డి, వీరారెడ్డి,వెంకటేశ్వర్లు, బాబు యాదవ్, కాంతారావు, పెద్దిరెడ్డి, శిలారు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నరసరావుపేట,జనవరి 1 ప్రభాతవార్త :: పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో గురువారం జనవరి 1 వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలతో పాటు పట్టణంలోని వివిధ వార్డుల్లో నుండి నాయకులు, కార్యకర్తలు వేడుకల్లో పాల్గొన్నారు. భారీ కేకులను ఏర్పాటు చేసి కట్ చేశారు. వందలాదిగా హాజరైన పార్టీ శ్రేణులకు మిఠాయిలను పంచిపెట్టారు. డాక్టర్ గోపిరెడ్డి ని



పూలమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పార్టీ శ్రేణులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 2026 నియోజకవర్గంలో పాటు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు, వారి కుటుంబాలకు సుఖ సంతోషాలను అందించాలని త్రికోటేశ్వర స్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు. రైతాంగానికి పంటల గిట్టుబాటు ధరలు రావాలన్నారు. వ్యాపారులు, మహిళలు యువత తమ,తమ రంగాలలో అభివృద్ధిని సాధించాలని తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గత ఏడాది ప్రజా సమస్యల పరిష్కారంపై ఎన్నో ఉద్యమాలు నిర్వహించామన్నారు. ప్రజా ధనంతో నిర్మించిన మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకోవడానికి కోటి సంతకాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామని తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతర పోరాటం చేస్తుందని తెలిపారు. జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులతో పాటు సోషల్ మీడియా కార్యకర్తల పైన ఎన్నో అక్రమ కేసులు పెట్టారని, ధైర్యంగా వాటిని ఎదుర్కొని ప్రజల వెంట ఉన్నామని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## 'ఘనంగా 'వార్త' న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

చిలకలూరిపేట, జనవరి 1, ప్రభాతవార్త: 'వార్త' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంగా ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెల్లూరు సదాశివరావు,



చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, చిలకలూరిపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాది మదనమోహన్, నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మున్సిపల్ తెలుగుదేశం పక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, దేశం పార్టీ నాయకులు తూబాటి శ్రీహరి రావు, గట్టినేని రమేష్, షేక్ జమాల్ బాషా, చిలకలూరిపేట వార్త ఆర్సీ ఇన్చార్జి. స్టాఫ్ రిపోర్టర్ దండా గోపి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎంపి కృష్ణదేవరాయలును కలిసిప భాజపా నేతలు

చిలకలూరిపేట, జనవరి 1, ప్రభాతవార్త: నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలును నరసరావుపేట చిలకలూరిపేట నియోజకవర్గం నుండి నరసరావుపేట పార్లమెంట్



సభ్యులు క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చిలకలూరిపేట భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు పల్నాడు జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్ జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు చిలకలూరిపేట పట్టణ ఉపాధ్యక్షులు కోట చంద్ర నాయుడు మైనారిటీ మోర్చా పట్టణ అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ వంకాయలపాటి వంశీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌ను కలిసిన నేతలు



చిలకలూరిపేట, జనవరి 1, ప్రభాతవార్త: 2026 నూతన సంవత్సర సందర్భంగా శాసన మండలి సభ్యులు మరి రాజశేఖర్‌కు శుభాకాంక్షలు తెలియపరిచేందుకు చిలకలూరిపేట నియోజకవర్గం నుండి అలాగే గుంటూరు పల్నాడు జిల్లాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు సోమేపల్లి మర్రి కుటుంబాల అభిమానులు వేలాదిగా తరలివచ్చి నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు . కేకులు తినిపించుకుంటూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ,అభిమానులు ఏర్పాటు చేసిన బ్యానర్లతోటి లైటింగ్ తోటి ఆ ప్రాంతమంతా సందడి సందడిగా మారింది.

## తిమ్మాపురం వద్ద రోడ్డు ప్రమాదం: ఒకరి మృతి, ఐదుగురికి గాయాలు

యడ్లపాడు, జనవరి 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సమీపంలో గల తిరుమల కాటన్ కంపెనీ వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు.అసలేం జరిగిందంటే? తిమ్మాపురం సమీపంలో ముగ్గురు పాదాచారులు రోడ్డుపై నడిచి వెళ్తుండగా, అదే సమయంలో వేగంగా వస్తున్న ఒక కారు వారిని గమనించింది. పాదాచారులను ఢీకొట్టకుండా తప్పించబోయిన క్రమంలో, కారు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులతో పాటు, రోడ్డుపై వెళ్తున్న ముగ్గురు పాదాచారులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి.వైద్యం మరియు మృతి ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న మరికొందరిని మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించారు. దురదృష్టవశాత్తూ, చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒక వ్యక్తి ప్రాణాలు విడిచారు. ప్రస్తుతం మిగిలిన బాధితులు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## నూతన సంవత్సరంప్రజా సమస్యల పరిష్కారోత్సవం కావాలి

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాధాకృష్ణ

చిలకలూరిపేట, జనవరి 1, ప్రభాతవార్త: చారిత్రక ప్రసిద్ధిగాంచిన చైతన్యానికి ప్రతీకైన ఎడ్లపాడు మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేంతవరకు ప్రజల పక్షాన పోరాడుతామని ఎడ్లపాడు మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. 2026 నూతన సంవత్సర వేడుకలు స్థానిక ఎర్ర చెరువులోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకల లో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి




సాగి మల్లికార్జునరావు షేక్ బాజీ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కళ్యాణం రాఘవయ్య నియోజకవర్గం కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు పేరేచర్ల రాఘవ రాజు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు తో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపిగా వ్యవహరిస్తున్న బాబు జగన్ పవన్ లకు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని ప్రజల పక్షాన పోరాడే శక్తిగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు రెడ్డెం నర్సిరెడ్డి సాగి మల్లికార్జున్ రావు షేక్ బాజీ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కళ్యాణం రాఘవయ్య నియోజకవర్గ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు పేరేచర్ల రాఘవ రాజు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ బీసీ నాయకులు పి చిదంబరం ఉప్పాల వెంకట స్వామి తాళ్లూరి రామారావు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శులు షేక్ అక్బర్, పఠాన్ అబ్దుల్లా కాంగ్రెస్ నాయకులు పోపూరి హరిబాబు, షేక్ బాషా, షేక్ మస్తాన్ వలి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### 'స్వర్ణ నరసరావుపేట 2047' బులెటిన్ ఆవిష్కరణ

నరసరావుపేట టౌన్, జనవరి 1 ప్రభాతవార్త : పట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, పార్టీ నాయకులతో కలిసి భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అర్ధరాత్రి నుండి టపాసులు పేల్చి 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. వివిధ మండలాలు, వార్డుల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టారు. రెవిన్యూ,పోలీస్,మున్సిపల్, ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల



ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది పూల బొకేలు, మిఠాయిలతో ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మండ లంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ పై వేంచేసి ఉన్న త్రికోటేశ్వర స్వామిని ఎమ్మెల్యే దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షి ం చారు. నూతన ఏడాది అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. వేడుకల్లో పాల్గొన్న నాయకులు కార్యకర్తలకు ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. స్వర్ణ 2047 పుస్తకావిష్కరణ చేసిన ఎమ్మెల్యే,ఆర్డీవో.. నరసరావుపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని మరియు గత నెలలో (2025 డిసెంబర్) చేపట్టిన వివిధ ప్రజాహిత కార్యక్రమాలను ప్రతిబింబించే డిసెంబర్ 2025 బులెటిన్ ను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, నరసరావుపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. మధులతతో కలిసి అధికారికంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక యంగ్ ప్రొఫెషనల్ పి. వెంకటరావు, మరియు సివిఏపియూ (కాన్స్టిట్యూయన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్) బృందం సభ్యులు పాల్గొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో యువ నిపుణుల భాగస్వామ్యం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## మాచర్ల తండ్రిసన్నిధిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మాచర్ల, జనవరి 1 ప్రభాతవార్త: మాచర్ల తండ్రి సన్నిధి ప్రార్థనా మందిరంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ బి.సామ్యేల్ రాజు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బుధవారం అర్ధరాత్రి వరకు ప్రార్థనలు నిర్వహించారు. గురువారం ఉదయం నూతన సంవత్సర ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా దైవజనులు సామ్యేల్ రాజు మాట్లాడుతూ నూతన సంవత్సరమనే దయాకిరీటం దేవుడు అనుగ్రహించాడని, దేవుని ఉపదేశాన్ని క్రైస్తవ విశ్వాసులకు అందించారు. పాత స్వభావాన్ని, చెడును వదిలేసి నూతన సంవత్సరంలో నూతన స్వభావాన్ని, క్రీస్తు మనస్సును ధరించుకొని దేవుని అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. దేవుని శక్తిని, దేవుని ఆత్మను పొందుకున్న వారు చెడు మీద విజయాన్ని సాధిస్తారన్నారు. మంచి మార్గంలో పయనించి అనేకులకు ఆదర్శప్రాయంగా దేవుని భక్తులు నిలిచారన్నారు. కార్యక్రమానికి ముందుగా విశ్వాసులు స్తుతి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో భాగంగా 'తాగుడు నుంచి విడుదల పొందుకోవడం' స్కిట్‌ను ప్రదర్శించారు. నూతన సంవత్సర వాగ్దానాలను తీసుకొని దైవజనుల చేత ఆశీర్వాద ప్రార్థన చేయించుకున్నారు. అనంతరం మందిరానికి వచ్చిన వారికి ప్రేమవిందు ఏర్పాటు చేశారు. సంవత్సరంలో మొదటిరోజు దేవుని మందిరంలో గడపటం సంవత్సరమంతా సంతోషాన్ని, ఆనందాన్ని ఇస్తుందని విశ్వాసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘస్తులు, పలు గ్రామాల నుంచి వచ్చిన విశ్వాసులు పాల్గొన్నారు.





## టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



మాచర్ల, జనవరి 1 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బ్రుంగా రమణారావు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదార్‌సాహెబ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. నూతన సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరికొత్త ఉత్సాహంతో ప్రగతి సాధిద్దాం: ఎమ్మెల్యే

మాచర్ల, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరంలో సరికొత్త నూతన ఉత్సహంతో ఆర్థిక ప్రగతివైపు ప్రజలందరూ ప్రయాణించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకాంక్షించారు. గురువారం పట్టణంలోని వీవీఎన్ గార్డెన్‌లో జరిగిన నూతన సంవత్సర వవేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా నెహ్రూనగర్ వీవీఎన్ గార్డెన్‌కు చేరుకున్నారు. వేడుకల్లో భాగంగా భారీ కేకును కట్ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలకు, అధికారులకు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు ఆయన అభివాదం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్లడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గతేడాది ఏడు వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించిందన్నారు. తద్వారా కుప్పంతో సమానంగా నియోజకవర్గం ప్రగతి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే పల్నాడులో ఫ్యాక్షన్ రూపుమాపవచ్చన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







## మధుబాబు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు



మాచర్ల, జనవరి 1 ప్రభాతవార్త: పట్టణంలోని నెహ్రూనగర్ 1వ లైన్‌లో చిరుమామిళ్ల మధుబాబు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. వీవీఎన్ కల్యాణ మండ పంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డిని కలిసి మధుబాబు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నరసరావుపేటలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు మధుబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. తనకు పూడా ఛైర్మన్ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఫైనాన్స్ వ్యాపారులు

కారంపూడి, జనవరి 1 ప్రభాతవార్త: 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఫైనాన్స్ అసోసియేషనన సభ్యులు గురువారం సీఐ టి.శ్రీనివాసరావు, ఎస్సై వాసులను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఐ, ఎస్సైలను సన్మానించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చేస్తున్నారని వారు అన్నారు. కార్యక్రమంలో ఆటో అండ్ ఎంప్లాయిస్ ఫైనాన్స్ అధ్యక్షులు బొగ్గారపు శ్రీనివాసరావు, సన్నిధి శ్రీను, ముచ్చర్ల రామకోటేశ్వరరావు, భట్రాజు, కోనేటి నాగయ్య ఉన్నారు.



## మిర్చి లోడు వాహనం బోల్తా: ఇద్దరు మృతి, పలువురికి గాయాలు

కారంపూడి, జనవరి 1 ప్రభాతవార్త: మిర్చిలోడుతో వెళ్తున్న ఆటో బోల్తా పడి ఇరువురు మృతి చెందగా, పలువురికి గాయాలైన సంఘటన మండలంలోని బ్రహ్మనాయుడు కాలనీ సమీపంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఒప్పిచర్ల గ్రామానికి చెందిన కొందరు ముఠాగా ఏర్పాటు చేసుకొని మిర్చిని లారీలకు లోడు చేయడానికి వెళ్తుంటారు. ఈ నేపథ్యంలోనే మిర్చిలోడు చేసుకొని వస్తుండగా బ్రహ్మనాయుడు కాలనీ శివారులో బొలారో రివర్స్ చేస్తుండగా సమీపంలోఓ 15 అడుగుల లోయలో పడిందింది. మొగిలి సైదులు, షేక్ షమీమ్ అక్కడికక్కడే మృతి చెందారు. కాంట్రగుంట గోపి, సిద్ధు, పాలకీర్తి శ్రీవెంకటేష్, శ్రీనాథ్, మహేష్, వీరాంజిలకు గాయలయ్యాయి. చికిత్స కోసం కారంపూడిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. ఎస్సై వాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






**కుటుంబాల్లో విషాద ఛాయలు:** పొట్టకూటి కోసమని కూలీ పనులకు వెళితే చనిపోయి వచ్చారని సైదులు, షమీమ్ కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. మరికొద్ది గంటల్లోనే నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సమయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే 'కన్నా'

సత్తెనపల్లి, జనవరి 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ వినాయక స్వామి దేవస్థానం నందు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజా వేదికలో ఘనంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు ప్రభుత్వ అధికారులు. సూపర్ సిక్స్ హామీలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం 18నెలల పాలనలో అభివృద్ధి, సంక్షేమం, సూపరిపాలనలన,ప్రజా సేవలో కూటమి ప్రభుత్వంకొత్త సంక్షేమ పథకాలు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు2026 సంవత్సరంలో శ్రీకారం చుడతాం.మెరుగైన పాలన దిశగా కూటమి ప్రభుత్వం,నూతన సంవత్సరంలోను అదేవిధంగా అభివృద్ధి పనులు చేస్తాంపేదరికం లేని సమాజం, సంపద సృష్టి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలతో అన్నింటిలో విజయం.. సాధించాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే కన్నా పేర్కొన్నారు.





# పల్నాడు జిల్లా వార్త



## ఘనంగా 'వార్త' 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

వినుకొండ,జనవరి1,ప్రభాతవార్త: వార్త జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు,డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావులు పట్టణంలోని కొత్తపేట నందు గల చీఫ్‌విప్,డీసీసీబీ కార్యాలయాల నందు





గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీ.వీ,మక్కెన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న వార్త జాతీయ దినపత్రిక పాఠకుల మన్ననలు పొందిందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో వార్త ఆర్సి ఇంచార్జ్ పారెళ్ళ రమేష్ ఆధ్వర్యంలో పత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నూతన ఏడాది క్యాలెండరు ఆవిష్కరించడం ఆనందంగా ఉందని వార్త యాజమాన్యానికి,విలేకరులకు,సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్సి ఇంచార్జ్ పారెళ్ళ రమేష్, మండల విలేకరులు మస్తాన్‌నాయక్,బాబునాయక్,వెంకటరెడ్డి,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'వార్త' యాజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు : తహశీల్దార్

యడ్లపాడు, జనవరి 1, ప్రభతావార్త : వార్తా సేకరణలోను నిబద్ధతతో నిజాయితీగా వ్యవహరించే వార్త పాత్రికేయులకు మరియు ప్రేక్షకుల మనోభావాలకు అనుగుణంగా అనుసరిస్తున్న పత్రిక



యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అని తహశీల్దార్ జె విజయశ్రీ పేర్కొన్నారు. నూతన సంవత్సరం ప్రారంభ సందర్భంగా వార్త దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను అమె గురువారం తహశీల్దార్ కార్యాలయంలో అవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగించారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ అనురాధ, అర్ఐ సుబ్బారావు, కార్యాలయ సిబ్బంది, విఅర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.


## రెవెన్యూ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచటమే లక్ష్యం : తహశీల్దార్


యడ్లపాడు, జనవరి 1, ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజలు మరియు రైతులకు రెవెన్యూ పరంగా అందించే సేవలను వారికి అందుబాటులోకి తీసుకువచ్చి వారి సమస్యలను పరిష్కరించే విధంగా అందరూ చొరవ చూపాలని తహశీల్దార్ జె విజయశ్రీ పేర్కొన్నారు. కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్‌చేసి ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం అంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం యొక్క రాష్ట్ర పల్నాడు జిల్లా మరియు మండలాలకు సంబంధించిన నూతన సంవత్సర గోడ ప్రతులను అవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ ఎన్ అనురాధ, ఎపివిఅర్‌వో అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కెవి చారి, గ్రామ రెవెన్యూ అర్ఐ సుబ్బారావు, గ్రామ రెవెన్యూ విఅర్‌వోలు, సహాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

యడ్లపాడు, జనవరి 1, ప్రభాతవార్త : నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని ప్రధాన దేవాలయాలతోపాటు బోయపాలెం గ్రామంలో ఉన్న శ్రీ హరిహర క్షేత్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, పార్వతీదేవి అమ్మవార్లను, శ్రీ శ్రీతారామాలయ దేవస్థానంలోను దేవతామూర్తులను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. భక్తులు తెల్లవారుజాము నుండే విచ్చేసి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు శివాలయాలు మరియు శ్రీ షిరిడీసాయి బాబా దేవాలయాలలో భక్తులు ప్రత్యేకపూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువజాము నుండే ప్రత్యే అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అయా దేవాలయాల పరిధిలో ప్రత్యేక ఏర్పాట్లు గావించారు.







## నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికిన మండల వాసులు

యడ్లపాడు, జనవరి 1, ప్రభాతవార్త : 2025 పాత సంవత్సరానికి గుడ్‌బై చెపుతూ 2026వ సంవత్సరాన్ని ఘనంగా స్వాగతం పలుకుతూ పలు గ్రామాలలో అనందోత్సవాలతో హోరెత్తించారు. గ్రామాలలో బుధవారం రాత్రి నుంచే మహిళామణులు పాత సంవత్సరానికి గుడ్‌బై చెపుతూ నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలుపుతూ వారి భావాలను ముగ్గుల రూపంలో సుందరంగా తీర్చిదిద్దారు.




గ్రామాలలో అర్ధరాత్రే నూతన సంవత్సరం అరంభంకాగానే ఒకరికి ఒకరు అలింగనం చేసుకుంటూ అనందాలను వెలిబుచ్చారు. నూతన సంవత్సరం ఉదయం నుండే ఎవరికి వారు వారి ఇష్టదైవాల దేవాలయాలకి కుటుంబ సమేతంగా వెళ్ళి దైవదర్శనాలు నిర్వహించారు. భక్తులు దేవాలయాలకు భారీగా తరలివచ్చి గడచిన పాత సంవత్సరపు చెడులను తొలగించి నూతన సంవత్సరం అనందోత్సవాలతో సాగిపోవాలని పలువురు దేవుడిని ప్రార్ధించటం జరిగిందని తెలుపుతున్నారు.

## కోలాహలంగా నూతన సంవత్సవ వేడుకలు

వినుకొండ,జనవరి1,ప్రభాతవార్త: పట్టణంలోని కొత్తపేట నందు గల ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు కార్యాలయాల్లో 2026 నూతన ఏడాది వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,కూటమి నేతలు,వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు,కులసంఘాలు,వలు అసోసియేషన్లుకు చెందిన నాయకులు వేలాదిగా తరలి రావడంతో జీ.వీ,మక్కెన కార్యాలయాలు,గృహాల వద్ద పండగ వాతావరణం నెలకొంది. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, కరచాలనం,ఆలింగనం చేసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. పూలమాలలు, గజమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించి,సన్మానించి అభిమానాన్ని చాటుకు న్నారు. నేతలు,కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్‌లు చేసి నాయకులు,కార్యకర్తలకు నేతలు పంపిణీ శుభాకాంక్షలు చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి కావాలని నూతన ఏడాది ప్రతి ఒక్కరికీ మధురమైన జ్ఞాపకాలు మిగల్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు,క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు,బూత్ కన్వీనర్లు, మహిళా నాయకులు,ప్రజానీకం పాల్గొన్నారు.









**కేంద్ర సహకార బ్యాంకు నందు...**
డీసీసీబీ ఛైర్మన్ మక్కెన గుంటూరు పట్టణం కేంద్ర సహకార బ్యాంకు నందు జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో బ్యాంకు అధికారులు,సిబ్బందితో కలసి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నూతన ఏడాదిలో సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు కలగాలని,రైతులకు పంటలు బాగా పండి మేలు జరగాలని,రాష్ట్రం వ్యవసాయం తదితర రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

**త్రికోటేశ్వరస్వామి ఆలయంలో పత్యేక పూజలు....**పట్టణంలోని పెద్ద శివాలయం తదితర ఆలయాల్లో జీ.వీ,మక్కెన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డీసీసీబీ ఛైర్మన్ మక్కెన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయంలో నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలసి కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**మాజీ ఎమ్మెల్యే బొల్లా ఆధ్వర్యంలో......**వైకాపా వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు బొల్లాను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ,మండలాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యూఇయర్ వేడుకలు

సత్తెనపల్లి, జనవరి 1, ప్రభాతవార్త: నూతన సంవత్సరం సందర్బంగా గురువారం ఉదయం సీనియర్ న్యాయవాదులు, గురు సమానులు అనుమోలు జయరామ్, సయ్యద్ అబ్దుల్ రహీమ్, మర్రి వెంకట సుబ్బారెడ్డి లను కలిసి శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాది, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్ తదితరులు.



## తిరుమల నిజరూప అలంకరణలో వడ్డవల్లి శ్రీవారు



సత్తెనపల్లి, జనవరి 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలో కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న శ్రీ రామాలయ,శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో ధనుర్మాసంలో భాగంగా 17వ రోజు సందర్భంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని నిజరూప స్వర్ణభరణాల తో అలంకరణ చేశారు.. స్వామివారిని చూసి తిలకించేందుకు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీరామచంద్రమూర్తిని ప్రత్యేక అలంకరణ చేశారు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు

## నవనీత అలంకరణలో శ్రీనివాసుని దర్శనం



సత్తెనపల్లి, జనవరి 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస పూజలో భాగంగా 17 వ రోజు శ్రీవారిని నవనీత అలంకరణతో దర్శనమిచ్చారు శ్రీవారిని దర్శించిన భక్తులు పరి విధాలుగా కీర్తించారు దేవాలయానికి విచ్చేసిన భక్తులకు అర్చక స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు

## వైసిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

సత్తెనపల్లి, జనవరి 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. నియోజకవర్గంలోని పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి గారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దంపతులు



పెదకూరపాడు: జనవరి 1, ప్రభాతవార్త: విజయవాడ రాజ్ భవన్ లో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దంపతులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి దేవాలయ విశేషాలు గురించి వివరించి వారిని దేవాలయానికి ఆహ్వానించారు. పంచరామ క్షేత్రంలో ప్రధమమైన శ్రీ అమరేశ్వర స్వామి ఆలయం విశిష్టత గురించి వివరించారు.

## వైద్య సిబ్బందికి ఆరోగ్య భద్రత నూతన సంవత్సరంలో సంకల్పం కావాలి: శిఖా శాంసన్

క్రోసూరు, జనవరి 1, ప్రభాతవార్త: ప్రజారోగ్య భద్రతకు వైద్య సిబ్బంది కృషి చేయాలని, దీంతోపాటు ప్రజల ఆచార వ్యవహారాలు, జీవనశైలిలో సమగ్ర మార్పు రావాలని ఆరోగ్య విస్తరణ అధికారి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్రోసూర్ తాలూకా యూనిట్ అధ్యక్షులు, పల్నాడు జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారుల సంఘం అసోసియేట్ అధ్యక్షులు శిఖా శాంసన్ ఆకాంక్షి ంచారు. ఈ దిశగా అందరూ నూతన సంవత్సరం సందర్భంగా సంకల్పం తీసుకోవాలని శాంసన్ విజ్ఞప్తి చేశారు గురువారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సిబ్బంది ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు వ్యాధుల బారిన పడిన రోగుల ముఖాల లో చిరునవ్వే వైద్య సిబ్బంది లక్ష్యం కావాలని, రోగులకు సేవ చేయటం వైద్య సిబ్బందికి లభించిన ఒక మహత్తర అవకాశంగా భావించాలని శాంసన్ సూచించారు.



### అచ్చంపేట మండల నవయుగ ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

అచ్చంపేట, జనవరి 1, ప్రభాతవార్త: అచ్చంపేట మండల నవయుగ ఆర్ఎంపి మరియు పి.ఎం.పి డాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ మామిళ్ళపల్లి మధుసూదనరావు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్‌కే అబ్దుల్లా, వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కే సైదా, సెక్రటరీ జి. శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రటరీ పి. సునీల్ కుమార్, ట్రెజరార్ వి. శ్రీనివాసరావు, సబ్ ట్రెజరార్ కె. మల్లికార్జునరావు పాల్గొన్నారు. అలాగే సింగరపు వెంకటేశ్వరరావు, పి. సాంబశివరావు, టి. శ్రీనివాసరెడ్డి, జె. మోహనరావు, పి. వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.



## విద్యుత్తు అదనపులోడు క్రమబద్ధీకరణకు రాయితీ

**రేపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:** విద్యుత్ సర్వీసుకు అదనపు లోడు ఉంటే రాయితీ ప్రాతిపదికన క్రమబద్ధీకరించుకునేందుకు ఏపిఎస్పిడిసిఎల్ 50 శాతానికి పైగా రాయితీ అవకాశం కల్పించేలా నిర్ణయించింది. గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఈ అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చారు. మార్చి 1వ తేదీ నుంచి డిసెంబరు 31వ తేదీ వరకు వినియోగానికి అవసరమైన కిలోవాట్ ప్రాతిపదికన విద్యుత్ లోడును క్రమబద్ధీకరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 1 కిలో వాట్ విద్యుత్ లోడ్ పొందాలంటే రూ.2250 చెల్లించాల్సి ఉండగా రాయితీ కారణంగా రూ.1000 చెల్లిస్తే సరిపోతుంది. అదే విధంగా 2 కిలో వాట్స్ విద్యుత్ లోడుకు రూ.4450కు బదులు రూ.2 వేలు, 3 కిలో వాట్స్ లోడుకు రూ.6650కు బదులు రూ.3 వేలు, 4 కిలో వాట్స్ విద్యుత్ లోడుకు రూ.8850కు బదులు రూ.4 వేలు, 5 కిలో వాట్స్ లోడుకు రూ.11050కు బదులు రూ.5 వేలు చెల్లించేలా రాయితీలను ఏపిఎస్పిడిసిఎల్ ప్రకటించింది.

# బాపట్ల జిల్లా వార్త



## ధనుర్మాస పూజలు

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 1, ప్రభాతవార్త:** మండలంలోని పలవరం శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో గురువారం ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. వేణుగోపాల స్వామికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను అర్చకుడు దీవి రఘునాథ చక్రవర్తి నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవదర్శనం చేసుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జె.సాంబశివరావు, కె.భాస్కర వెంకటరమణ, వి.కోటేశ్వరరావు, దీపాలవాసు, జి.బాబూరావు, కె.నరసింహారావు, వందలూరి సత్యనారాయణ, సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.



## నిజాలను నిర్భయంగా ప్రచురించే పత్రిక వార్త

**బాపట్ల, జనవరి1, ప్రభాతవార్త :** నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బాధితుల పట్ల అండగా ఉంటూ నిరంతరం వార్తా కథనాలను ప్రచురిస్తున్న పత్రిక వార్తా జాతీయ పత్రిక అని బాపట్ల నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు కొనియాడారు. 2026 నూతన సంవత్సర వార్తా క్యాలెండర్‌ను నూతన సంవత్సరం సందర్భంగా ఆయా పార్టీల నాయకులు గురువారం అధికారులు ఆవిష్కరించారు. పత్రికా రంగంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన వార్తా రాబోయే రోజుల్లో మరింతగా మంచి కధనాలను ప్రచురిస్తూ బాధితుల పట్ల నిలవాలని రాజకీయ నాయకులు ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్లవార్తా ఇన్‌చార్జ్ కోటి ఉమామహేశ్వరరావు, పిట్లలవానిపాలెం విలేకరి కె.సుబ్రమణ్యేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మందపాటి అండ్రేయ, సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, గిరిజారాణి, తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజలందరూ సుఖంగా ఉండాలి

### ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**బాపట్ల, జనవరి1ప్రభాతవార్త:** పాడిపంటలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖంగా ఉండాలని బాపట్ల శాసన సభ్యులు, వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, ప్రభుత్వ అధికారులు అభిమానులు, కార్యకర్తల మధ్య గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య భారీ కేకును కట్‌చేసారు. ఉదయం నుంచే నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేగేశనకు పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో, దుశ్శాలువాలతో పాటు ఎమ్మెల్యే పిలుపు మేరకు సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వేగేశన నరేంద్రవర్మ భారీ కేకును కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 ప్రజలందరూ సుఖసంతోషాలతో సంపన్నవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు. మీరుకోరుకున్న విజయతీరాలను అధిరోహించి మీమీ రంగాలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. నూతన వరవడితో జీవితంలో మంచి అశయాలతో ముందుకుసాగాలన్నారు. చెడును వదిలి మంచి వైపు ప్రజలందరూ అడుగులు వేయాలన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు. పార్టీమీద, తన మీద అభిమానంతో బాపట్ల నలుమూలల నుంచి తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.



## విభిన్న రంగాలలో ప్రజలు అభివృద్ధి చెందాలి

### రాజకీయవేత్త మోపిదేవి శ్రీనివాసరావు

**రేపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయవేత్త



మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. గురువారం నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా వ్యక్తిగత కార్యాలయం వద్ద 60 కిలోల కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రారంభాన్ని ప్రముఖ పర్వదినంగా జరుపుకోవటం విశేషమన్నారు. కొందరు దేవాలయాలకు, మరి కొందరు చర్చిలకు, ఇంకొందరు మసీదులకు వెళ్ళి భక్తి భావాన్ని చాటుకోవడం అభినందనీయమని ఆయన తెలిపారు. అందరూ బాగుండాలని అందులో మనమూ ఉండాలనే సదుద్దేశ్యంతో పూజలు, ప్రార్థనలు, నమాజులు చేస్తుంటారని నూతన సంవత్సర పర్వదినానికి అంతటి ప్రాధాన్యత ఉందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. అదే విధంగా ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పరిపాలనా విధానం అస్తవ్యస్థంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2004వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన తీరు చిరస్థాయిగా ప్రజల మదిలో నిలిచిపోయిందని ఆయన గుర్తు చేశారు. ఆయా వర్గాల సంక్షేమం కోసం పరిపాలన అందించిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందన్నారు. ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి అభివృద్ధికి శ్రీకారం చుట్టి సత్ఫలితాలు సాధించారని మోపిదేవి శ్రీనివాసరావు కొనియాడారు. ప్రస్తుత పాలకుల పరిపాలనలో కక్షలు, కార్పణ్యాలతోనే అభివృద్ధి ఇమిడిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా పతినిధులు, ప్రజల మధ్య చక్కటి అనుబంధం కొనసాగాలన్నారు. అధికారంలో ఉన్నాం కదా అని ప్రతిపక్షాలను చులకన భావంతో చూడటం ఎంతవరకు సమంజసమో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు నిస్పక్షపాతంగా రేపల్లె నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2026 సంవత్సరంలో రేపల్లె నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పరస్పరం సహాయ సహకారాలు అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధుల పనితీరును నిశితంగా ప్రజలు గమనిస్తుండాలని మోపిదేవి శ్రీనివాసరావు సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బేతపూడి కోటేశ్వరరావు, దామెర్ల రాజారావు, కె.సజ్జనరావు, పి.అర్జునరావు, చదలవాడ శ్రీనివాసరావు, జ్యోతి రాజు, కట్టుపల్లి కిరణ్, కిషోర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం వేలాది మందికి విందు భోజనం ఏర్పాటు చేశారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో మెలగాలి

### మాజీఎమ్మెల్సీ అన్నం సతీష్

**బాపట్ల, జనవరి 1, ప్రభాతవార్త:** బాపట్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, స్వేచ్ఛగా ఉండాలని భారతీయ జనతాపార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు



, మాజీశాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. పట్టణంలో ఆయన స్వగృహంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను నియోజవకర్గ స్థాయిలో పార్టీలకు అతీతంగా అభిమానులు, కార్యకర్తలు, నాయకుల, పలు శాఖల అధికారుల మధ్య అంత్యత వైభవంగా నిర్వహించారు. తొలుత భారీ కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండటంతో పాటు ఆర్ధిక అభివృద్ధి చెందే విధంగా నూనతసంవత్సరంలో కొత్త అలోచనలతో స్వేచ్ఛగా బతికేవిదానాన్ని కొనసాగించాలన్నారు. ప్రజలుకు ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించడానికి తాను కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. తాను ప్రత్యక్షంగా రాజకీయాల్లో లేకపోయినప్పటికి తన పై ఉన్న అభిమానంతో భారీగా తరలి వచ్చిన అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. పలువురు నాయకులు అన్నం సతీష్‌ను గజమాలతో ఘనంగా సన్మాని ంచారు. జిల్లా కేంద్రంగా ఉన్న బాపట్లలో సమస్యలు లేని బాపట్లగా తీర్చిదిద్దడం కోసం వివిధ శాఖల అధకారులు కృషి చేయాలని, ప్రజలందరూ కూడా అధికారులకు సహకరించా వారి వారి పనులను అధికారులతో సమన్వయం చేసు కుంటూ పరిష్కరించుకోవాలన్నారు. అన్నంకు శుభా కాంక్షలు తెలిపిన వారిలో మాజి మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రశాషరావు, బిజేపి జిల్లా పార్టీ అద్యక్షులు బంగారు బాబు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కాపు సంఘం నాయకులు, అభిమానులు, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వరికుప్ప దగ్ధం

**భట్టి ప్రోలు(రేపల్లె), జనవరి 1, ప్రభాతవార్త:** భట్టిప్రోలు మండలంలోని అద్దేపల్లికి చెందిన కౌలు రైతు కసుకుర్తి దుర్గారావుకు సంబంధించిన రెండు ఎకరాల వరి కుప్ప బుధవారం రాత్రి దగ్గమైంది. గుర్తు తెలియని వ్యక్తులు వరి కుప్పకు నిప్పంటించడంతో రూ.60 వేల నష్టం ఏర్పడింది. గురువారం బాధితుడు దుర్గారావు



ఫిర్యాదు మేరకు భట్టిప్రోలు ఎస్ఐ ఎం.శివయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, దొక్కు శ్రీనివాసరావు, యడ్ల జయశీలరావు, కనపర్తి రమేష్, కె.సాంబయ్య, కె.వెంకటేశ్వరరావు కె.బుల్లియ్య, కె.జైపాల్, పి.ఇర్మియ తదితరులు బాధితుడు దుర్గారావును పరామర్శించారు.

## 8న క్యాన్సర్ వ్యాక్సినేషన్

**రేపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:** పట్టణంలోని మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ హాలులో ఈ నెల 8వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్యాన్సర్ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహిస్తామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ వసంతం వీరరాఘవయ్య



తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9-16 సంవత్సరాల వయసు కలిగిన ఆడపిల్లలకు ఉచిత శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ విశిష్ట కృషి కారణంగా ఇంటర్నేషనల్ రోటరీ క్లబ్, గుంటూరు రోటరీ క్లబ్, గుంటూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల నిర్వహణలో రేపల్లె రెడ్ క్రాస్ ద్వారా ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్‌లు సంయుక్తంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 6 లక్షల 20 వేల మంది క్యాన్సర్ వ్యాధిన పడుతుంటే 3 లక్షల 48 వేల మంది చనిపోతున్నారని ఆయన తెలియజేశారు. సర్వైకల్ క్యాన్సర్ బారిన మహిళలు పడుతున్నారని 6 నెలల తేడాతో రెండు డోసులు అందిస్తే క్యాన్సర్‌ను నిర్మూలించవచ్చునని వీరరాఘవయ్య చెప్పారు. ఈ సమావేశంలో ఐఎంఎ అధ్యక్షుడు ఎన్.బి. రాజేంద్రప్రసాద్, ఎంసిఎ అధ్యక్ష కార్యదర్శులు కోగంటి రత్నాకర్, పర్చూరు శ్రీనివాసరావు, డాక్టర్ ముమ్మలనేని రమేష్, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ రామకృష్ణ, కరీముల్లా, వడ్లమాని రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**రేపల్లె, జనవరి 1, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా రేపల్లె నియోజకవర్గ ప్రజలకు మేలు జరగాలని కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.నాగబాబు అన్నారు. గురువారం పట్టణంలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుళ్ళూరు నారాయణ రావు, మనోహర్‌దాసు తది తరులు పాల్గొన్నారు. రేపల్లెలో శ్రీ వాసవీ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఆశ్రమం బాలికలకు బాక్సులు, నెలకు సరిపడా సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవీ ఆర్యవైశ్య మహిళా




సంఘం గౌరవాధ్యక్షురాలు పి.గౌరీరామకుమారి, అధ్యక్షురాలు సత్యవతి, కార్యదర్శి ఉషారాణి, కోశాధికారి మల్లేశ్వరి, పద్మజ, యామిని, కనకదుర్గ, రాధిక, మహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు, రేపల్లె నియోజకవర్గం టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్‌కు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. కేకు తినిపించారు. కార్యక్రమంలో జి.వి.నాగేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, పంతాని మురళీధర రావు, మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, సిఐ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గౌరవిస్తుంది

### పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజరీ సెక్రటరీ మల్లాది రామకృష్ణ

**చెరుకుపల్లి, జనవరి 1, ప్రభాతవార్త :** కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలు ఎప్పటికైనా తగిన ఘౌరమైన స్థానాలను కల్పిస్తాయని బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజరీ సెక్రటరీ మల్లాది రామకృష్ణ అన్నారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని బొలుసుల పాలెం లో స్థానిక నాయకులు కొనకాల రవి కిరణ్, డి సి చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి ఆధ్వర్యంలో కూటమి శ్రేణుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మల్లాది రామకృష్ణ మాట్లాడుతూ 20 సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి పని చేస్తే మండల పార్టీ అధ్యక్ష పదవి వరించిందని, నాలుగు సార్లు మండల పార్టీ అధ్యక్షుడిగా పార్టీ కోసం కృషి చేశానన్నారు. పార్టీ కోసం చేసిన కృషిని గుర్తించి బాపట్ల పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజరీ సెక్రటరీగా మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ గారు కేటాయించడం జరిగిందన్నారు. పదవుల కోసం పాకులాడకుండా పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ కూడా తగిన గుర్తింపును ఇస్తుంది అనడానికి తానే ఒక ఉదాహరణ అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. కొందరు కార్యకర్తలు పార్టీ అధికారంలోకి వస్తే ఒకరకంగా పార్టీ అధికారంలో లేకపోతే మరో రకంగా నడుచుకోవడం సమంజసం కాదని హితవు పలికారు. తన కేటాయించిన పదవికి తన శక్తి



వంచన కృషి చేస్తానని బాపట్ల పార్లమెంటరీ ఆఫీస్ సెక్రటరీ ఆరేపల్లి నాగ పార్వతి అన్నారు. తమకు పదవుల కేటాయించినందుకు మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ గారికి సోదరుడు శివ ప్రసాద్ గారికి ఇరువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లాది రామకృష్ణ, ఆరేపల్లి నాగ పార్వతిలను మరియు పట్టణ అధ్యక్షులు సొంటి సుబ్బయ్యను కొనకాల రవి కిరణ్, ఎం ఆర్ కే మూర్తి, మొఖ మాటం శ్రీనివాస్, దివి రాంబాబు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, గోగినేని వసుధ, మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు దృశ్యాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో కావూరు, ఆరుంబాక, చెరుకుపల్లి, గుల్లపల్లి నడింపల్లి, గూడవల్లి, కనగాల, బలుసుల పాలెం, చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి పార్టీ ల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**పొన్నూరు, జనవరి 1, ప్రభాతవార్త:** ప్రముఖ వైద్యురాలు, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణిని, డాక్టర్ కిరిటిని పలువురు



నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఇరువురు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో తులతూడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు శాలువాతో, బొకేలతో సత్కరించారు.

## వైకాపా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**తెనాలి టౌన్ జనవరి1(ప్రభాతవార్త):** తెనాలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రకాశం రోడ్డులో గల అన్నాబత్తుని సత్యనారాయణ డిగ్రీ కళాశాల యందు



మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ న్యూ ఇయర్ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణం మరియు రూరల్ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే శివకుమార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు శివకుమార్కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరములు ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆనందోత్సహాలతో జరుపుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కోరుకుంటున్నాను అన్నారు.

## ఘనంగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

నిజాంపట్నం, జనవరి 1, ప్రభాతవార్తః మండల కేంద్రమైన నిజాంపట్నంలో, మండలంలోని 15 పంచాయితీలలో ఆంగ్ల నూతన సంవత్సర





వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. డిసెంబరు 31 అర్ధరాత్రి 12 గంటల నుంచి మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రజలు, యువత కేరింతలు కొడుతూ కేక్‌లు కట్ చేసి ఆంగ్ల నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలుకుతూ బాణా సంచా పేల్చుతూ 2025 సంవత్సరానికి వీడ్కోలు పలికారు. బంధుమిత్రులకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా నిజాంపట్నం జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య తన నివాసంలో అభిమానుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ తన నివాసంలో అభిమానుల ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. గురువారం ఉదయాన్నే మండలంలోని వివిధ శాఖల అధికారులకు ఆయా శాఖలలో పనిచేసే సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపిడిఓ నాగలక్ష్మికి, నిజాంపట్నం ఎస్ఐ కె తిరుపతిరావుకు, అడవులదీవి ఎస్ఐ బాబూరావు, ఏపిఎం మస్తాన్‌రావు, తదితరులకు క్రింది స్థాయి సిబ్బంది, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్యకు, మాజీ ఎంపిపి నాగమణికి, నాయకుడు మోపిదేవి హరనాథ్‌కు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గస్తీ నిర్వహించారు.

## విద్యాసంస్థల్లో సంకల్పం డ్రాప్ బాక్సులు ఏర్పాటుచేసిన తాలూకా పోలీసులు

**తెనాలి జనవరి1(ప్రభాతవార్త):** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఉత్తర్వుల మేరకు తెనాలి రూరల్ మండలం పరిధిలో మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు "సంకల్పం" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెనాలి డీఎస్పీ జనార్ధన రావు, తెనాలి రూరల్ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ మరియు తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ కే.ఆనంద్ వెల్లడించారు. గురువారం తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 4 కాలేజీలు, 6 హై స్కూల్ నందు "సంకల్పం" కార్యక్రమాన్ని సంబంధించిన డ్రాప్ బాక్స్ లను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ డ్రాప్ బాక్స్ లలో విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు సంబంధించిన ( అమ్మడం, కొనడం, వినియోగించడం) మొదలైన సమాచారాన్ని లెటర్ రూపంలో వ్రాసి డ్రాప్ బాక్స్ లో వేయవలెను. సదరు లెటర్ పై విద్యార్థుల వివరాలు అవసరం లేదు. సమాచారాన్ని అందించిన విద్యార్థుల యొక్క వివరాలను గోప్యంగా ఉంచబడతాయి. ఇటీవలి కాలంలో కొంతమంది కాలేజీ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులై , వాటికి బానిసలై, తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నారని, కొన్నిసార్లు నేర కేసుల్లో కూడా ఇరుక్కొంటున్నారని పోలీసు వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. అలాంటి విద్యార్థుల్లో మార్పు తీసుకురావడం, మాదక ద్రవ్యాల అన్నివిధమైన అనర్థాలు వారికి తెలియజేయడం, సరైన దిశలో నడిపించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. తెనాలి పోలీసు వారు ఇప్పటికే యస్.పి వకుల్ జిందాల్ ఉత్తర్వుల మేరకు అన్ని కాలేజీల్లో విద్యార్థులతో కలిపి ఈగల్ టీమ్స్ నీ ఏర్పాటు చేసి, పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ "సంకల్పం" కార్యక్రమంతో అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెనాలి తాలూకా పోలీసులు తెలిపారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలుకు ర్యాలీగా తరలి వెళ్లిన కుమారస్వామి యూత్

**చెరుకుపల్లి, జనవరి 1, ప్రభాతవార్త :** జనవరి ఒకటో తేదీన మంత్రివర్యులు అనగానే సత్యప్రసాద్ , సోదరుడు అనగాని శివప్రసాద్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు చెరుకుపల్లి మండలం నుండి ర్యాలీగా తరలి వెళ్లారు. సీనియర్ నాయకులు పూషడపు కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని ఆరంబాక అపార్ట్మెంట్ వద్ద నుండి మోటార్ సైకిళ్ళు, కార్లతో కార్యకర్తల వెంట రేపల్లె వెళ్లారు. పార్టీ నాయకులు అనగాని శివ ప్రసాద్ ని గజమాలతో కుమారస్వామి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం విధేయతగా ఎల్లప్పుడూ పనిచేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా కుమారస్వామి తెలిపారు. కార్యక్రమంలో మతి శ్రీనివాసరావు, కోటయ్య, నాగల పున్నారావు, శంకర్, వీరంకి శివ, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



02-1Pg5 9_02-1Pg5.qxd 01/Jan/26 11:02 PM Page 1






## క్రాన్స్‌మోంటానా రిసార్ట్‌లో

# భారీ అగ్నిప్రమాదం

## 40 మందికిపైగా మృతి

**బెర్న్, జనవరి 1:** స్విట్జర్లాండ్‌లో నూతన సంవత్సర వేడుకలు తీవ్ర విషాదాంతమయ్యాయి. క్రాన్స్ మోంటానా అనే ప్రముఖ లగ్జరీ స్కీ రిసార్ట్‌లోని ఓ బార్‌లో గురువారం తెల్లవారుజామున భారీ పేలుడు సంభవించింది. లీ కాన్స్టెలేషన్ అనే బార్‌లో పర్యాటకులు న్యూ ఇయర్ వేడుకలు జరుపుకుంటుండగా ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందగా, అనేకమంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన సమయంలో బార్‌లో 100 మందికి పైగా పర్యాటకులు ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 1:30 గంటల ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. వాలిస్ కంటోన్ పోలీసుల వివరాల ప్రకారం పేలుడు ధాటికి మంటలు చెలరేగాయి. పేలుడుకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీస్ ప్రతినిధి గేటన్ లాథియన్ వార్తా సంస్థలకు వివరించారు. మృతులు, క్షతగాత్రుల్లో ఎక్కువ మంది సెలవుల కోసం వచ్చిన విదేశీ పర్యాటకులేనని ఆయన పేర్కొన్నారు. మరోవైపు స్థానిక పత్రిక లీ నోవెల్లిస్ట్ కథనం ప్రకారం ఈ ప్రమాదంలో దాదాపు 40 మంది మరణించారని, 100 మందికి పైగా గాయపడ్డారని అంచనా వేస్తున్నారు. అయితే మరణాల సంఖ్యపై పోలీసుల నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఓ సంగీత కచేరీ సందర్భంగా కాల్చిన బాణసంచా వల్లే మంటలు అంటుకుని పేలుడు సంభవించి ఉండవచ్చుని స్విస్ మీడియా సంస్థ బ్లిక్ అనుమానం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. హెలికాప్టర్ల ద్వారా క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. భద్రతా చర్యల్లో భాగంగా ఆ ప్రాంతంలో నోఫ్లై జోన్ విధించారు. బాధితుల బంధువుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు.

# దేశ సమగ్రతకు మతసామరస్యమే ప్రధానం

## ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**న్యూఢిల్లీ, జనవరి 1:** సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు. డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజిల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ భారత్‌లో నివసిస్తూ వందేమాతరం అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల దృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాతృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్‌సీ కూడా భగవత్ పిలుపును స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికల వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరిపైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.

# రష్యాపై డ్రోన్ దాడి



- 24 మంది మృతి, 50మందికి పైగా గాయాలు
- నూతన సంవత్సర వేడుకల్లో విషాదం
- ఇది ఉక్రెయిన్ పనే: మాస్కో ఆరోపణ

**మాస్కో, జనవరి 1:** రష్యా నియంత్రణలోని ఖేర్సన్ ప్రాంతంలో భారీగా డ్రోన్ దాడులు జరిగాయి. నూతన సంవత్సర వేడుకల జరుగుతున్న ఓ ఆవాసంపైనా డ్రోన్ దాడి జరిగింది. ఈ ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోగా, 50 మందికి పైగా గాయపడ్డారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఖేర్సన్ రీజియన్‌లోని నల్ల సముద్రం తీరంలో ఉన్న ఖోర్లీ గ్రామంలో కేఫ్ అండ్ హోటల్‌పై డ్రోన్ల దాడి జరిగింది. ఆ సమయంలో అక్కడ న్యూఇయర్ సెలబ్రేషన్స్ జరుగుతున్నాయి. ప్రజలంతా పార్టీని ఎంజాయ్ చేస్తున్నారు. అదే అదునుగా ఉక్రెయిన్ దాడికి దిగింది. ఈ దాడిలో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. ఈ విషయాన్ని ఖేర్సన్ గవర్నర్ వ్లాదిమిర్ సాల్డో వెల్లడించారు. ఉక్రెయినే ఈ దారుణానికి పాల్పడిందని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వ్లాదిమిర్ సాల్డో తెలిపారు. అర్ధరాత్రి వేళ పౌరులే లక్ష్యంగా జరిగిన ఈ ఘటన అత్యంత క్రూరమైనదిగా అభివర్ణించారు.

# 'బ్యాడ్‌బాయ్ బిలియనీర్స్'..
# నెట్‌ఫ్లిక్స్ సిరీస్‌కు కోర్టు స్టే ఎత్తివేత




**హైదరాబాద్, జనవరి 1:** ఐటీ దిగ్గజం సత్యం కంప్యూటర్స్ వ్యవస్థాపకుడు రామలింగరాజుకు కోర్టులో చుక్కెదురైంది. నెట్‌ఫ్లిక్స్ ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన బ్యాడ్ బాయ్ బిలియనీర్స్: ఇండియాడాక్యుమెంటరీ సిరీస్‌లో సత్యం కుంభకోణం ఎపిసోడ్ స్ట్రీమింగ్‌పై ఐదేళ్లుగా ఉన్న స్టేను హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఎత్తివేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నాలుగో ఎపిసోడ్ రైడింగ్ ది టైగర్ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, సుబ్రతా రాయ్, రామలింగరాజుల ఆర్థిక నేరాలపై ఒక ఇన్వెస్టిగేటివ్ సిరీస్‌ను ప్రకటించింది. తన ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని, తనపై జరుగుతున్న విచారణ ప్రభావితం అవుతుందని రామలింగరాజు 2020 సెప్టెంబర్‌లో హైదరాబాద్ కోర్టును ఆశ్రయించారు. అప్పట్లో కోర్టు స్టే ఇవ్వడంతో మిగిలిన మూడు ఎపిసోడ్లు విడుదలైనప్పటికీ సత్యం ఎపిసోడ్ మాత్రం నిలిచిపోయింది. ఈ కేసును సుదీర్ఘంగా విచారించిన సిటీ సివిల్ కోర్టు అదనపు ప్రధాన న్యాయమూర్తి తుది తీర్పు వెలువరించారు. ఈ డాక్యుమెంటరీ కేవలం పబ్లిక్ రికార్డులు, వార్తా పత్రికల్లో వచ్చిన సమాచారం, లిఖితపూర్వక పత్రాల ఆధారంగానే రూపొందించబడిందని కోర్టు అభిప్రాయపడింది.

ఇందులో రామలింగరాజు వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూసే ప్రయత్నం జరగలేదని, ప్రజలకు ఒక చారిత్రక ఆర్థిక మోసం గురించి వివరించడమే దీని ఉద్దేశమని నెట్‌ఫ్లిక్స్ వాదనతో కోర్టు ఏకీభవించింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు త్వరితగతిన విచారణ పూర్తి చేసిన కోర్టు, గతంలో ఇచ్చిన స్టేను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

# పాక్, భారత్ అణుకేంద్ర జాబితాల మార్పిడి

## తమ దేశాల్లోని ఖైదీల వివరాలు కూడా ఇచ్చిపుచ్చుకున్న వైనం



**న్యూఢిల్లీ, జనవరి 1:** భారత్ పాకిస్తాన్‌లు కొత్త సంవత్సరంలో కీలక అవగాహనకు వచ్చాయి. తమతమ దేశాల్లో ఉన్న అణు వ్యవస్థలు, తమ తమ దేశాల్లో ఉన్న ఖైదీల వివరాలను పరస్పరం మార్పిడిచేసుకున్నాయి. ద్వైపాక్షిక బంధం దారుణంగా క్షీణించడం, గత మేనెలనుంచి కూడా రెండుదేశాల సంబంధాలు అథమస్థాయికి చేరుకున్న తరుణంలో ఈ కీలక పరస్పర మార్పిడి రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఖలీదా జియా అంత్యక్రియలకు వెళ్లిన భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ స్పీకర్ ఆయాజ్ సాదిక్‌తో భేటీ అయి పరస్పరం చర్చించారు. రెండుదేశాలమధ్య కీలక ఉన్నతస్థాయి ప్రతినిధులు కలుసుకోవడం కూడా ఇదే మొదటిసారి. ఆపరేషన్ సింధూర్ తర్వాత అటు పాక్ స్పీకర్, ఇటు విదేశాంగ మంత్రుల భేటీ కీలకంగా మారింది. న్యూక్లియర్ వ్యవస్థలపై ఎట్టిపరిస్థితుల్లోను దాడులుచేయకూడదని చేసుకున్న ఒప్పందం ప్రకారం అణు కేంద్రాల జాబితాలను రెండుదేశాలు మార్పిడి చేసుకున్నాయి. దౌత్యమార్గాలకు మాత్రమే పరిమితంచేయాలని ఆనాటి ఒప్పందంలో ఉంది. 1992 నుంచి కూడా రెండుదేశాలమధ్య ఈ సాంప్రదాయం కొనసాగుతోంది. ఈ ఒప్పందం 1988లో సంతకాలు జరిగాయి. 1991 నుంచి అమలులోకి వచ్చింది. భారత్, పాకిస్తాన్‌లు రెండుదేశాలు కూడా పరస్పరం తమ వద్ద ఉన్న అణు వ్యవస్థల వివరాలను జాబితాలరూపంలో మార్పిడిచేసుకోవాలి. ప్రతి ఏటా జనవరి ఒకటవ తేదీ ఇలా జరుగుతుంది. వరుసగా 35వ సారి కొత్తసంవత్సరంలో ఈ భేటీ జరిగినపరస్పర మార్పిడి జరిగింది. అలాగే 2008లో జరిగిన కాన్సులర్ యాక్సెస్ ఒప్పందం ప్రకారం రెండుదేశాలు కూడా తమతమ దేశాల్లో పట్టుకున్న ఖైదీల వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. భారత్ మొత్తం 391 మంది పౌరఖైదీలు, 33 మంది మత్స్యకారులు తమ కస్టడీలో ఉన్నట్లు ప్రకటించింది. వీరంతా పాకిస్తానీయులేనని స్పష్టంచేసింది. అలాగే పాకిస్తాన్‌కూడా తమ వద్ద 58 మంది పౌర ఖైదీలు, 199 మంది మత్స్యకారులున్నట్లు వెల్లడించింది. వీరంతా భారతీయులేనని ప్రకటించింది. పౌరఖైదీలను పరస్పరం సత్వరమే విడుదల చేసుకోవాలని చర్చల్లో ప్రస్తావించారు. మత్స్యకారులను తమ పడవలతోసహా మార్చుకోవాలి. అలాగే శిక్షలు పూర్తిచేసుకున్న 167 మంది భారత మత్స్యకారులు, పౌర ఖైదీలను వెంటనేవిడుదల చేయాలని కోరింది. 35మంది భారత పౌరులు ఖైదీలుగా ఉన్నవారికి కాన్సులర్ యాక్సెస్ అందించాలని కోరింది. ఇప్పటివరకూ2661 మంది మత్స్య కారులు, 71 మంది పౌరులుగా ఉన్న ఖైదీలు పాకిస్తాన్‌నుంచి భారత్‌కు వచ్చారు. 2014 నుంచి ఇలా జరిగింది. 500 మందికి పైగా మత్స్యకారులు, 13 మంది పౌరఖైదీలను 2023నుంచి బదలీచేసినట్లు భారత్‌ప్రకటించింది.

## బెంగాల్ తొలి మహిళా ప్రధాన కార్యదర్శిగా

# నందినీ చక్రవర్తి



**కోల్‌కత్తా,జనవరి 1:** పశ్చిమ బెంగాల్ రాష్ట్ర చరిత్రలోనే తొలి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి నందినీ చక్రవర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటివరకు హోం, హిల్ అఫైర్స్ విభాగంలో అదనపు ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆమెను ప్రభుత్వం ఈ అత్యున్నత పదవికి ఎంపిక చేసింది. 1994 బ్యాచ్‌కి చెందిన నందినీ చక్రవర్తి తన మూడు దశాబ్దాల కెరీర్‌లో అనేక కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్ బుధవారంతో పదవీ విరమణ చేసారు. వాస్తవానికి ఆయన గత జూన్‌లోనే రిటైర్ కావాల్సి ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం కోరిక మేరకు కేంద్రం ఆరు నెలల పొడిగింపు ఇచ్చింది. మరో ఆరు నెలల పొడిగింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్రంలోని డీవోపీటీ తిరస్కరించడంతో ఆయన పదవీ విరమణ అనివార్యమైంది. అయితే, మనోజ్ పంత్ సేవలను వినియోగించుకోవాలని భావించిన ప్రభుత్వం ఆయనను ముఖ్యమంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. నందినీ చక్రవర్తి నియామకానికి సరిగ్గా ఒకరోజు ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా బెంగాల్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల నియామకాల్లో కేంద్ర నిబంధనలను పక్కన పెడుతోందని, తమకు అనుకూలమైన వారిని నియమించుకోవడానికి నిబంధనలను సడలిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే ఈ మార్పులు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. నందినీ చక్రవర్తి కెరీర్‌లో కొన్ని వివాదాలు కూడా చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా గవర్నర్ సి.వి. ఆనంద బోస్‌కు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న సమయంలో రాజ్‌భవన్, రాష్ట్ర సచివాలయం (నబన్న) మధ్య జరిగిన ఘర్షణ ఆమెను వార్తల్లో నిలిపింది. అప్పట్లో ఆమెను ఆ పదవి నుంచి తొలగించాలని గవర్నర్ కోరినప్పటికీ, ప్రభుత్వం తొలుత నిరాకరించి, ఆ తర్వాత పర్యాటక శాఖకు బదిలీ చేసింది. అయితే, 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, అనుభవజ్ఞురాలైన నందినీ చక్రవర్తిని ఈ పదవిలో నియమించడం ద్వారా పాలనపై పట్టు పెంచుకోవాలని మమతా బెనర్జీ ప్రభుత్వం భావిస్తోంది.

# బంగ్లా మరింత చీకటిలోకి

## ప్రభుత్వంపై విరుచుకుపడిన మాజీ ప్రధాని షేక్ హసీనా

**న్యూఢిల్లీ, జనవరి 1:** అవినీతి, అసత్యాలు, స్వప్రయోజనాలతో ప్రస్తుత పాలకులు దేశాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర సందేశంలో భాగంగా గురువారం ఆమె స్పందిస్తూ తీవ్రతీవ్ర ఆరోపణలు చేశారు. దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ సోషల్‌మీడియాలో షేక్ హసీనా సందేశాన్ని ఇచ్చారు. "దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్న వారి ముసుగులు, దుర్మార్గపు ముఖాలు ఇప్పటికే ప్రజల ముందు బట్టబయలయ్యాయి. చట్టవిరుద్ధంగా అధికారాన్ని చేజిక్కించుకున్న వారు, మిమ్మల్ని బందీలుగా పట్టుకుని అంతులేని అవినీతి, అబద్ధాలతో దేశాన్ని ఎలా చీకట్లోకి నెట్టారో మీరంతా చూశారని హసీనా పేర్కొన్నారు. ప్రస్తుత పాలకుల వల్ల ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ అంటే ఒక భయంగా మారిందని, అందుకే ఏ దేశం కూడా బంగ్లాదేశ్‌ను, దాని ప్రజలను గౌరవంగా చూడటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడిదారులు, దాతృత్వ సంస్థలు ఎదుర్కొంటున్న అభద్రత, దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వివరించారు. మతం, వర్ణం, వర్గం, వృత్తి, జాతి అనే తేడా లేకుండా ఈ దేశం నిజంగా ప్రజలందరిదీ కావాలన్నదే నా కల, జీవితకాల పోరాట ఆకాంక్ష. కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సామరస్యం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని హసీనా ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ప్రపంచ వేదికపై దేశానికి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడానికి అవిశ్రాంతంగా పనిచేసిందని, కానీ ఇప్పుడు బంగ్లాదేశ్ ప్రత్యేక గుర్తింపు, పాకిస్థాన్ కు వ్యతిరేకంగా 1971 విమోచన యుద్ధ వారసత్వం ప్రశ్నార్థకంగా మారాయని ఆమె ఆవేదన చెందారు. ఈ చీకటి ప్రయాణం నుంచి దేశాన్ని కాపాడేందుకు మనమందరం ఏకం కావాలి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రతిజ్ఞ చేద్దాం. ప్రజలు ఈ కష్టాలను ఎక్కువ కాలం కొనసాగనివ్వరని నేను గట్టిగా నమ్ముతున్నాను. కొత్త సంవత్సరంలోనే దీనికి ఒక నిర్ణయాత్మక ఫలితాన్ని చూస్తామని షేక్ హసీనా ధీమా వ్యక్తం చేశారు. గతానుభవాలను గుర్తుచేస్తూ, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలు భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఏకతాటిపై నిలిచారని ఆమె అన్నారు.

## బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ దురంధర్‌కు కేంద్రం ఝలక్!

# మార్పులు చేసి రిలీజ్ చేయాలని ఆదేశం

**ముంబయి, జనవరి 1:** బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ధురంధర్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న తరుణంలో కేంద్రం కొన్ని మార్పులు చేయాలని ఆదేశించడంతో మార్పులతో కూడిన చిత్రాన్ని మళ్లీ వసూలుచేసారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు చిత్రంలో వివాదాస్పదంగా మారే అవకాశం ఉన్న బలోచ్ అనే పదాన్ని మ్యూట్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రంలో కొన్ని పదాలను, డైలాగులను తొలగించాలని కేంద్రం చిత్ర బృందానికి సూచించింది. ఈ మేరకు డిస్ట్రిబ్యూటర్లు దేశవ్యాప్తంగా ఉన్న థియేటర్ యాజమాన్యాలకు ఈమెయిల్స్ పంపారు. పాత ప్రింట్ స్థానంలో మార్పులు చేసిన కొత్త డిజిటల్ సినిమా ప్యాకేజీని డౌన్‌లోడ్ చేసుకుని, జనవరి 1 నుంచి ప్రదర్శించాలని కోరారు. ఇందులో రెండు పదాలను మ్యూట్ చేయగా, ఒక డైలాగ్‌ను మార్చారు. మ్యూట్ చేసిన పదాల్లో ఒకటి పాకిస్థాన్‌కు సంబంధించిన బలోచ్ కాగా, రెండో పదం, మార్చిన డైలాగ్ వివరాలు ఇంకా తెలియరాలేదు. ఉరి: ది సర్జికల్ స్ట్రైక్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం పాకిస్థాన్ సామాజిక ఘర్షణలు, ఉగ్రవాదానికి, ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య ఉన్న సంబంధాల నేపథ్యంలో సాగుతుంది. ఇందులో రణ్‌వీర్ సింగ్‌తో పాటు అర్జున్ రాంపాల్, అక్షయ్ ఖన్నా, ఆర్.మాధవన్, సంజయ్ దత్ వంటి భారీ తారాగణం నటించింది. ఈ కథ వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన కల్పిత గాథ అని సెన్సార్ బోర్డు ఇప్పటికే స్పష్టం చేసింది. రాజకీయ, సామాజిక సున్నితత్వం దృష్ట్యా కేంద్రం ఈ తాజా మార్పులను సూచించినట్లు తెలుస్తోంది.

# ఒడిశాలో అవినీతి తిమింగలం

## అడిషనల్ తహసీల్దార్ ఇంట్లో విజిలెన్స్ అధికారుల సోదాలు

## రూ.73.66 లక్షల నగదు, భారీగా స్థిరాస్తుల దస్త్రాలు సీజ్

## నిందితుడు అరెస్టు, ప్రత్యేక కోర్టుకు తరలింపు, రిమాండ్



**భువనేశ్వర్, జనవరి 1:** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణపై ఒడిశా రెవెన్యూ శాఖలో అదనపు తహసీల్దార్ ఇంట్లో విజిలెన్స్ అధికారులు చేశారు. రూ.73.66 లక్షల నగదు, 560 గ్రాముల బంగారం, భారీగా స్థిరాస్తులు, బ్యాంకుల్లోనూ, పోస్టాఫీసులోనూ భారీగా డిపాజిట్లు ఉన్నట్లు గుర్తించారు. నగదుతోపాటు స్థిరాస్తుల దస్త్రాలను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఈ ఘటన కటక్ జిల్లాలోని బారంగ్‌లో జరిగింది. అదనపు రెవన్యూ అధికారి జితేంద్ర కుమార్ పాండా ఇంటితోపాటు, అతని బంధువుల ఇంట్లోనూ విజిలెన్స్ అధికారులు సోదాలు చేశారు. తాళం వేసిన ఓ ఇంట్లో సోదాలు చేయగా, రూ.70 లక్షల నగదు వెలుగు చేసింది. అది జితేంద్రకుమార్ పాండా అత్తగారిల్లుగా గుర్తించారు. రూ.560 గ్రాముల బంగారం, రూ.36.97 లక్షలకు పైగా విలువైన బ్యాంక్, పోస్టల్ డిపాజిట్లు, రూ.23.40 లక్షల విలువైన లగ్జరీ కారు, నాలుగు ద్విచక్ర వాహనాలతో పాటు లెక్కల్లో చూపని స్థిరాస్తులను విజిలెన్స్ అధికారులు గుర్తించి సీజ్ చేశారు. భువనేశ్వర్‌లోనే మూడు ట్రిపుల్ స్టోరీ బిల్డింగ్‌లు, రెండు బీహెచ్‌కే ఫ్లాట్ ఉన్నది. ఖోర్ధా జిల్లాలో డబుల్ స్టోరీ బిల్డింగ్ ఉన్నది. నాలుగు ఖరీదైన ప్లాట్లు ఉన్నాయి. భువనేశ్వర్‌లోని చాలా సంపన్నమైన ప్రాంతంలో ఆ ప్లాట్లు ఉన్నాయి. మరో లొకేషన్ నుంచి 7 లక్షల నగదు, వంద గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారు. ఎస్బీఐ బ్యాంకుకు చెందిన లాకర్ వివరాలను సేకరిస్తున్నారు.

# గోల్డ్ స్మగ్లింగ్ రాకెట్ గుట్టు రట్టు

## - రూ.3.89 కోట్ల విలువైన 3.05 కేజీల బంగారు స్వాధీనం

ముంబై, జనవరి 1 : ముంబై ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగారు స్మగ్లింగ్ ముఠాను డిఆర్ఐ అధికారులు రట్టు చేశారు. నీటి గ్లాసులో దాచిపెట్టిన 3.05 కిలోల 24 క్యారెట్ల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విలువ రూ.3.89 కోట్లు. డిఆర్ఐ అధికారులు బుధవారం రాత్రి ముంబై ఛత్రపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. బహ్రెయిన్ నుండి వచ్చిన ఒక భారతీయుడిని అదుపులోకి తీసుకుని అతని వస్తుసామగ్రిని సోదా చేయగా, అతని బ్యాగులో మైనపు రూపంలో బంగారు ధూళి ఉన్న పన్నెండు గుళికలు బయటపడ్డాయి.

# సంక్షిప్తంగా..

## పాక్ జైళ్లలో మగ్గుతున్న భారతీయులు

**ఇస్లామాబాద్, జనవరి 1:** భారత్-పాకిస్థాన్‌లు తమ దేశాల్లోని అణుస్థావరాల జాబితాను పరస్పరం పంచుకున్నాయి. ఒకరి అణు కేంద్రాలపై మరొకరు దాడి చేయకూడదనే ఒప్పందంలో భాగంగా ఈ మేరకు వివరాల మార్పిడి చేసుకున్నాయి. గత యేడాది సైనిక ఘర్షణలతో ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా ప్రభావితమైనప్పటికీ.. ఈ ప్రక్రియ కొనసాగింది. అదేవిధంగా తమ కస్టడీలో ఉన్న పౌర ఖైదీలు, మత్స్యకారుల వివరాలూ పంచుకున్నాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. 'భారత్, పాకిస్థాన్‌లు తమ అణు స్థావరాల జాబితాలను పంచుకున్నాయి. దౌత్యమార్గాల ద్వారా ఇరు దేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేశాయి. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 35వ సారి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అణు స్థావరాల విషయంలో 1988 డిసెంబరు 31న భారత్, పాక్‌లు సంబంధిత ఒప్పందంపై సంతకం చేశాయి. 1991 జనవరి 27న ఇది అమలులోకి వచ్చింది.

## బిఎండబ్ల్యూ కార్ల టెండర్‌ను రద్దు చేసిన లోక్‌పాల్



**న్యూఢిల్లీ, జనవరి 1:** అవినీతి నిరోధక అంబుడ్స్‌మెన్ లోక్‌పాల్ ఒక్కొక్కటి రూ.70 లక్షల విలువైన ఏడు బిఎండబ్ల్యూ కార్ల కొనుగోలుకు టెండర్ ఆహ్వానించడంపై విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. దీంతో అంబుడ్స్‌మెన్ వెనక్కి తగ్గింది. ఆ కార్ల టెండర్‌ను రద్దు చేసింది. లోక్‌పాల్ ఛైర్మన్, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఖాన్విల్కర్ సహా ఏడుగురు జ్యుడీషియల్, నాన్ జ్యుడీషియల్ సభ్యుల కోసం కొన్ని నెలల క్రితం కార్ల టెండర్‌ను లోక్‌పాల్ ఆహ్వానించింది. ఎంపికైన విక్రయదారు బిఎండబ్ల్యూ కార్లను నడిపే విధానంపై ఏడు రోజులు తమ డ్రైవర్లకు శిక్షణ ఇవ్వాలని, ఈ ఖర్చును వారే భరించాలని షరతు విధించింది. దాంతో విమర్శలు వ్యక్తమయ్యాయి.

## బంగ్లాలో మరో హిందూ వ్యక్తిపై దాడి.. తీవ్రగాయాలు

**ఢాకా, జనవరి 1:** మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆగడం లేదు. తాజాగా మరో హిందువుపై మూక దాడి జరిగింది. ఈ దాడిలో సదరు వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక మీడియా వివరాల ప్రకారం.. డిసెంబరు 31న దేశంలోని షరియత్‌పూర్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. 50 యేళ్ల వ్యక్తి ఖోకోన్‌దాస్‌పై ఓ బృందం దాడి చేసింది. పదునైన ఆయుధాలతో గాయపరిచింది. తర్వాత నిప్పంటించింది. ఈ దాడిలో ఖోకోన్‌దాస్ తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, బంగ్లాదేశ్‌లో హిందూ వ్యక్తిపై దాడి జరగడం నెల రోజుల వ్యవధిలో ఇది నాలుగో ఘటన.

గతనెల 24న బంగ్లాదేశ్‌లోని కలిమోహర్ యూనియన్‌లో హోస్సేన్‌డంగా ప్రాంతంలో 29 యేళ్ల అమృత్ మండల్ అనే వ్యక్తిని ఓ గుంపు కొట్టి చంపిన విషయం తెలిసిందే.

## చైనాలో కండోమ్స్‌పై 13 శాతం పన్ను అమలు



**బీజింగ్, జనవరి 1:** జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటోన్న చైనా జననాల రేటును పెంచేందుకు ఎన్నో అవస్థలు పడుతోంది. ఇందులో భాగంగా కండోమ్ సహా గర్భనిరోధక సాధనాలు, ఔషధాలపై 13 శాతం పన్ను విధించింది. కొత్త సంవత్సరం (జనవరి 1 నుంచి) వేళ ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. వృద్ధ జనాభా పెరిగిపోతుండటం, ఆర్థిక వ్యవస్థ మందగమనంలో కొనసాగుతుండటం వంటి పరిస్థితుల్లో యువత పెళ్లి చేసుకొని పిల్లల్ని కనేలా చైనా ప్రభుత్వం ప్రోత్సహకాలను ప్రకటిస్తోంది.

ఈ క్రమంలో గర్భనిరోధక సాధనాలు సహా పలు వస్తువులపై 13 శాతం పన్ను విధిస్తూ విలువ ఆధారిత పన్ను (వ్యాట్) చట్టాన్ని ఇప్పటికే సవరించింది.

డ్రాగన్ కొన్ని దశాబ్దాల పాటు కుటుంబ నియంత్రణ కఠినంగా అమలు చేసింది. దాంతో ఈ ఉత్పత్తులపై 1993 నుంచి పన్ను మినహాయింపు కొనసాగింది. ఇటీవల దానిని ఎత్తివేసిన ప్రభుత్వం.. తాజాగా కొత్త పన్నును అమల్లోకి తీసుకువచ్చింది.

# ఖురాన్‌పై ప్రమాణంచేసి బాధ్యతలు స్వీకరించిన న్యూయార్కు మేయర్ మమ్దానీ



**న్యూయార్కు, జనవరి 1:** అమెరికాలోనే అతిపెద్ద నగరమైన న్యూయార్క్ పాలనా పగ్గాలను యువ డెమొక్రాట్ జోహ్రాన్ మమ్దానీ చేపట్టారు. నూతన సంవత్సరం 2026 ప్రారంభమైన తొలి నిమిషాల్లోనే ఆయన పదవీ స్వీకార ప్రమాణం చేసి సరికొత్త చరిత్ర సృష్టించారు. న్యూయార్క్ నగర చరిత్రలో ఒక మేయర్ పవిత్ర ఖురాన్‌పై ప్రమాణం చేయడం ఇదే తొలిసారి. మమ్దానీ కేవలం మొదటి ముస్లిం మేయర్ మాత్రమే కాదు, ఈ పదవిని చేపట్టిన మొట్టమొదటి దక్షిణాసియా వాసి, ఆఫ్రికా సంతతి వ్యక్తిగా కూడా రికార్డుల్లోకి ఎక్కారు.హమ్దానీ తన మొదటి ప్రమాణ స్వీకార వేడుకను అత్యంత విభిన్నంగా నిర్వహించారు. మన్హట్టన్ భూగర్భంలో 1945 నుంచి మూసివేసి ఉన్న చారిత్రక ఓల్డ్ సిటీ హాల్ సబ్‌వే స్టేషన్‌ను ఈ వేడుకకు వేదికగా ఎంచుకున్నారు. ఈ నగరాన్ని నడిపించే శ్రామిక వర్గం పట్ల నాకున్న గౌరవానికి ఇది సంకేతమని వ్యాఖ్యానించారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్ సమక్షంలో, తన కుటుంబ సభ్యుల మధ్య ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.ప్రమాణ స్వీకారంకోసం మమ్దానీ మూడు పవిత్ర ఖురాన్ ప్రతులు వాడారు.ఒకటి తన తాతగారికి చెందిన ఖురాన్ ప్రతి కాగా, రెండోది 18వ శతాబ్దానికి చెందిన, నల్లజాతీయుల చరిత్రను ప్రతిబింబించే అర్టురో షోంబర్గ్ సేకరించిన అత్యంత అరుదైన ఖురాన్ ప్రతి. మూడోది తన నానమ్మ ఖురాన్ ప్రతిని కూడా ఆయన ఉపయోగించారు. అర్ధరాత్రి జరిగిన గురువారం మధ్యాహ్నం 1 గంటకు సిటీ హాల్ మెట్లపై బహిరంగ ప్రమాణ స్వీకార వేడుక జరిగింది.

# కురగల్లు పీఏసీఎస్ నిధుల దుర్వినియోగం కేసులో మరో అరెస్టు

**మంగళగిరి, జనవరి 1, ప్రభాతవార్త :** మంగళగిరి మండలంకురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్)నిధుల దుర్వినియోగం కేసులో మరో నిందితుడిని గుంటూరు జిల్లా సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఈ కేసులోకురగల్లు సీఈవో రాయల రమేష్ బాబును అరెస్టు చేసిన విషయం విదితమే.సీసీఎస్ డీఎస్పీ బీవీ మధుసూదన రావు కేసుకు



సంబంధించిన వివరాలను గురువారం మీడియాకు వెల్లడించారు.మంగళగిరి మండలంకురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈఓ)రాయల రమేష్ బాబు మరికొంత మంది ఉద్యోగులతో కలసి మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతూ సొసైటీ డిపాజిటర్ల నుండి డిపాజిట్లు సేకరించి వారికి నకిలీ బాండ్లను జారీ చేసి వాటినే ఒరిజినల్ బాండ్లుగా నమ్మించి డిపాజిటర్లకు తామే నేరుగా వడ్డీని చెల్లిస్తూ... డబ్బును బ్యాంకులో జమ చేయకుండా ఆ నిధులను దారి మళ్ళించి 72 మంది డిపాజిటర్ల వద్ద నుంచి రూ. 8,50,93,947 లు స్వాహా చేశారు. కురగల్లు పీఏసీఎస్‌లో 112 నకిలీ డిపాజిట్ బాండ్లను జారీ చేసి రైతులను మోసగించారనిపీఏసీఎస్ చైర్మన్ శీలం గోపయ్య మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పట్లో ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసును గుంటూరు సీసీఎస్ డీఎస్పీ బీవీ మధుసూదనరావు దర్యాప్తు చేపట్టారు. నిధుల దుర్వినియోగం వ్యవహారంలో కురగల్లు సీఈవో రాయల రమేష్ బాబు తో పాటుయర్రబాలెం పీఏసీఎస్‌సీఈవో తాడిబోయిన శ్రీకాంత్ పాత్ర కూడా ఉందని నిర్ధారించుకొని అతని కదలికలపై నిఘా ఉంచి బుధవారం మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అరెస్టు చేశారు.మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధియర్రబాలెం కు చెందిన తాడిబోయిన శ్రీకాంత్ 2012 సంవత్సరం జులై నెలలోకురగల్లు పీఏసీఎస్ లోటెంపరరీ గుమస్తాగా నెలకు రూ.3వేల జీతంపై చేరాడు. కురగల్లు పీఏసీఎస్‌సీఈవో రాయల రమేష్ బాబుతో పాటు మరికొంతమందితో కుమ్మక్కై దొంగ లెక్కలు రాస్తూ అదే పీఏసీఎస్ లోపర్మినెంట్ గుమస్తాగా పదోన్నతి పొందాడు. సొసైటీ నియమాల ప్రకారం సొసైటీ లో డిపాజిట్ దారులు డబ్బులు జమ చేసినప్పుడు డిపాజిట్ దారులకు ఇచ్చే బాండ్లపై అతను, సీఈవో సంతకాలు చేసి ఇవ్వాల్సి ఉంది. కానీ గుమస్తా శ్రీకాంత్ ఎప్పుడూ బాండ్లపై సంతకాలు చేయలేదు. డిపాజిట్ దారులు డిపాజిట్ చేయటానికి వచ్చినప్పుడు వారి నుండి డబ్బులు తీసుకుని ఆ డబ్బులను సీఈఓ కు అప్పగించి ఆ వివరాలు క్యాష్ బుక్ లో నమోదు చేయకుండా సాధారణ డైరీలో నమోదు చేశాడు. ఇది మోసం అని తెలిసి కూడా సొసైటీని అడ్డుపెట్టుకుని ఈ మొత్తం వ్యవహారంలో నిందితులు ఒక పథకం ప్రకారం కుమ్మక్కై రైతులకు నకిలీ బాండ్లు ఇచ్చి వారికి నమ్మకద్రోహం చేసి వారి నుండి వసూలు చేసిన సొమ్మును దారి మళ్ళించి వారి అవసరాలకు వాడుకుని దుర్వినియోగం చేసినట్లు సీసీఎస్ డీఎస్పీ మధుసూదనరావు తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరి పాత్ర ఉన్నదన్న దానిపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

# రాంగ్ డెసిషన్ సినిమా పోస్టరు ఆవిష్కరణ

**మంగళగిరి, జనవరి 1, ప్రభాతవార్త :** హెల్మెట్, సీట్ బెల్ట్ ఆవశ్యకత తెలియజేస్తూ జనసేన యువనేత రాజేష్ జొన్న నిర్మించిన షార్ట్ ఫిలిం పోస్టర్ ను తిశిలీలీ(దీది ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మంగళగిరి లోని జనసేన కార్యాలయంలో




ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి అంకితం చేస్తు నిర్మించిన షార్ట్ ఫిల్మ్ రాంగ్ డిసిషన్. హెల్మెట్ పెట్టుకోకపోవటం, సీట్ బెల్ట్ ధరించకపోవటం వల్ల జరిగే అనర్థాలను షార్ట్ ఫిలిం రూపంలో చిత్రీకరించిన చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.సినిమా ప్రొడ్యూసర్, జనసేన యువనేత జొన్న రాజేష్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత కల్గి వుండాలన్న పవన్ కళ్యాణ్ సూచనలే ఆదర్శంగా ప్రజలలో అవగాహన కల్గించేందుకు తమవంతు బాధ్యతగా ఈ చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సినిమా డైరెక్టర్, డి ఓ పి, నటుడు పవన్ లావురి, అసిస్టెంట్ డైరెక్టర్ డీకే బుడ్డు, స్టోరీ, స్క్రీన్ ప్లే, నటుడు దినేష్ కంద్రకుంట, నటి నటులు మోనిక, శశి రాజు, కోటేశ్వరి, పండు, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# దళిత బహుజన జీవితాలకు వెలుగులు ఇచ్చిన బీమా కోరేగావ్

**గుంటూరు విద్య జనవరి 1 ప్రభాతవార్త:** దళిత బహుజన జీవితాలకు వెలుగు ఇచ్చిన బీమా కోరేగావ్ మహార్ రేజిమెంట్ సౌర్య తిరుగుబాటును స్ఫూర్తి గా తీసుకొని రాజ్యాధికారం సాధన కోసం దళిత బహుజనులు సమయత్తం కావాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. జనవరి 1బీమా కోరేగావ్ మహార్ రేజిమెంట్ సౌర్య దివస్ సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్



గారి విగ్రహం దగ్గర దళిత బహుజన పార్టీ, ఆధ్వర్యంలో విజయ్ దివస్ ప్రదర్శనలో పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహం కు, మహర్ సైనికుల అమరవీరుల స్థూపనికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. వర్ణ కుల అణిచివేత అంతక పిస్వా వైదిక బ్రాహ్మణ రాజ్యం సైనమును మహారాష్ట్ర లోని కేవలం 500 మహర్ సైనికులు 28000 వేల మంది పిస్వా సైన్యని చిత్తుగా ఓడించి దళిత బహుజనులకు స్వేచ్ఛ, సమానత్వం ను అందించిన మహార్ రేజిమెంట్ ను నేడు దళిత బహుజన సమాజం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భారతదేశం లోని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ఛతిష్ గఢ్ పూణే ప్రాంతం లోని బీమా నది పూణే కేంద్రంగా విస్తరించిన వైదిక పిస్వా బ్రాహ్మణ మనువాదుల రాజ్యం పై దళిత బహుజన సమాజం చేసిన తొలి తిరుగుబాటు విజయం అన్నారు. మహర్ రేజిమెంట్ సౌర్య విజయ్ దివస్ స్ఫూర్తి తో.. పిస్వా వారసులు అయినా ఎన్ డి ఏ, ఆర్ ఎస్ ఎస్ మాఫియా నూతన రాజ్యాని రాజకీయంగా అంబేద్కర్ ఆలోచన విధాన వెలుగులో రాజకీయంగా ఓడించుటకే మహార్ రేజిమెంట్ కు దళిత బహుజన జాతి ఇచ్చే నిజమైన గుర్తింపు నివాళులు అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎ హెచ్ ఆర్ సి కన్వీనర్ జి. విజయమూర్తి, మాల మహానాడు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రివి,రావు, నక్క దేవేందర్,దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జటీల గణేష్, దళిత బహుజన పార్టీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు, హై కోర్ట్ నాయవాదులు మద్దెల రాయప్ప, ఎం, నర్సింహులు, విద్యార్థి నాయకులు వందు హేమత్ సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవికాస్ లో నూతన సంవత్సర వేడుకలు

**గుంటూరు విద్య జనవరి 1 ప్రభాతవార్త:** నెహ్రూ నగర్ లోని శ్రీవికాస్ స్కూల్ ఆవరణలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి..రాష్ట్ర ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజా మాష్టారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కేకు కట్ చేసిన దాసరి రాజా మాష్టారు శ్రీవికాస్ స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులకు, తల్లి తండ్రులకు,వేడుకకు హాజరైన గుంటూరు తూర్పు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంచి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు,తల్లి తండ్రులు దాసరి రాజా మాష్టారును ఘనం గా సత్కరించారు..

# సుమేధ లో గోడ కాలమాని ఆవిష్కరణ

**గుంటూరు విద్య జనవరి 1 ప్రభాతవార్త :**పదవ తరగతి విద్యార్థులు ఐటిలో సీట్లు పొందేల లక్ష్యంతో చదవాలని స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ మద్దినేని సుధాకర్ పేర్కొన్నారు. సుమేధ హైస్కూల్లో గోడ కాలమాని ఆవిష్కరణ కార్యక్రమానికి సుధాకర్




ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సమయం చాలా విలువైనదని, క్యాలెండర్ నిత్యం ఆ సమయాన్ని గుర్తు చేస్తుందని, సమయాన్ని ఎలా వినియోగించుకోవాలో అనే ఇత్యాది అంశాలను సుధాకర్ విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను స్కూలు, ఇంటి పరిసరాల నుంచి దూరంగా ఉంచాలని కోరారు .విద్యార్థులు మొక్కలు విరివిగా నాటి అటవీ సంపదను పెంచాలని కోరారు. 2026 మార్చిలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆ మేరకు సమగ్ర దిశగా చదవాలని సుధాకర్ సూచించారు. హై స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏఎన్‌యులో నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి1, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఏఎన్‌యులో అధికారులు కేక్ కట్‌చేశారు. కమిటీ హాల్‌లో ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య కె.గంగాధరరావు, ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య



జి.సింహాచలం, నూటా అధ్యక్షుడు ఆచార్య పి.బ్రహ్మాజీరావులు కేక్‌కట్ చేశారు. అనంతరం వర్సిటీ ముద్రించిన క్యాలెండర్‌లు, దినసరి వేతన ఉద్యోగుల క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.వీరయ్య, ఆచార్య యం.సురేష్‌కుమార్, ఆచార్య తేజోమూర్తి, ఇన్‌చార్జ్ ఓఎస్‌డి ఆచార్య ఆర్‌వివిఎస్‌ఎన్.రవికుమార్, ఆచార్య ఏవివిఎస్.స్వామి, నూటా కార్యదర్శి ఆచార్య యం.త్రిమూర్తిరావు, ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్‌లు ఆచార్య యం.సుబ్బారావవు, ఆచార్య రామచంద్రన్, ఆచార్య వై.అశోక్‌కుమార్, డాక్టర్ పి.సుధాకర్, అధ్యాపకులు, విభాగాధిపతులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైకాపా బలోపేతానికి అందరూ కృషి చేయాలి

## వైకాపా ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని

వట్టిచెరుకూరు రూరల్, జనవరి 1, ప్రభాతవార్త : ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికున్నిలా విశేష కృషి చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలంలోని ఏటుకూరు



బైపాస్ వద్దనున్న పార్టీ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బలసాని హాజరై కేక్ కట్ చేసి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలో వైసిపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల పూర్తిస్థాయిలో అమలు జరగలేదని విమర్శించారు. ఈ ఏడాదిలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ గ్రామాల్లో పని చేయాలని సూచించారు. ఐదేళ్లపాటు టిడిపి దుష్ట రాజకీయాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, తరువాత ఎన్నో కష్టాలు ఎదురవుతాయని ఆ కష్టంలో నుండే నాయకుడు పుడతాడు అన్న అంశాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పటివరకు గ్రామ, మండల కమిటీల్లో పదవులు తీసుకున్న వారు పార్టీకి అండగా నిలబడి వైయస్సార్ పార్టీ జెండా భుజాన వేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని తెలియజేశారు. ఎన్నో కొత్త ఆశలను మోసుకొస్తున్న ఈ పాత ఏడాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ, 2026లో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు వెల్లువిరియాలని, అందరూ ఆరోగ్యపరంగా మంచిగా ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ప్రత్తిపాడు, తెనాలి నియోజకవర్గ పరిశీలకులు అబ్దుల్ రసూల్, వైసిపి రాష్ట్ర సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటప్పారెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి నాదెండ్ల రామచంద్రయ్య, పెదనందిపాడు మండల వైసీపీ కన్వీనర్ కాసిం పీరా, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దారం అశోక్ యాదవ్, ట్రేడ్ యూనియన్ వైసిపి రాష్ట్ర కార్యదర్శి బోరుగడ్డ రజిని, వైసిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సామ్రాజ్యం, వాలంటరీ వింగ్ నేత వంగా సీతారామిరెడ్డి, ట్రేడ్ యూనియన్ నేత బైరెడ్డి రవీంద్రారెడ్డి, ప్రత్తిపాడు ఎంపిటిసి సభ్యులు బాపతు రమణమ్మ, భరత్ రెడ్డి, గుంటూరు రూరల్ మండలం ఎస్సి సెల్ నేత నల్లపాటి వెంకట్రావ్, మాజీ జడ్పిటిసి సభ్యులు కొలకలూరి కోటేశ్వరరావు, వట్టిచెరుకూరు డిప్యూటీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సెల్ నేత బుర్రి ప్రకాష్, కవిత, నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు అవగాహన...లో జాతీయ అంతర్జాతీయ రాజకీయాలపై విశ్లేషణ సభ

**గుంటూరు కల్చరల్,జనవరి 1,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 25సంవత్సరాల నుండి ప్రతి ఏడాది జనవరి నెల ప్రారంభంలో నిర్వహిస్తున్న జాతీయ,అంతర్జాతీయ విశ్లేషణ కార్యక్రమాల్లో భాగంగా ఈ ఏడాది జనవరి 2వ తేది శుక్రవారం సాయంత్రం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేయబడింది.ఈ విశ్లేషణ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు.ఆసక్తిగల వారందరూ ఈ విశ్లేషణ కార్యక్రమానికి హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# గుంటూరు పశ్చిమ తెదేపా కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**గుంటూరు వెస్ట్, జనవరి 1,ప్రభాతవార్త:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సరం-2026 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వివిధ విభాగాల అధికారులు, పోలీసు అధికారులు, ఎన్డీయే కూటమి నేతలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజలు, పార్టీ నేతలతో కలిసి భారీ కేక్‌ను కట్ చేసి తినిపించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూనూతన సంవత్సరం 2026 సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు



హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు.హ్యాపీ - హెల్తీ - వెల్తీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ఈ ప్రయాణంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు స్పష్టం చేశారు.నూతన సంవత్సరం రాష్ట్రానికి శాంతి, అభివృద్ధి, సంక్షేమం తీసుకురావాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# కొత్త సంవత్సరానికి హృదయపూర్వకంగా స్వాగతం పలుకుదాం

**గుంటూరు కల్చరల్,జనవరి 1,ప్రభాతవార్త :** కొత్త సంవత్సరం అంటే కొత్తదుస్తులు ధరించడం కాదు కొత్తమాటలు చెప్పటం కాదేఇ,కొత్తదృష్టితో జీవితాన్ని చూడటమని రోజుకోక మంరి ఆలోచన చేస్తూ ముందుకు




సాగటమని అవగాహన సంస్థ సభ్యులు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతినబూనారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ పాత సంవత్సరానికి మనకు కేవలం రోజులు ఇవ్వటమే కాదు,మనల్ని మనం ఎదుర్కొనేలా చేసిందన్నారు.వీడ్కోలు అనేది విస్మరణ కాదు విడిచిపెట్టడమని మనస్సులో పేరుకుపోయిన బాధలు,అపార్థాలు,అపజయాల బరువును మెల్లగాదించేయటమన్నారు.గతించిన ఏడాదికి మనం చెప్పాల్సింది ధన్యవాదాలు ఒక్కటే అన్నారు.రాజ్యాంగ చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ ఆనందాన్నిస్థానో,బాదల్లేకుండా చస్తానో కొత్త సంవత్సరం మనకేమి మాటివ్వదని కానీ చైతన్యంగా జీవించే అవకాశం మాత్రం ఇస్తుందన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి,విద్యావేత్త సింగరయ్య,ఇంజనీర్ సదాశివమ్,కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

# అవగాహన...లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గుంటూరు కల్చరల్,జనవరి 1,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జనవరి 1వ తేది సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.సంస్థ సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రజానాట్యమండలి జాతీయ కార్యదర్శి ప్రజాగాయకుడు గని మాట్లాడుతూ గతకఆలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి,




గుణపాఠాలు నేర్చుకొని ముందుకు అడుగు వేయటానికి ఇది సరైన సమయమన్నారు.

**-అద్భుతంగా అలరించిన మాట-పాట**

ప్రజా గాయకుడు గని మాయమై పోతున్నాడమ్మా మనిషన్నవాడు అంటూ పాడినపాటతో ప్రారంభమైన మాటనపాట కార్యక్రమం అసాంతం హుషారుగా కొనసాగింది.కార్యక్రమానికి సంస్థ సీనియర్ సభ్యులు ఆర్.వి.సింగరయ్య సమన్వయకర్తగా వ్యవహరించగా గాయకులు పిఎల్ఎన్ మూర్తి,రాజశేఖర్,వెంకటరావు,సాయిబాబు,అప్పారావు,బసవగుప్తా,జగన్మోహనరావు,శేషఫణిశర్మ,పల్నాటి సుబ్బారావు పద్యాలు,పాటలు కవితలతో అందర్ని అలరించారు.

# హరిజనవాడలో నూతన సంవత్సర వేడుకల్లో ప్రత్యేక ప్రార్ధనలు

**ఎ కొండూరు, జనవరి 1, ప్రభాతవార్త :** ఎ కొండూరు చీమలపాడు హరిజనవాడ సిఎస్ఐ చర్చిలో నూతన ఆంగ్ల సంవత్సరాన్ని ప్యారిస్ గురువులు పాస్టర్ నల్లగంగుల విమలమ్మ ఆధ్వర్యంలో క్రైస్తవులు గురువారం అత్యంత ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్యారిస్ గురువులు పాస్టర్ విమలమ్మ సంఘ కాపరి విసంపల్లి షాలెంరాజు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఇంకా ఈ నూతన



సంవత్సర వేడుకలు ప్రార్ధన కార్యక్రమంలో సంఘ పెద్దలు మొక్కలకత్తి ఆనందరావు, గద్దల ప్రకాశ రావు మొక్కలకత్తి నాగేవ్వరరావు, బొబ్బలపాటి అబ్రహం మొక్కలకత్తి చినలక్ష్మయ్య పాల్గొని కేక్ కట్‌చేసి ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# మాజీ ఎంపి మోదులకు శుభాకాంక్షలు తెలిపిన వైకాప నేతలు

**ఎ కొండూరు, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా వైసిపి విజయవాడ పార్లమెంట్ కన్వీనర్ మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాల్‌రెడ్డిని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు గోగులమూడి చెన్నకేశవరెడ్డి, చెరుకు



నర్సారెడ్డి, చావా వెంకటేశ్వరరావు, అత్తునూరి శివారెడ్డి, కాలసాని చెన్నారావు (రాడ్డు) అత్తునూరి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**బల్లికురవ, జనవరి 1, ప్రభాతవార్త :** ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12గంటల నుండి తెల్లవారుజామున గురువారం సూర్యోదయం వరకు యువత కేరింతల నడుమ వేడుకలు కొనసాగాయి. నూతన సంవత్సర కేక్‌లను కోసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కొత్త సంవత్సరంలో, సరికొత్త ఆశయాలతో, ప్రజలు సుఖ సంతోషాలతో ముందుకు సాగాలని అధికారులు అభిలాషించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవి నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కుసుమకుమారి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై నాగరాజులు నూతన సంవత్సర కేక్‌ను కోసి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తహసీల్దార్ రవి నాయక్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై నాగరాజు నూతన ప్రకాశం జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్‌రాజును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీఆర్వోలు బోడపాటి అశోక్, గురవయ్య, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వివి రాఘవరెడ్డి మృతి పట్ల ప్రముఖుల ఘన నివాళులు

**కొమరోలు, జనవరి 1 ప్రభాతవార్త :** మండలంలోని గోపానిపల్లి గ్రామంలో రాజకీయ కురువృద్ధుడు, టిడిపి సీనియర్ నేత వివి రాఘవరెడ్డిఅనారోగ్యంతో గురువారం మృతిచెందగా పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, నియోజకవర్గ టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. గోపానిపల్లి గ్రామంలో నివాసం ఉండే మాజీ జెడ్‌పిటిసి వీరంరెడ్డి వీర రాఘవరెడ్డి అపార రాజకీయ అనుభవంగల రాజకీయ సీనియర్ నేతగా పేరు గడించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు గోపానిపల్లి గ్రామం చేరుకుని పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలిపారు. శుక్రవారం ఉదయం వివి రాఘవరెడ్డి అంతిమయాత్ర ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# గద్దె అనురాధకు శుభాకాంక్షలు తెలిపిన తెదేపా పేతలు

**ఎ కొండూరు, జనవరి 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధను విజయవాడ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన



సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గద్దె అనురాధను కలిసిన వారిలో ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి అలవాల రమేష్‌రెడ్డి, ఎ కొండూరు మండలం టిడిపి కంభంపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు కొప్పుల శౌరి, మాజీ ఎంపిటిసి మెంబర్, చిటిబోతుల మురళీకృష్ణ (సిపాయి) కె.నాగేశ్వరరావు, ఎస్‌కె.రజాక్, బాలకృష్ణ, పి రామారావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఈర్ల గంగమ్మకు ప్రత్యేక పూజలు

**బల్లికురవ, జనవరి 1, ప్రభాతవార్త :** మండలంలోని భక్తులపాలిట కొంగు బంగారమై భక్తులు పూజలు అందుకుంటున్న ఈర్ల గంగమ్మ తల్లి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని గ్రానైట్ క్వారీల యాజమాన్యాలు సెలవు ప్రకటించాయి. లారీల యజమానులు తమ వాహనాలకు అమ్మవారి సన్నిధిలో వాహన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద వితరణ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా అమ్మవారిని పట్టు వస్త్రాలతో శోభాయమానంగా అలంకరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు తమ వార్షిక మొక్కుబడులను చెల్లించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ పూజారి చల్లగుండ్ల శ్రీనివాసరావు భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# వైభవంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు

**సంతనూతలపాడు, జనవరి 1, ప్రభాతవార్త :** సంతనూతలపాడులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం నాడు వైభవంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు సేకరించారు. ఆలయ అర్చకులు పరాంకుశం అజయ్ బాబుచార్యులు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. నూతన సంవత్సరంలో భాగంగా సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు.

# కొల్లిపర మండలంలో నూతన సంవత్సర సంబరాలు

**కొల్లిపర,జనవరి 1 ప్రభాతవార్త:** ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరం వేడుకలు జరిగాయి. యువత కేరింతలు..ఉత్సాహాలతో ఒకరి కొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గురువారం ఉదయమే సూర్యోదయానికి ముందే లేచి స్నామాచరించి సూర్యనమస్కారాలతో నూతన సంవత్సరం ప్రారంభమయ్యింది. అంతేగాక శ్రీషిర్డిసాయిబాబా దేవాలయంలో



అర్చకులు కొల్లిపర కుమారస్వామి భక్తులు చేత స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేయించారు. గ్రామం చల్లగా ఉండాలని ఆయురారోగ్యాలతో విలసిల్లాలని భగవంతుని ప్రార్ధించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయంలో స్వామివారికి అర్చకులు పరాశరం దీపక్, జగన్నాధాచార్యులు భక్తుల పేరున అర్చనలు చేసి తీర్ధ ప్రసాదాలు అందించారు. శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్తేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు నిరంజన్‌శర్మ భక్తులు, అయ్యప్పభక్తులు చేత స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఇదే విధంగా మండలంలోని దేవాలయాల్లో భక్తులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముస్లింలు మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. క్రైస్తవులు రాత్రి పొద్దుపోయే వరకు క్రీస్తును భక్తి శ్రద్ధలతో ఆరాధించి మంచి సందేశాలు ఇస్తూ, క్రీస్తు పాటలతో గీతాలు ఆలపించారు. అదేవిధంగా మండలంలోని పంచాయతీ, తహశీల్దార్, మండల పరిషత్, సామాజిక ఆరోగ్యకేంద్రం కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం అందరి జీవితాలల్లో వెలుగులు నింపాలని మన మందరం కోరుకుందాం... ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ, ఎస్ఐ ప్రసాద్, డిప్యూటి తహశీల్దార్ రాజేష్, డిప్యూటి ఎంపిడిఓలు భార్గవ్, దానయ్య, పరిపాలనాధికారి కిషోర్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి, సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి, సర్పంచ్‌లు పిల్లి రాధిక, బాణావత్ అరుణాబాయ్, ఉప సర్పంచ్‌లు అవుతు కృష్ణారెడ్డి, అవుతు పోతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలే పాలనా మంత్రంగా ముందుకు సాగుతాం

-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** ఈ నూతన సంవత్సరంలో ప్రజల ఆకాంక్షలే పాలనా మంత్రంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం ఎమ్మెలే నరేంద్రకుమార్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని అధికారులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన ఆంగ్ల సంవత్సరం ప్రజలందరికి శుభాలు, సుఖాలు కలిగించేవిధంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరం సందర్భంగా లక్ష్యాన్ని నిర్ధేశించుకొని లక్ష్యాన్ని చేరుకునే విధంగా ఆలోచన చేయాలని కోరారు. ప్రజాస్వామ్య రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు సంక్షేమాన్ని, అభివృద్ధిని చేపట్టి 2025లో కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలను అందుకుందన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ



ఆరోగ్యం, ఐశ్వర్యం, కీర్తులతోపాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ప్రతి కుటుంబం సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే నరే ంద్రకుమార్‌కు శుబాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువాలతో, మెమెంటోలతో, మొక్కలతో ఘనంగా సత్కరించారు.

# ఎస్ఆర్ఎంలో నూతన సంవత్సర సంబరాలు

**మంగళగిరి, జనవరి 1, ప్రభాతవార్త :** ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో గురువారం ఉదయం నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరిగాయి. వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్, ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ విజయ్ (ఇల్లినాయిస్ యూనివర్సిటీ, అమెరికా) న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి ఉద్యోగులు, ప్రొఫెసర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం



ఉద్యోగులందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని, కోరుకున్న లక్ష్యాలను చేరుకోవాలని వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మానవ వనరుల విభాగం ఏర్పాటు చేసిన లక్కీ డిప్ కార్యక్రమంలో ఉద్యోగులు, ప్రొఫెసర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లక్కీ డిప్ మొదటి విజేతగా ఎంపికైన అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి సురేశ్, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచిన రాహుల్, శ్రీకాంత్ లకు వీసీ సతీష్ కుమార్, డాక్టర్ విజయ్, రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్ కుమార్లు ప్రత్యేక బహుమతులను అందజేశారు. అనంతరం ఉద్యోగులందరూ స్వీట్లు అందుకుని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ వినాయక్, డైరెక్టర్లు ఐజాక్ సామల జిరార్డ్, పంకజ్ బల్వేరియా, మేజర్ జనరల్ గుర్ స్ప్రింగ్ నారంగ్, విరాజి కౌల్, శ్రీనివాసన్ తిరుమలై, డాక్టర్ యలంపల్లి శివశంకర్, వెంకటేశ్వరన్ రామమూర్తి, శివరంగన్, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరవేడుకలు

**తెనాలి టౌన్ జనవరి1(పభాతవార్త):** నూతన సంవత్సర వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు, నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేశారు.



అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభిమానులకు స్నేహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు అలాగే ఈ నూతనసంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో సంతోషంగా వర్ధిల్లాలని, కాంగ్రెస్ పార్టీ కూడా నూతన ఉత్తేజంతో మరింత ప్రజా సమస్యలపై ముందుకెళుతుందని, ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేషిధర్, భీమా రమేష్, పెనుగొండ శివకుమార్, బీ సినికేశ్వర్ రెడ్డి పి స్టీవెన్ బాబు, వై శంకర్ రావు, కార్తీక్, సుబ్బారావు, కృష్ణ,సాంబశివరావు, వీరాస్వామి, శ్రీను, మల్లిఖార్జున రావు,తదితరులు పాల్గొన్నారు

# అంగన్‌వాడీ సెంటర్‌కు కుక్కర్ బహూకరణ

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా చిన్నారులకు మెరుగైన సేవలు అందించాలని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీ రాణి కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలే చిన్నారుల భవిష్యత్తు కేంద్రాలన



న్నారు. ఆట, పాటల ద్వారా చిన్నారులకు విద్యను అందిస్తూ అంగన్‌వాడీ కేంద్రాలు చురుగ్గా పనిచేస్తున్నాయన్నారు. అంగన్‌వాడీల్లో వసతుల కల్పనకు ప్రభుత్వంతోపాటు దాతలు కూడా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకులు కూడా చిన్నారులకు బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందించాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి కుక్కర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి. మోహనలక్ష్మి, కోశాధికారి పి.నిర్మలాదేవి, పి.శబలాదేవి, పరాశరం రంగవల్లి, జి.కృష్ణ కుమారి,పి.శేషకుమారి, బి.నాగమంజరి,పి.ఉమాకుమారి, శోభ తదితరులున్నారు.

# సంక్షేమ సారథి వైఎస్ జగన్మోహనరెడ్డి మళ్ళీ రావాలి

వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** సంక్షేమ సారథి వైఎస్ జగన్మోహనరెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టా



లని, అందుకు ప్రజలందరి ఆశీస్సులు అందించాలని వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర సందర్భంగా భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ రాష్ట్రానికి జగన్మోహనరెడ్డి యొక్క నాయకత్వం ఎంతైనా అవసర ముందన్నారు. ఈ సందర్భంగా అంబటిని పలువురు నాయకులు కలిసి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జామోతు రూతంరాణి, దక్కుమళ్ళ రవి, బోయిన శివనాగరాజు, షేక్ షఫీయుల్లా, చందురు వీరయ్య, అంబటి రాఘవయ్య, ఆకుల వెంకటేశ్వర రావు, అంబటి వెంకటేశ్వరరావు, షేక్ మహమ్మద్(మాము), షేక్ మౌలాలి,షేక్ నాజర్, పీర్‌సాహెబ్ పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

చేబ్రోలు(పొన్నూరు), జనవరి 1,ప్రభాతవార్త: చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ, విజ్ఞాన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు కోటి ఆశలు, కొత్త సంకల్పాలతో నూతన సంవత్సరానికి హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు సరికొత్త మార్గాలను అన్వేషించాలన్నారు. మార్పును స్వీకరించడమే అభివృద్ధికి మూలం అని చెప్పారు. విద్యార్థులు శ్రేయస్సు కోసం కొంతమంది చర్యలు తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా అమలయ్యేలా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో దయ, కృతజ్ఞత, మానవత్వం, ఇతరులకు సహాయం చేసే మనస్తత్వం పెంపొందిం చాల్సిన



అవసరం ఉందని సూచించారు. నూతన టెక్నాలజీపై అవగాహన పెంచుకున్న విద్యార్థులకే భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. 2026సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకొని విద్యార్థులు కష్టమైన లక్ష్యాలను ఎంచుకొని, వాటిని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. ముందుగా తమను తాము అభివృద్ధి చేసుకోవాలని, ముఖ్యంగా జ్ఞానం, నైపుణ్యాల పరంగా ఎదిగినప్పుడే వ్యక్తి విలువ పెరుగుతుందని చెప్పారు. వ్యక్తులు, అభివృద్ధి చెందితే సంస్థలు కూడా స్వయంగా అభివృద్ధి చెందుతాయన్నారు. విద్యార్థుల జీవితాలకు విలువను చేర్చేలా నాలెడ్జ్ ట్రాన్స్‌ఫర్, స్కిల్ ట్రాన్స్‌ఫర్ జరిగే విద్యావిధానం అవసరమన్నారు పరిశోధనాత్మక ఆలోచనలు, వినూత్న దృక్పథంతో కూడిన విద్యే యువతను వెలుగులోకి తీసుకువస్తుందని తెలిపారు. కార్పోరేట్ ప్రపంచలో యువతకు విస్తృత అవకాశాలున్నా యని, వాటిని అంది పుచ్చు కోవాలంటే నిరంతర అభ్యాసం, క్రమశిక్షణ, సేవాభావం అవసర మన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, లారా కళాశాల ప్రిన్సిపాల డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరలోనే నియోజకవర్గ జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు

**మంగళగిరి, జనవరి 1, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నేత కంకణాల శంకర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు గురువారం ఏపీ ఎం ఎస్ ఐ డి సిచైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఆప్కో మాజీ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు గంజి చిరంజీవిని కలసి పుష్ప గుచ్చాలు, స్వీట్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరి నియోజక వర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు త్వరలోనే ప్రారంభం కానుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమంపై జనసేన కార్యకర్తలను గ్రామస్థాయిలో చైతన్యవంతులను చేయాలని సూచించారు. నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ తిరుమల శెట్టి మురళీకృష్ణ, కాజ గ్రామ శివాలయం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ చెన్నం వీరాంజ నేయులు, చెన్నం సురేష్, ఆర్ల బాజి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభం కానుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం పై జనసేన కార్యకర్తలను గ్రామస్థాయిలో చైతన్య వంతులను చేయాలని సూచించారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి





కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ తిరుమల శెట్టి మురళీకృష్ణ, కాజ గ్రామ శివాలయం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ చెన్నం వీరాంజ నేయులు, చెన్నం సురేష్, ఆర్ల బాజి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక విద్యా ప్రమాణాలతో విద్యార్థులను తీర్చిదిద్దటమే లక్ష్యం

గుంటూరు విద్య జనవరి 1 ప్రభాతవార్త: స్థానిక జైన్ హై స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ మున్నూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ మున్నూ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక



విద్యా ప్రమాణాలతో విద్యార్థులను తీర్చిదిద్దడమే జైన్ హై స్కూల్ లక్ష్యమని అన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడంలో తమ విద్యాసంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. జైన్ హై స్కూల్‌లో ప్రతి ఏడాది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ రికార్డులు సృష్టిస్తున్నారని, తమ సంస్థలో విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులు దేశ, విదేశాల్లో డాక్టర్లు, ఇంజనీర్లు తదితర ఉన్నత హోదాల్లో రాణిస్తున్నారని ఆయన గర్వంగా తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో సైతం రాష్ట్రస్థాయి ఫలితాలు సాధిస్తూ జైన్ హై స్కూల్ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తోందని చెప్పారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 590 మార్కులకు పైగా సాధించిన ప్రతి విద్యార్థికి రూ.25,000 నగదు బహుమతి అందజేస్తానని ప్రకటించడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జైన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పి. కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం : ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల

**వట్టిచెరుకూరు రూరల్, జనవరి1, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రత్తిపాడు శాసనసభ్యులు, జిల్లా మాజీ కలెక్టర్, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని కేక్ కటింగ్ చేసి, నియోజకవర్గ ప్రజలందరుకు, పార్టీ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూనూతన సంవత్సరంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తామంతా ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఎన్నో ఆశలు, ఆనందాలు, సంతోషాలను మోసుకువస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నామన్నారు. నూతన ఏడాది ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ, సంతోషాలు, ఆనందాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో



నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కొత్త ఏడాదిలో తామంతా ముందుకు వెళ్తున్నామన్నావ ని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అందరి భాగస్వామ్యంతో కృషి చేస్తామని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం 2025 సంవత్సరం విజయాలకు కేరాఫ్ గా నిలిచిందని, సూపర్ సిక్స్ అమలులో పేదల జీవితాల్లో ఆనందాలు నింపిందని తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నూరు శాతం విజయం సాధిస్తుందని జోష్యం చెప్పారు. కూటమి ప్రభుత్వ పటిష్ఠానికి స్థానిక నేతలు మరింత సర్వసోపాలని సూచించారు. రాష్ట్రంలో తల్లికి వందనం పథకంతో 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10.090 కోట్లు చెల్లింపులు జరిగినట్లు చెప్పారు. గత ఏడాది ఆగస్టు 15 నుండి స్త్రీ శక్తి పథకం ప్రారంభించి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం, వీరు ఎక్కడైనా పింఛన్ తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంతో రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షల మంది రైతులకు రూ.6310 కోట్లు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు దీపం పథకం ద్వారా ఇప్పించటం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద రూ.50 వేల కోట్లకు పైగా పెన్షన్లు కోసం వ్యయం చేయడం జరుగుతుందన్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించడం, వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. ఇంకా కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక మంచి పనులకు శ్రీకారం చుట్టం వెల్లడించారు అనంతరం పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే దంపతులను పూలమాలలు, శాలువాలు, బొకే లతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గింజుపల్లి వెంకటేశ్వరరావు, కల్లూరి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాటూరి శిల్పశాలలో నూతన సంవత్సర వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ జనవరి 1(ప్రభాతవార్త):** శిల్పకళా రంగంలో జాతీయ స్థాయిలో పేరుగాంచిన కాటూరి శిల్పశాలలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాటూరి ఆర్ట్ గ్యాలరీ వ్యవస్థాపకులు కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు దంపతులు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి సిబ్బందికి అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాటూరి ఆర్ట్ గ్యాలరీ అధినేత కళారాతన కాటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరములుగా శిల్పకళా రంగంలో ఉన్న మా సంస్థలో సుమారు 70 మంది సిబ్బంది పనిచేస్తున్నారని రాబోయే రోజుల్లో 100 మందితో సిబ్బందితో మా కాటూరి ఆర్ట్ గ్యాలరీ ద్వారా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శిల్పాలు అలాగే ప్రముఖుల విగ్రహాలు ఐరన్ స్క్రాప్ తో తయారు చేసిన వివిధ జాతీయ నేతలు విగ్రహాలు గాని ప్రత్యేకమైన దేవాలయ నమూనా రధాలు కానీ మా సంస్థ గౌరవాన్ని ఇనుమడింపజేసినయని అలాగే గత సంవత్సరం 2025 లో మా కాటూరి ఆర్ట్ గ్యాలరీ కి ఏసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో అలాగే అమెరికా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో అంతేగాకుండా తెలుగు బుక్



ఆఫ్ రికార్డ్స్ లో కూడా స్థానం సంపాదించుకొని జాతీయస్థాయిలో పేరు తెచ్చుకోవడానికి మాకు అన్ని విధాల అండదండలుగా ఉన్న సిబ్బంది సహకారం కూడా మరువలేనిది అన్నారు. అంతేకాకుండా జనవరి 3,4,5 తేదీలలో గుంటూరులో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలలో కూడా మా కాటూరి ఆర్ట్ గ్యాలరీకి ప్రత్యేక ఆహ్వానం అందిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ, సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకుంటూన్నానన్నారు.

# వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబుకు గుంటూరులో ఘన సత్కారం

**గుంటూరు విద్య జనవరి 1 ప్రభాతవార్త :** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్క ఆనందబాబుకు గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం సమాజ చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటూరు పరిశుద్ధ రావు ఆధ్వర్యంలో పలువురు చైతన్య సంఘం నాయకులు గుంటూరు చైతన్య, సుబ్రహ్మణ్యం, ఎం శ్రీనివాస్, మస్తాన్ తదితరులు ఘనంగా సత్కరించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ,కూటమి ప్రభుత్వంలో



ఆయా వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించడంలో నక్కా ఆనందబాబు చొరవను సన్మాన నిర్వాహకులు అభినందనలు కురిపించారు. ఈ సందర్భంగాఆనంద్ బాబుకు సాలువను కప్పి పూలమాలలతో సత్కరించి పుష్ప గుచ్ఛాలను అందించి రానున్న సంవత్సరంలో కూడా ఆయన నాయకత్వ తో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత క్రైస్తవులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలని నిర్వాహకులు కోరారు. నక్కా ఆనందబాబు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్లో బాధ్యతలు నిర్వహించేటప్పుడు ఎస్సీ, ఎస్టీ పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించే అంశాలలో బిఏఎస్ స్కీమ్ తీసుకువచ్చి ఆయా వర్గాల విద్యార్థుల జీవితాలలో విద్య వెలుగులు నింపారని ఈ సందర్భంగా గుంటూరు పరిశుద్ధ రావు ప్రశంసల జల్లు కురిపించారు.

# జూనియర్ లైన్మెన్ నియామకపత్రాలు అందజేత


**తెనాలి మున్సిపాలిటీ జనవరి1(ప్రభాతవార్త):** పట్టణంలోని చెంచుపేటలో గల విద్యుత్ కార్యాలయం నందు పలువురికి జూనియర్ లైన్మెన్ నియామక పత్రాలు అందజేశారు. తెనాలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.సత్యనారాయణ మరియు తెనాలి డివిజన్ పరిధిలో గల ఎనర్జీ అసిస్టెంట్ జూనియర్ లైన్మెన్ గ్రేడ్ 2,2019 న రిక్రూట్మెంట్ అయిన వీరికి తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ద్వారా జూనియర్ లైన్మెన్స్ గా ఆర్డర్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా సహకరించిన సీఎండీ, ఏపీసీపీడీసీల్ డైరెక్టర్ ప్రాజెక్ట్ మరియు



హెచ్ఆర్డికి, సీజీఎంకి, జీఎంకి మరియు సిబ్బందికీ , గుంటూరు సర్కిల్ ఎస్ఈకి, మరియు సిబ్బందికి, తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి మరియు సిబ్బందికి ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్, అధికారులకు మరియు వారి సిబ్బందికి, జూనియర్ లైన్మెన్‌గా నియామక పత్రాల అందుకున్న అభ్యర్థులు, కృతజ్ఞతలు మరియు ధన్యవాదములు తెలియజేశారు.

# ప్రజల భద్రతపై ప్రత్యేక గుర్తింపు పొందిన సుచరిత

వట్టిచెరుకూరు రూరల్, జనవరి1, ప్రభాతవార్త : ప్రజల భద్రత పట్ల నిబద్ధతతో మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత ప్రత్యేక గుర్తింపు సాధించారని ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, వైసిపి సీనియర్ నేత ఆళ్ల రవి దేవరాజు పేర్కొన్నారు. ప్రతిపాడు నియోజకవర్గ వైయస్సార్సీపి మాజీ శాసన సభ్యురాలు, మాజీ హోం మంత్రి మేకతోటి సుచరితను గుంటూరులోని ఆమె స్వగృహంలో ఆళ్ల రవి దేవరాజు గురువారం వైసిపి కార్యకర్తలతో కలిసివెళ్లి బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి దేవరాజు మాట్లాడుతూ రాజకీయ జీవితంలో క్రమశిక్షణ, ప్రజా పరిపాలన, ప్రజల భద్రత పట్ల మాజీ హోం మంత్రి సుచరిత ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. హోం శాఖను సమర్థవంతంగా నడిపిస్తూ, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు చేసిన సేవలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచాయని వివరించారు. ఈ నూతన సంవత్సరంలో ఆమెకు ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, ప్రజాసేవా కార్యక్రమాలకు ప్రేరణ కలిగించేలా ఉండాలని ఆకాంక్షించారు. భగవంతుడా ఆమెకు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వెల్లడించారు. 2029లో జగన్ ప్రభుత్వం మళ్లీ



అధికారంలోకి వస్తుందని జోష్యం చెప్పారు. ఈ ఐదేళ్లు తెలుగుదేశం పార్టీ దుష్ట రాజకీయాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఎన్నో కష్టాలు కూడా ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని నేతలు,కార్యకర్తలు ధైర్యంతో వైసిపి జెండాను గెలిపించేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ప్రతివాడ సురేష్, పలకల సుబ్బయ్య, సోమిశెట్టి రామకోటేశ్వరరావు, చంద్రశేఖర్, తన్నీరు శ్రీనివాసరావు, కుంచనపల్లి సుబ్బయ్య, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

ఆట

# విజయ్ హజారే ట్రోఫీ.. హైదరాబాద్ నాలుగో పరాజయం

## 37 రన్స్ తేడాతో బరోడా గెలుపు



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు పరాజయాలను కొనసాగిస్తోంది. గత మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిన హైదరాబాద్ వరుసగా నాలుగో పోరులోనూ ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో బరోడా 37 పరుగుల తేడాతో హైదరాబాద్‌పై గెలుపొందింది. మొదట బరోడా నిర్ణీత50 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 417 పరుగులు చేసింది. కెప్టెన్ కృనాల్ పాండ్యా (109 నాటౌట్) అజేయ శతకంతో విజృంభించగా, ఓపెనర్లు నిత్యా పాండ్యా (122), అమిత్ పసి (127) సెంచరీలతో కదం తొక్కారు. ఆఖర్లో భాను పనియా (42) వేగంగా ఆడాడు. ఎడాపెడా బౌండరీలు బాదిన బరోడా బ్యాటర్లు ఈ మ్యాచ్‌లో 44 ఫోర్లు, 11 సిక్స్‌లు కొట్టడం విశేషం. హైదరాబాద్ బౌలర్లలో చామా మిలింద్ 2 వికెట్లు పడగొట్టగా, తనయ్ త్యాగరాజన్, వరుణ్‌గౌడ్ చెరో వికెట్ తీశారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో హైదరాబాద్ 49.5 ఓవర్లలో 380 పరుగులకు ఆలౌట్‌అయింది. అభిరత్‌రెడ్డి (130),ప్రజ్ఞయ్‌రెడ్డి (113)సెంచరీలతో పోరాడినా ఫలితం లేకపోయింది.అమన్‌రావు (39),తన్మయ్ అగర్వాల్(32), నితీశ్‌రెడ్డి(33) ఫర్వాలేదనిపించారు. బరోడా బౌలర్లలో అతీత్, మహేశ్ పితియా చెరో 3 వికెట్లు పడగొట్టారు. గ్రూప్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ ఓటమి పాలైన హైదరాబాద్ పాయింట్ల పట్టికలో ఖాతా తెరవలేక ఏడో స్థానంలో ఉంది.

# వర్డ్ బ్లిట్జ్ ఛాంపియన్‌గా కార్ల్‌సెన్



**న్యూఢిల్లీ:** మాగ్నస్ కార్ల్‌సెన్ రికార్డు స్థాయిలో తొమ్మిదవ ప్రపంచ బ్లిట్జ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. చెస్‌లో తాను చాలా అరుదుగా కనిపించే ఒక దృగ్విషయమని కార్ల్‌సెన్ మరోసారి నిరూపించుకున్నాడు. కొన్ని రోజుల క్రితం రాపిడ్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్నప్పటికీ, బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్ క్వాలిఫైయింగ్ రౌండ్‌లో కార్ల్‌సెన్ అంత సులభం కాలేదు, భారతదేశానికి చెందిన అర్జున్ ఎరిగైసి చేతిలో ఒక ఆటతో సహా పలు ఆటలను కోల్పోయాడు. నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్‌తో డ్రాగా ఆడి సెమీఫైనల్స్‌కు కార్ల్‌సెన్ చేరుకోవడంతో ఇది టచ్ అండ్ గో అయింది. అతను 19వ రౌండ్‌లో అర్మే నియన్ గ్రాండ్ మాస్టర్ హైక్ మార్టిరోస్యన్ చేతిలో ఒక మ్యాచ్‌ను కూడా కోల్పోయాడు.సెమీఫైనల్స్‌లో, కార్ల్‌సెన్ అమెరికన్ గ్రాండ్‌మాస్టర్ ఫాబి యానో కరువానాను 3–1తేడాతో ఓడించాడు. ఫైనల్‌లో, కార్ల్‌సెన్ ఉజ్బెక్ అబ్దుసత్తోరోవ్ నుండి డ్రా ఆఫర్‌ను తిరస్కరించాడు. 2.5–1.5 తేడాతో టైటిల్‌ను కైవసం చేసుకోవడానికి ఒక ప్రత్యేకమైన పాన్ మూవ్‌తో తిరిగి వచ్చాడు. ఇది కార్ల్‌సెన్‌కు 20వ ప్రపంచ టైటిల్ విజయం.

## కొత్త యేడాది 2026లో..

# టీమిండియా షెడ్యూల్

## న్యూజిలాండ్ సిరీస్‌తో స్టార్ట్.. శ్రీలంకతో చివరి మ్యాచ్

**న్యూఢిల్లీ:** టీమిండియాకు 2026లో పక్కాగా షెడ్యూల్ ఉంది. ఈ సంవత్సరంలో ఎన్ని మ్యాచ్‌లు, ఏయే జట్లతో తలబడుతుందనేది నిర్ధారణ అయింది. 2026లో భారత పురుషుల క్రికెట్ జట్టు నాలుగు టెస్టులు, దాదాపు 18 వన్డేలు, 29 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. జనవరిలో న్యూజిలాండ్ సిరీస్‌తో టీమిండియా టూర్ స్టార్ట్ అయి శ్రీలంకతో జరిగే మ్యాచ్‌తో ఏడాది డిశెంబరుతో ముగియనుంది. 2026లో కూడా టీమిండియాకు ఐసీసీ టైటిల్ గెలిచే అవకాశం ఉంది. 2027 ప్రపంచకప్‌కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కంబ్యాక్ ఇవ్వనున్నారు.



2026 కొత్త సంవత్సరానికి గానూ భారత జట్టు షెడ్యూల్ జనవరిలో ప్రారంభమవుతుంది. తన తొలి సిరీస్‌ను స్వదేశంలో ఆడనుంది. జనవరి 11–18 మధ్య న్యూజిలాండ్‌తో మూడు వన్డేలు, ఆపై ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జనవరి 21న ప్రారంభమై జనవరి 31 వరకు కొనసాగుతుంది. న్యూజిలాండ్ సిరీస్ ముగియగానే ఫిబ్రవరిలో టీ20 ప్రపంచకప్ ఉంటుంది.డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఈ టోర్నమెంట్‌లోకి అడుగుపెట్టనున్న టీమిండియా టైటిల్‌ను గెలుస్తుందో చూడాలి. ప్రపంచకప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు భారత్, శ్రీలంకలో జరుగుతుంది. ఇక ఈ ప్రపంచకప్‌ను ఎవరు గెలుస్తారన్నది పక్కన పెడితే, ఐపీఎల్ 2026 సీజన్ మార్చిలో ప్రారంభమవుతుంది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆటగాళ్లు తమ ప్రతిభను ఈ టోర్నీలో చూపనున్నారు. ఈ మ్యాచ్‌లు మార్చి నుంచి మే వరకు జరుగుతాయి. ఐపీఎల్ తర్వాత, టీమిండియా ఆటగాళ్లు జూలైలో ఇంగ్లాండ్‌లో పర్యటిస్తారు. అయితే, ఈసారి పర్యటన టెస్ట్ సిరీస్ కోసం కాకుండా వైట్‌బాల్ సిరీస్ కోసం ఉంటుంది. భారత్ మొదట ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతుంది. ఇది జూలై 1 నుంచి 11 మధ్య జరుగుతుంది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జూలై 14 నుంచి 19 మధ్య ఉంటుంది.ఇంగ్లాండ్ పర్యటనముగిసిన తర్వాత, రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా ఆగస్టులో శ్రీలంకకు వెళ్లనుంది. అయితే, ఈ సిరీస్‌కు ఇంకా తేదీలను ప్రకటించలేదు. అలాగే భారత పురుషుల క్రికెట్ జట్టు సెప్టెంబర్ నెలలో అత్యధిక సిరీస్‌లు ఆడుతుంది. టీమిండియా మొదట సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌లో, తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌తో సిరీస్ ఆడనుంది. ఆపై వెస్టిండీస్‌తో స్వదేశంలో సిరీస్ ఉంటుంది. బంగ్లాదేశ్ పర్యటనలో భారత జట్టు మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు టీ20లు కూడా ఆడనుంది. అదే సమయంలో, స్వదేశంలో, టీమిండియా వెస్టిండీస్‌తో మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. ఈ సిరీస్‌ల తేదీలు ఇంకా ప్రకటించాల్సి ఉంది. అక్టోబర్, నవంబర్‌లో టీమిండియా న్యూజిలాండ్‌లో పర్యటిస్తుంది. టీమిండియా అక్కడ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. డిసెంబర్‌లో టీమిండియా శ్రీలంకతో స్వదేశంలో సిరీస్ ఆడుతుంది. దీనిలో 3 వన్డేలు, 3 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడుతుంది.



# వన్డే కెప్టెన్‌గా రోహిత్

## టాపార్డర్ బ్యాటర్లుగా కోహ్లీ, రూట్

**న్యూఢిల్లీ:** వన్డేల్లో వీరకొట్టుడుతో అభిమానులను అలరిస్తున్న భారత క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ స్పోర్ట్స్ ప్రోగ్రామింగ్ నెట్‌వర్క్ (ఈఎస్‌పీఎన్) వన్డే జట్టు 2025కు ఎంపికయ్యారు. నిరుడు టీమిండియాకు ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన హిట్‌మ్యాన్‌కు కెప్టెన్సీ దక్కగా, దక్షిణాఫ్రికాపై శతకాలతో రెచ్చిపోయిన కోహ్లీ బ్యాటింగ్ ఆర్డర్లో మూడో స్థానం కాపాడుకున్నాడు. 2025లో వన్డేల్లో అద్భుతంగా రాణించిన 11 మందితో గురువారం ఈఎస్‌పీఎన్ జట్టును ప్రకటించింది. అందులో భారత్ నుంచి రోహిత్, కోహ్లీకి మాత్రమే చోటు దక్కింది. కెప్టెన్, ఓపెనర్‌గా రోహిత్ ఎంపికవ్వగా, అతడికి జోడీగా దక్షిణాఫ్రికా కుర్రాడు మాథ్యూ బ్రీట్జ్‌ను తీసుకున్నారు. మూడో స్థానంలో కోహ్లీ, నాలుగో స్థానానికి జో రూట్ సెలెక్ట్ అయ్యారు. నిరుడు సెంచరీలతో రెచ్చిపోయిన విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. న్యూజిలాండ్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా చోటు దక్కించుకున్నాడు. మిచెల్ శాంట్నర్, హ్యాట్ హెన్రీ (న్యూజిలాండ్) బౌలింగ్ యూనిట్‌లో నిలిచారు. ఇంగ్లండ్ స్టార్లు ఆదిల్ రషీద్ స్పిన్నర్‌గా, జోఫ్రా ఆర్చర్, జైడెన్ సీల్స్(వెస్టిండీస్) పేస్ బౌలర్లుగా వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025కు ఎంపికయ్యారు. ఇక వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025లో రోహిత్ శర్మ(కెప్టెన్), మాథ్యూ బ్రీట్జ్, విరాట్ కోహ్లీ, జో రూట్, షాయ్ హోప్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్ ఉన్నారు.

## ఉమెన్స్ హాకీ ఇండియా లీగ్‌లో

# పైపర్స్ విజయాల జోరు

## 1-0 తేడాతో సూర్మా ఓటమి

**న్యూఢిల్లీ:** ఉమెన్స్ హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎస్) మ్యాచ్‌లో ఎస్‌జి పైపర్స్ అద్భుత ప్రదర్శనతో సూర్మా హాకీ క్లబ్‌ను 1–0 తేడాతో ఓడించింది. పైపర్స్ కెప్టెన్ నవనీత్ కౌర్ తొలి గోల్‌తో టేబుల్ టాపర్స్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. నవనీత్ (4వ నిముషం) వ్యక్తిగత ప్రతిభతో తన జట్టును



ముందుకు తీసుకెళ్లింది. సూర్మా క్లబ్ వరుస దాడి ఎత్తుగడలతో ప్రతిస్పందించడానికి ప్రయత్నించినా కానీ పైపర్స్ రక్షణ దృఢంగా నిలిచింది. సూర్మా నుండి నిరంతర ఒత్తిడి ఉన్నప్పటికీ, పైపర్స్ మొదటి త్రైమాసిక విరామంలో ఆధిక్యాన్ని కొనసాగించేలా చూసుకుంది. రెండో క్వార్టర్‌లో సూర్మా కొత్త దాడి లక్ష్యంతో ముందుకొచ్చి మ్యాచ్‌లో మొదటి పెనాల్టీ కార్నర్‌ను పొందారు. అయితే, వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు. దీన్ని గ్రహించిన పైపర్స్ పాస్ ద్వారా గోల్‌ను కొనసాగించడంపై దృష్టి సారించింది. దీనితో సూర్మా ఆటను ఛేజ్ చేసి నిరంతర ఒత్తిడిని తట్టుకోవలసి వచ్చింది. రెండవ క్వార్టర్ చివరి నాటికి సూర్మా మరో పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకోగలిగింది. కానీ గోల్ ముందు పేలవమైన ట్రాప్ వారిని నిరాశపరిచింది. ఏ జట్టు కూడా స్కోరును పెంచలేక పోవడంతో, పైపర్స్ హాఫ్‌టైమ్ బ్రేక్‌లోకి దూసుకెళ్లి 10 ఆధిక్యాన్ని సంపాదించింది. విరామం తర్వాత సూర్మా క్లబ్ సమం చేసే గోల్ కోసం తన శక్తి మేరకు పోరాడింది. సూర్మా నిరంతర ఒత్తిడిని ప్రయోగించి మూడవ పెనాల్టీ కార్నర్‌ను సంపాదించినా మరోసారి గోల్‌గా మార్చడంలో విఫలంకావడంతో పైపర్స్ 1–0 తేడాతో విజయం సాధించింది.

# ఫ్యూచర్ ట్రేడింగ్‌లో వెండి మరింత దూకుడు

## లాభాల స్వీకరణతో పసిడిధరల్లో స్వల్ప సవరణ

**ముంబయి, జనవరి 1:** కొత్త సంవత్సరం ప్రారంభంలో దేశీయ కమోడిటీ మార్కెట్ (ఎంసీఎక్స్) మిశ్రమ ఫలితాలను నమోదు చేసింది. గత ఏడాది (2025) అసాధారణ లాభాలను ఆర్జించిన బంగారం, గురువారం ట్రేడింగ్‌లో లాభాల స్వీకరణతో స్వల్పంగా తగ్గింది. పారిశ్రామికంగా పెరిగిన డిమాండ్ కారణంగా వెండి ధరలు మాత్రం మరింత పుంజుకున్నాయి. ఎంసీఎక్స్‌లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 0.07 తగ్గి 10 గ్రాములు రూ. 1,35,350 వద్ద కొనసాగింది. అమెరికా డాలర్ బలోపేతం కావడమే ఇందుకు ప్రధాన కారణం.మార్చి నెల వెండి కాంట్రాక్టులు 0.17 శాతం పెరిగి కేజీ రూ. 2,36,108 వద్ద ట్రేడ్ అవుతోంది. గత ఏడాదిని (2025) విశ్లేషిస్తే బంగారం, వెండి ధరలు ఊహించని రీతిలో పెరిగాయి. ఇన్వెస్టర్లకు ఇది ఒక కలల సంవత్సరంగా మిగిలిపోయింది. డిసెంబర్ 31, 2024న రూ. 75,913 ఉన్న 10 గ్రాముల బంగారం, ఏడాది తిరిగేసరికి (డిసెంబర్ 31,2025) రూ. 1,32,640 కి చేరింది. అంటే సుమారు 75 శాతం లాభాలను అందించింది.



వెండి ధర మరింత వేగంగా దూసుకుపోయింది. 2024 చివరిలో రూ. 85,851 ఉన్న కేజీ వెండి, 2025 చివరి నాటికి ఏకంగా రూ. 2,29,452కు పెరిగి 167 శాతం భారీ వృద్ధిని నమోదుచేసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించడం, రాబోయే రోజుల్లో మరిన్ని కోతలు ఉండవచ్చనే అంచనాలు పసిడికి ప్రాణం పోశాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఇన్వెస్టర్లను సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు మళ్లేలా చేశాయి. విద్యుత్ వాహనాలు, సోలార్ ప్యానెల్స్, సెమీకండక్టర్లు, డేటా సెంటర్ల రంగాల్లో వెండి వినియోగం పెరగడంకూడా ధర భారీగా పెరగడానికి కారణమైంది. డాలర్ పెరుగుదల వల్ల బంగారం ధరలో నేడు స్వల్ప తగ్గుదల కనిపించినప్పటికీ, అంతర్జాతీయంగా సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేయడం, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాల వల్ల ఈ ఏడాది కూడా పసిడి మెరుపులు కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పాన్‌మసాలా, సిగరెట్లపై సుంకాల పెంపు



**న్యూఢిల్లీ,జనవరి 1:** పొగాకు ఉత్పత్తుల ధరలు ఫిబ్రవరి నుంచి భారీగా పెరగనున్నాయి. ఈ ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం, పాన్ మసాలాపై సెస్సు విధిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇది ఫిబ్రవరి 1వ తేదీ నుంచి వర్తిస్తుందని తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు సంబంధిత ఉత్పత్తులపై 40 శాతం, బీడీలపై 18 శాతం కేంద్రం జిఎస్టీ విధించింది. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రత సెస్సు పెంపుతో పాటు, పొగాకు సంబంధిత ఉత్పత్తులకు అదనంగా ఎక్సైజ్ సుంకం వేసింది. ఇవి ఫిబ్రవరి నుంచి అమలులోకి రానున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు మరియు సంబంధిత ఉత్పత్తులపై 40 శాతం జిఎస్టీ, బీడీలపై 18 శాతం జిఎస్టీ వర్తిస్తుందని, దీనికి సెస్సు అదనమని ప్రభుత్వ నోటిఫికేషన్ పేర్కొంది. పాన్ మసాలాపై ఆరోగ్య మరియు జాతీయ భద్రతా సెస్సు, పొగాకు మరియు సంబంధిత ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం ఉంటుందని తెలిపింది. ఉత్పత్తి యూనిట్ల సామర్థ్యాన్నిబట్టి సెస్ చెల్లిం చవలసి ఉంటుంది. పాన్ మసాలా తయారీపై ఆరోగ్య, జాతీయ భద్రత సెస్సు, పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ విధించేలా రెండు బిల్లులను పార్లమెంటు గత డిసెంబర్ నెలలో ఆమోదించిన విషయం విదితమే. హెల్త్ సెక్యూరిటీస్ నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు2025 బిల్లును ఉభయ సభలు ఆమోదించాయి. ఈపన్నులద్వారా సమకూరే నిధులను జాతీయ భద్రత బలోపేతానికి, ప్రజారోగ్యం కోసం ఖర్చు చేయనున్నట్లు బిల్లు ఆమోదం పొందిన అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

## ఒక్కనెలలోనే 21.63 బిలియన్

# యుపిఐ లావాదేవీలు

## దేశంలో పెరుగుతున్న 'డిజిటల్' హవా




**న్యూఢిల్లీ,జనవరి 1:** దేశంలో డిజిటల్ చెల్లింపుల హవా జోరుగా సాగుతోంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపిఐ) వినియోగంలో భారత్ సరికొత్త రికార్డులను బ్రేక్‌చేస్తోంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం డిసెంబర్ నెలలో యూపిఐ లావాదేవీలు భారీగా పెరిగాయి. ఒక్క డిసెంబర్‌లోనే ఏకంగా 21.63 బిలియన్ లావాదేవీలు జరగగా, వాటి విలువ రూ.27.97 లక్షల కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్య 29 శాతం, విలువ పరంగా 20 శాతం వృద్ధి సాధించడం విశేషం. నవంబర్ నెలతో పోల్చినా డిసెంబర్‌లో వృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. డిసెంబర్‌లో రోజువారీ సగటు లావాదేవీల విలువ రూ.90,217 కోట్లుగా ఉండగా, సంఖ్య పరంగా చూస్తే రోజుకు సగటున 698 మిలియన్ లావాదేవీలు జరిగాయి. ఇన్‌స్టంట్ మనీ ట్రాన్స్‌ఫర్ తక్షణ నగదు బదలీ లావాదేవీలు కూడా పెరిగాయి. డిసెంబర్‌లో రూ.6.62 లక్షల కోట్ల విలువైన ఐఎంపిఎస్ లావాదేవీలు జరిగాయి. ఇక, క్యూఆర్ కోడ్ వినియోగం దేశవ్యాప్తంగా విస్తృతంగా పెరిగింది. వరల్డ్ లైన్ ఇండియా నివేదికను చూస్తే దేశంలో 709 మిలియన్ల యాక్టివ్ యూపిఐ క్యూఆర్ కోడ్స్ ఉన్నాయి. కిరాణా షాపులు, మందుల దుకాణాలు, రవాణా కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో స్కాన్ అండ్ పే విధానం సర్వసాధారణమైపోయింది. వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీల (పి2పి) కంటే, వ్యక్తులు దుకాణాలకు చెల్లించే (పి2బి) లావాదేవీలే ఎక్కువగా జరుగుతున్నాయి. సగటు లావాదేవీ పరిమాణం రూ.1,363 నుంచి రూ.1,262కు తగ్గడం వల్ల చిన్న చిన్న అవసరాలకు కూడా జనం యూపీఐనే వాడుతున్నారని స్పష్టమవుతోంది. భారత్ డిజిటల్ పవర్ హౌస్‌గా మారుతున్నదనడానికి ఈ డేటాయే నిదర్శనం.



# రూ.111 పెరిగిన వాణిజ్య సిలిండర్

**న్యూఢిల్లీ, జనవరి 1:** నూతన సంవత్సరంలో దేశీయ హోటళ్లు, రెస్టారెంట్లు, సర్వీస్ ఆపరేటర్లకు ఆయిల్ కంపెనీలు ఝలక్ ఇచ్చాయి. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను రూ.111 పెంచాయి. ఈ పెరుగుదల గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌కు వర్తించదు. గృహ అవసరాల ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. తాజా సవరణతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.111 పెరిగి రూ.1,691.50కి చేరుకుంది. ముంబైలో రూ.1,531.50 నుంచి రూ.1,642.5కు, కోల్‌కతాలో రూ.1,684 నుంచి రూ.1,795కి, చెన్నైలో రూ.1,739.50 నుంచి రూ.1,849.50కి పెరిగింది. అదే సమయంలో విమానాల్లో వాడే ఇంధనం ఏటీఎఫ్ ధర భారీగా తగ్గింది. ఢిల్లీలో జెట్ ఇంధనం కిలో లీటర్‌కు రూ.7,353 తగ్గింది.

# డోర్మెంట్, ఇనాక్టివ్ ఖాతాలపై ఆర్బీఐ ఫోకస్

## లావాదేవీలు లేకుంటే ఇక తొలగింపే


**ముంబయి, జనవరి 1:** బ్యాంకింగ్‌రంగంలో పెరుగుతున్న సైబర్ మోసాలు, డిజిటల్‌నేరాలను అరికట్టేందుకు ఆర్‌బిఐ ఉపక్రమించింది. మ్యూల్ ఖాతాలను తొలగించేప్రక్రియ చేపట్టింది. వరుసగా రెండేళ్ల పాటు ఎటువంటి డిపాజిట్లు లేదా విత్‌డ్రాయల్స్ జరగని ఖాతాలను నిస్తేజఖాతాగా పరిగణిస్తారు. ఇలాంటిఖాతాలను నేరగాళ్లు దుర్వినియోగం చేసే అవకాశం ఎక్కువగా ఉన్నందున, వీటిని బ్యాంకులు శాశ్వతంగా క్లోజ్ చేయవచ్చు. గడిచిన 12 నెలలుగా ఎటువంటి లావాదేవీలు నిర్వహించని ఖాతాలను ఇన్‌యాక్టివ్ అంటే నిష్క్రియ కేటగిరీలోకి చేరుస్తారు. వీటిని తిరిగి యాక్టివేట్ చేయకపోతే బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలుగుతుంది. దీర్ఘకాలంగా సున్నా బ్యాలెన్స్‌తోఉంటూ, కెవైసి అప్‌డేట్ చేయని ఖాతాలను కూడా సమీక్షిస్తున్నాయి. అడ్మినిస్ట్రేటివ్ భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా వీటిని తొలగించే అవకాశంఉంది. బ్యాంకింగ్ రంగంలో భద్రతను కట్టుదిట్టం చేయడమే ఆర్‌బిఐ ప్రధాన ఉద్దేశం. వినియోగదారులవాడకంలోలేని ఖాతాల ద్వారా మనీ లాండరింగ్ లేదా సైబర్ మోసాలు జరిగే ప్రమాదంఉంది. అందుకే ప్రతి ఖాతాదారుడు తన ఖాతాను చురుగ్గా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు కెవైసి వివరాలను అప్‌డేట్ చేయాలని ఆర్‌బిఐ సూచిస్తోంది.

## కొత్త యేడాది తొలిరోజు

# ఈక్విటీలు డీలా

## ఫ్లాట్‌గా ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ

## డాలర్ వర్సెస్ రూపాయి 89.97




**ముంబయి,జనవరి 1:** కొత్త క్యాలెండర్ సంవత్సరంలో తొలి ట్రేడింగ్ సెషన్‌ను దేశీయ స్టాక్ మార్కెట్లు ఫ్లాట్‌గా ముగించాయి. దేశీయ, అంతర్జాతీయంగా బలమైన సానుకూల సంకేతాలు కొరవడటంతో ఇన్వెస్టర్లు వెనుకంజ వేసారు. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 32 పాయింట్ల స్వల్ప నష్టంతో 85,188.6 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 16.95 పాయింట్ల లాభంతో 26,146.55 వద్ద ముగిసింది. కొత్త యేడాది తొలిరోజు సూచీలు పరిమిత శ్రేణిలో కదలాడాయి. ఎఫ్ఎంసిజి రంగంలో అమ్మకాల ఒత్తిడి మార్కెట్లపై ప్రభావం చూపింది. పొగాకు ఉత్పత్తులపై ఫిబ్రవరి 1 నుంచి ప్రభుత్వం అదనపు పన్నులు విధించనుందనే ఆందోళనలతో ఐటిసి షేరు దాదాపు 10 శాతం పడిపోయింది. దీంతో నిఫ్టీ ఎఫ్ఎంసిజి ఇండెక్స్ 3.17 శాతం నష్టపోయి, ఆ రోజు అత్యధికంగా నష్టపోయిన రంగంగా నిలిచింది. మరోవైపు, ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలు డిసెంబర్ 2025 అమ్మకాల గణాంకాలను ప్రకటించడంతో నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఒక శాతానికి పైగా లాభపడింది. ఐటీ, మెటల్, బ్యాంకింగ్, రియాల్టీ రంగాలు కూడా లాభాల్లో ముగిశాయి. హెవీవెయిట్ స్టాక్స్‌లో ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్ నష్టపోగా, ఎన్టీపిసి, ఎటర్నల్, లార్సెన్ అండ్ టుబ్రో, పవర్ గ్రిడ్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడి మార్కెట్లకు మద్దతునిచ్చాయి. బ్రాడర్ మార్కెట్లలో మిశ్రమ ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.44 శాతం లాభపడగా, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.05 శాతం నష్టపోయింది. నిఫ్టీకి 26,000- 26,050 స్థాయి తక్షణ మద్దతుగా పనిచేస్తుందని, ఈ స్థాయి పైన ఉన్నంత వరకు సానుకూల ధోరణి కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక బిఎస్ఇలో అయితే 2211 షేర్లు పెరిగితే 1952 షేర్లు క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.27శాతం పెరిగితే స్మాల్‌క్యాప్‌సూచీ మాత్రం 0.02శాతం పతనం చెందింది. 176 కంపెనీలు స్థిరంగా కొనసాగాయి. ఇక కమోడిటీ కరెన్సీ మార్కెట్ల పరంగా డాలరుతో రూపాయి మారకం విలువలు 89.97వద్ద ఊగిసలాడాయి. ముందురోజు 89.88 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఫిబ్రవరి 5 కాంట్రాక్టులకు రూ.1,35,750వద్ద నిలిచింది. కమోడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు మార్చినెల సెటిల్‌మెంట్‌జరిగిన ధరలుచూస్తే 49 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 60.84 డాలర్లుగా కొనసాగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14